ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 03 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 205 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:25 AM , సూర్యాస్తమయం : 05:52 PM. దిన ఆనందాది యోగము : పద్మ యోగము , ఫలితము: ఐశ్వర్య ప్రాప్తి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

జైలు నుంచి విడుదలైన మరుసటి రోజే మంత్రి పదవా?!

మంత్రి హోదాలో ఉంటే సాక్షుల్లో ఆందోళన నెలకొనదా?

సెంథిల్ బాలాజీ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ, నవంబర్ 2(ప్రజాజ్యోతి): క్యాష్ ఫర్ జాబ్ స్కాంలో బెయిల్ పొందిన తమిళనాడు నేత

మిగతా 2లో..

జీవో 317పై ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కసరత్తు

మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం

హైదరాబాద్,డిసెంబర్8(ప్రజాజ్యోతి): జీవో 317కు సంబంధించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు అనుగుణంగా సీఎస్ శాంతికుమారి మార్గదర్శకాలు జారీ చేశారు.

మిగతా 2లో..

'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి

- మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోంది
- 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌ల వేగవంతం
- సైద్ బిజినెస్ స్కూల్, గేట్స్ ఫౌండేషన్ వెల్లడి
- ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు

న్యూఢిల్లీ, నవంబర్ 2(ప్రజాజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్ ప్లాట్‌ఫారమ్ ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోందని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, గేట్స్ ఫౌండేషన్ అధ్యయనాల్లో వెల్లడైంది. 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌లను వేగవంతం చేసింది. దీని విలువ

మిగతా 12లో..

తెలంగాణ సమాజమే మా కుటుంబం

పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా?

ప్రభుత్వంపై విషప్రచారాన్ని తిప్పికొట్టండి

- మా తలరాతలు మార్చిన ప్రజాప్రభుత్వం
- మీరే ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి!
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం
- అంబులెన్సులు ప్రారంభించిన సీఎం
- సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ఇందిరమ్మ పాలన
- దిగ్విజయంగా సాగుతున్న గృహజ్యోతి పథకం
- ప్రజాప్రభుత్వం సంకల్పం సత్ఫలితాలిస్తోంది
- హైదరాబాద్ లో 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ది
- 50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టాం
- యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీ చేపట్టాం
- గత ప్రభుత్వంలో ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారు
- ఏడాదిలో వైద్య ఆరోగ్య శాఖలో 14 వేల ఉద్యోగాలు భర్తీ
- 50 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించాం
- సన్న వడ్లకు ఇస్తున్న బోనస్‌తో రైతులుల్లో ఆనందం
- గృహజ్యోతి పథకంపై సీఎం రేవంత్ ట్వీట్

హైదరాబాద్,డిసెంబర్8(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అయినా ఈ కాలంలో మనం చేయాల్సింది చేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బాధ్యతలు ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అన్నారు. నల్లచట్టాలు తెచ్చిన మోదీ, వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల హెచ్ఎండీఏ మైదానంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ప్రజాపాలన వేడుకల్లో భాగంగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. 108, 102 వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్య, వైద్యం అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ రెండింటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఏడాదిలోపు తమ ప్రభుత్వం వైద్యశాఖలో 14 వేల

మిగతా 2లో..

కోకాకోలా కంపెనీని ప్రారంభించిన సిఎం రేవంత్

సిద్దిపేట,డిసెంబర్8(ప్రజాజ్యోతి): సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో రూ.1000 కోట్లతో నిర్మించిన కోకాకోలా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌లో కలియతిరిగారు. కూల్ డ్రింక్ తయారీ వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ ఉన్నారు. సీఎం పర్యటన సందర్భంగా కంపెనీలోకి కాంగ్రెస్ నేత నర్సారెడ్డిని పోలీసులు అనుమతించకపోవడంతో కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కంపెనీ గేటు ధ్వంసం చేసి కార్యకర్తలు లోపలికి దూసుచ్చినట్లు సమాచారం.

రాజ్యాంగంపై చర్చకు పార్లమెంట్ రెడీ

ఫ్లోర్ లీడర్లతో లోక్‌సభ స్పీకర్ సమావేశం

నేటి నుంచి యథావిధిగా పార్లమెంటు సమావేశాలు

న్యూఢిల్లీ, నవంబర్ 2(ప్రజాజ్యోతి): పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటికీ విపక్షాల ఆందోళనలతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. పలు అంశాలపై చర్చ జరపాలన్న విషయంపై కేంద్రం, విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. ముఖ్యంగా రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ఈ నెల 13, 14వ తేదీల్లో లోక్‌సభలో, 16, 17వ తేదీల్లో రాజ్యసభలో

మిగతా 12లో..

'ఛలో ఢిల్లీ'కి కదం తొక్కిన రైతులు

నోయిడా వద్ద అడ్డుకున్న పోలీసులు

ఢిల్లీ-నోయిడా రహదారిపై నిలిచిన రాకపోకలు

న్యూఢిల్లీ, నవంబర్ 2(ప్రజాజ్యోతి): పంటలకు మద్దతు ధర పెంచాలంటూ పంజాబ్ రైతులు నేడు 'ఛలో ఢిల్లీ' కార్యాచరణకు కదం తొక్కారు. అయితే, నోయిడాలోని దళిత్ ప్రేరణ్ స్థల్ వద్ద పంజాబ్ రైతులను పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లు ఏర్పాటు చేసి వందలాది రైతులు ముందుకు రాకుండా పోలీసులు నిలువరించారు. అయినప్పటికీ బారికేడ్లు తొలగించి ఢిల్లీ వైపు దూసుకెళ్లేందుకు రైతులు ప్రయత్నించారు. రైతుల ఛలో ఢిల్లీ నేపథ్యంలో మూడంచెల భద్రత చర్యలు అమలు చేసిన పోలీసులు... రైతులు ముందుకు సాగకుండా ఆపేశారు. పోలీసులు భారీగా వాటర్ క్యానన్లు, టియర్ గ్యాస్ షెల్స్ సిద్ధంగా ఉంచారు. అదనపు బలగాలను మోహరించి, డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేశారు. రైతుల ఆందోళన కారణంగా ఢిల్లీ-నోయిడా రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి.

మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు

ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై పూర్తయిన విచారణ

హైదరాబాద్,డిసెంబర్8(ప్రజాజ్యోతి): ఏటూరు నాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. భోజనంలో మత్తు పదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని న్యాయస్థానానికి తెలిపారు. మావోయిస్టుల

మిగతా 12లో..

వాజేడు ఎస్ఐ హరీశ్ ఆత్మహత్య

సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని బలవన్మరణం

ఇబ్రహీంపట్నంలో మహిళా కానిస్టేబుల్ దారుణహత్య

కారుతో ఢీకొట్టి గొంతుకోసి హతమార్చిన తమ్ముడు

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో ఘటన

నెలరోజుల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్న నాగమణి

ములుగు, నవంబర్ 2 (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వాజేడు ఎస్ఐ హరీశ్ ఆత్మహత్య చేసుకున్నారు. ముళ్లకట్ట సమీపంలోని హరిత రిసార్ట్స్‌లో తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తున్నది. అయితే ఏటూరునాగారంలో ఎన్‌కౌంటర్ జరిగిన రాత్రే ఆయన సూసైడ్ చేసుకోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న

మిగతా 2లో..

ఇండియా కూటమి ఎంపీల కీలక సమావేశం

మీటింగ్‌కు తృణమూల్ డుమ్మా

న్యూఢిల్లీ, నవంబర్ 2(ప్రజాజ్యోతి): పార్లమెంట్ శీతాకాల సమావేశాలను అదానీ అంశం, యూపీలోని సంభల్ హింసాకాండ ఘటనలు కుదిపేస్తున్నాయి. ఈ అంశాలపై చర్చకు విపక్షాలు పట్టుపడుతుండటంతో ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం విపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన ఎంపీలు సమావేశమయ్యారు. అయితే, ఈ కీ మీటింగ్‌ను కూటమిలో భాగంగా ఉన్న తృణమూల్ కాంగ్రెస్ దాటవేసింది. సోమవారం

మిగతా 12లో..

మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకుల నియామకం

పరిశీలకులుగా నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ

నూతన ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షించనున్న ఇరువురు

సీఎంగా ఫడ్నవీస్ దాదాపుగా ఖరారు!

న్యూఢిల్లీ, నవంబర్ 2(ప్రజాజ్యోతి): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి భారీ విజయం సాధించినప్పటికీ, సీఎం పదవి ఎవరు చేపట్టాలన్న అంశం కారణంగా ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యమైంది. దీనిపై బీజేపీ

మిగతా 12లో..

నెత్తురోడిన రహదారి

- బీజాపూర్ హైవేపై కూరగాయల వ్యాపారులపైకి దూసుకెళ్లిన లారీ
- నలుగురు మృతి, ముగ్గురి పరిస్థితి విషమం
- క్యాబిన్ లో చిక్కుకొన్న డ్రైవర్.. జెసిబితో వెల్లికితీత
- వాహనాల దారి మళ్లించిన పోలీసులు
- ఆసుపత్రి ఆవరణలో మృతుల కుటుంబీకుల మిన్నంటిన నిరోధనలు

చేవెళ్ల డిసెంబర్ 2(ప్రజా జ్యోతి): హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి రక్తసింధమైంది. ఆదివారం దామరగిద్ద ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు మృత్యువాత పడ్డ ఘటన మరువక ముందే సోమవారం ఆలూరు గేట్ వద్ద మరో హృదయ విదారకమైన ఘటన జరిగింది. రోడ్డు పక్కల కూరగాయలు అమ్ముకుంటున్న వ్యాపారుల పైకి టారస్ లారీ నెంబర్ ఏపి 28టిబి 0945 దూసుకెళ్లింది. ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. ఘటన స్థలానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. చేవెళ్ళ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆలూరు గ్రామానికి చెందిన నక్కలపల్లి రాములు తండ్రి అంజయ్య వయసు (48)దామరగిద్ద కృష్ణ తండ్రి జంగయ్య వయసు (22) ఖానాపూర్ గ్రామం ఇంద్రరెడ్డి నగర్ చెందిన సుజాత భర్త వెంకట్ రెడ్డి వయసు (38) స్పాట్ లోనే మృతి చెందారు. గాయపడిన ముగ్గురు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. పరిగి మండలం ఎర్రగడ్డపల్లి గ్రామానికి చెందిన ఎండి. జమిల్ వయసు (26) చేవెళ్ళ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స

మిగతా 12లో..

ఫెయింజల్ తుఫాన్ అలజడి..

తమిళనాడును అతలాకుతలం చేసిన ఫెయింజల్

ఏపీలోని పలు ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు

వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం

ఫెయింజల్ తుఫాన్ అలజడి రేపింది.. తమిళనాడును అతలాకుతలం చేసింది. ఏపీలోని పలు ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు కురిశాయి.. ఫెయింజల్ తీరం దాటినప్పటికీ.. పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ తరుణంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది.. వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని

మిగతా 12లో..

సంపాదకీయం

తెలంగాణ రాజకీయ చరిత్రపై చెరగని సంతకం

తలంగాణ తొలి దశ ఉద్యమ సారథి.. రెండు సార్లు ముఖ్యమంత్రి పదవి.. సుదీర్ఘ కాలం పాటు గవర్నర్ బాధ్యతలు.. చిన్న వయసులోనే మంత్రి హోదా... ఆయనే డాక్టర్ మర్రి చెన్నారెడ్డి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై చెన్నారెడ్డి వేసిన ముద్ర చాలా ప్రభావవంతమైనది. రాజకీయ దురంధరుడిగా.. పాలనాదక్షుడుగా ఆయన నడిచిన బాట అనితర సాధ్యం. తెలంగాణ రాష్ట్ర సాధనకు కారణభూతుడు కూడా ఆయనే. 1969 ఉద్యమాన్ని పతాక స్థాయికి చేర్చి.. మలిదశ ఉద్యమానికి మార్గం సుగమం చేశారు డాక్టర్ చెన్నారెడ్డి. 1971 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) అఖండ విజయం సాధించినప్పటికీ, సీపీఐ నేత ఎస్ఏ డాంగే సలహాతో ఇందిరాగాంధీ రాష్ట్ర ఏర్పాటుకు నిరాకరించారని చెబుతారు. కొన్ని రక్షణలను హామీగా పొందడంతో సరిపెట్టుకొని, చెన్నారెడ్డి టీపీఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేశారు. చెన్నారెడ్డి, 'తెలంగాణ అభిమాని, నిర్ద్వంద్వంగా తెలంగాణవాది.' చెన్నారెడ్డి మాటలు ఎంతో ప్రేరణాత్మకంగా, ఆసక్తికరంగా, ఉల్లాసంగా ఉండేవని ఆయనను కలిసిన వారు..ఆయన గురించి తెలిసిన వారు చెబుతారు. రాజకీయాలలో ఎదుగుతున్న, ఎదగాలనుకున్న యువ నాయకులకు చెన్నారెడ్డి జీవితం గొప్ప పాఠ్యగ్రంథం. ఆయనకు వున్న రాజకీయ పరిజ్ఞానం, నేతృత్వ లక్షణాలు, సంక్షోభ నిర్వహణలో నైపుణ్యత, క్లిష్టమైన రాజకీయ పరిస్థితుల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించే తీరు ఇతరులలో అరుదుగా కనిపిస్తుంది. 1950లో ప్రొవిజనల్ పార్లమెంట్‌కు నామినేట్ కావడం, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ విప్‌గా నియమితులవడం కాక ముందు, చెన్నారెడ్డి మూడు సంవత్సరాలు వైద్యవృత్తిలో వున్నారు. చిన్ననాటి నుంచి డాక్టర్ కావాలని కలగన్న చెన్నారెడ్డి తన 22వ ఏట ఎంబీబీఎస్ పట్టా తీసుకోవడం ద్వారా ఆయన కల నెరవేర్చుకున్నారు. ఆ తర్వాత వరంగల్ గాంధీ ఆస్పత్రిలో ప్రభుత్వ డాక్టర్ గా నియమితులయ్యారు. ఉద్యోగంలో చేరిన రెండు నెలల్లోనే రాజీనామా చేసి హైదరాబాద్ లో సొంతంగా రెండు హాస్పిటళ్లు ఏర్పాటు చేసి వైద్యం చేయడం మొదలుపెట్టారు. రెండేండ్ల తర్వాత ఆ రెండు హాస్పిటళ్లను మూసివేసి, తన జీవితాన్ని దేశ రాజకీయాలకు అంకితం చేశారు. 30 సంవత్సరాలు పీసీసీ వర్కింగ్ కమిటీ సభ్యునిగా ఉన్నారు. పార్లమెంటులో హైదరాబాద్ లోని విషమ పరిస్థితులను గురించి చెన్నారెడ్డి చేసిన ప్రసంగాలు నెహ్రూ, రాజాజీ వంటి వారిని ఆకర్షించాయి. దీంతో చెన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ విప్ గా ఎన్నికయ్యారు. 1952లో, హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికై, బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. 1967 సాధారణ ఎన్నికల తరువాత, ఇందిరాగాంధీ కేంద్ర కేబినెట్‌లో చేరమని సూచించినప్పటికీ, ముఖ్యమంత్రిగా కొనసాగడానికే మొగ్గుచూపిన బ్రహ్మానందరెడ్డి తనకు బదులుగా చెన్నారెడ్డి పేరును ప్రతిపాదించారు.

ముల్కీ ఉద్యమాన్ని నడిపేందుకు 'తెలంగాణ ప్రజా సమితి' (టీపీఎస్)ను స్థాపించిన ఏ.మదన్‌మోహన్, తన అధ్యక్ష స్థానాన్ని చెన్నారెడ్డికి అప్పగించారు. ఇది చెన్నారెడ్డి నేతృత్వ సామర్థ్యాలను, నాయకత్వ పటిమను ప్రజలు తెలుసుకోవడానికి, తరువాత జరిగిన 1971 లోక్‌సభ, 1978 అసెంబ్లీ, 1980 లోక్‌సభ, 1989 లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలలో 'భారీ విజయాలు' సాధించడానికి మార్గం సుగమం చేసింది. ఈ విజయాల వల్ల చెన్నారెడ్డి 'అద్భుతమైన నాయకత్వ నైపుణ్యం' ఉన్న వ్యక్తిగా నిరూపితమయ్యారు. ఎన్టీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ, జైలు భరో కార్యక్రమం అద్భుతంగా ఆయన నిర్వహించడంతో రాష్ట్ర కాంగ్రెస్‌ను ఉత్తేజపరిచాయి. 1989 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ 294 సీట్లలో 181 సీట్లు గెలుచుకుంది. డాక్టర్ చెన్నారెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి వంటి వ్యక్తులు రాజకీయాల్లోకి రావడం తెలంగాణ ప్రజల భాగ్యం. తెలంగాణ ఉద్యమానికి ఆయన దిశానిర్దేశర, నాయకత్వ నైపుణ్యం, ప్రజలతో సన్నిహితంగా మమేకం కావడం వంటి ప్రత్యేకతలు ఆయనను అసాధారణ నేతగా నిలిపాయి. రాజకీయ చతురతతోనూ, ప్రగతిశీల ఆలోచనలతోనూ, అత్యున్నత ప్రజాసేవా దృక్పథంతోనూ ఆయన తన సేవలు అందించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర అపూర్వం, అపురూపం. దీనిపై రెండో మాట లేదు. వర్తమాన తెలంగాణ విజయగాథలో చెన్నారెడ్డి స్ఫూర్తి ప్రతిబింబిస్తున్నది. ఆయన విలువలు, ఆలోచనల నుంచి మనం ఎన్నో, ఎన్నెన్నో పాఠాలు నేర్చుకోవాలి. మర్రి చెన్నారెడ్డి లేకుండా తెలంగాణ ఉండేది కాదు. అందుకే ఆయన చిర స్మరణీయులు. తెలంగాణ రాజకీయ చరిత్రలో చెరగని సంతకం.

వాజేడు ఎస్ఐ హరీశ్ ఆత్మహత్య

ఉన్నత అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరు కొనసాగింది. ఇరువర్గాల మధ్య హోరాహోరీగా జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు. తెల్లవారుజామున 4 నుంచి 5 గంటల సమయంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్టు సమీప గ్రామాల ప్రజలు చెప్తున్నారు. చెల్పాక పంచాయతీ పరిధిలోని పోలుకమ్మ వాగు గొత్తికోయగూడేనికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న దట్టమైన అటవీ ప్రాంతం పుల్లలమెద తోగు సమీపంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ శబరీశ్ పరిశీలించారు. మృతుల్లో నర్సంపేట-ఇల్లందు ఏరియా దళ కమాండర్ కుర్సం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35), డివిజన్ కమిటీ సభ్యుడు ఏగోలోపు మల్లయ్య అలియాస్ కోటి (43), ఏరియా కమిటీ సభ్యురాలు ముసకి జమున (23), ఏరియా కమిటీ సభ్యుడు కరుణాకర్ (22) ఉన్నట్టు ములుగు జిల్లా ఎస్పీ శబరీశ్ వెల్లడించారు. మిగిలిన వారిని గుర్తించాల్సి ఉన్నదని చెప్పారు. పీఎల్‌జీఏ వారోత్సవాలకు ఒకరోజు ముందు మావోయిస్టు పార్టీకి తెలంగాణలో భారీ దెబ్బ కోలుకోలేని దెబ్బతగిలింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో మహిళా కానిస్టేబుల్ నాగమణి హత్యకు గురయ్యారు. రాయపోలు నుంచి ఎండ్లగూడ వెళ్లే రహదారిపై ఈ ఘటన జరిగింది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నాగమణి విధులు

నిర్వహిస్తున్నారు. గతంలో ఆమెకు వివాహం జరగ్గా, 10 నెలల క్రితం భర్తతో విడాకులయ్యాయి. అనంతరం నెల రోజుల క్రితం మరో వ్యక్తిని కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇది నచ్చని ఆమె సోదరుడు పకడ్బందీగా ప్లాన్ చేసి, డ్యూటీకి వెళ్తుండగా కార్‌తో ఢీ కొట్టి, వేట కొడవలితో నరికి హత్య చేశాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. '8 సంవత్సరాలుగా నేను నాగమణి ప్రేమించుకుంటున్నాం. మా ప్రేమ విషయం తెలిసి ఇంట్లో వాళ్లు నాగమణిని పట్టించుకోవడం మానేశారు. 2021లో ఆమెకు కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. అంతకుముందు 4 సంవత్సరాలు తను హాస్టల్‌లోనే ఉంది. ఆ సమయంలో నేనే ఆమెకు కావాల్సిన అవసరాలు తీర్చి చదివించాను. కానిస్టేబుల్ జాబ్ వచ్చాక తల్లిదండ్రులు ఆమెకు దగ్గరయ్యారు. నవంబర్ 10వ తేదీన యాదగిరిగుట్టలో మేం పెళ్లి చేసుకున్నాం. పెళ్లి చేసుకున్న వెంటనే మాకు ప్రాణహాని ఉందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. మేం పెళ్లి చేసుకున్నప్పటి నుంచి మమ్మల్ని చంపుతామని నాగమణి కుటుంబసభ్యులు బెదిరిస్తూ వచ్చారు. ఈరోజు అనుకున్నట్టే నా భార్యను వాళ్ల తమ్ముడు చంపేశాడు. రాయపోల్ నుంచి హయత్‌నగర్ బయలుదేరే ముందు నాకు ఫోన్ చేసింది. మా తమ్ముడు నన్ను చంపేస్తున్నాడు అంటూ ఫోన్ కట్ చేసింది. వెంటనే మా అన్నయ్యకు విషయం చెప్పాను. ఆయన వెళ్లేలోపే రక్తపు మడుగులో నాగమణి కొట్టుకుంటుంది.' అని నాగమణి భర్త శ్రీకాంత్ వివరించారు.

తెలంగాణ సమాజమే మా కుటుంబం

మొదటిపేజీ తరువాయి..

ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. వైద్య శాఖ బలోపేతమైతేనే ఆరోగ్య తెలంగాణ నిర్మాణమవుతుందన్నారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున వైద్య శాఖలో ఎవరూ భర్తీ చేయలేదన్నారు. దేశంలోనే అత్యధిక డాక్టర్లను అందించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ సమాజమే తమ కుటుంబం అనుకొని తాము ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ ఎనిమిది మెడికల్ కాలేజీలను ఇచ్చి కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఉద్యోగాలు ఊడితేనే యువతకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పరీక్షలు వాయిదా వేయమని చాలామంది డిమాండ్ చేశారని, కానీ విద్యార్థుల

విలువైన సమయం వృథా అవుతుందని అలా చేయలేదన్నారు. కానీ గత ప్రభుత్వం పలుమార్లు వాయిదా వేసిందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని... తాము మాత్రం పంటలు వేసేలా ప్రోత్సహించామన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ ప్రకటించామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు పడుతుంటే కొంతమందికి భయం పట్టుకుందన్నారు. సంక్రాంతికి ముందు గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్లు కొంతమంది వస్తారని, కానీ వారు వచ్చేది పంచాయతీ ఎన్నికల కోసమే అన్నారు. సీఎంగా తన పనిని ఆపి పక్కన పెడితే... అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అందుకే తాను పని మీద దృష్టి సారించానన్నారు. మీరు (కార్యకర్తలు, ప్రజలు) భుజాలపై మోస్తేనే తాము అధికారంలో కూర్చున్నామన్నారు. మాకు కుర్చీ రావడానికి కారణం ఈ ప్రజలు, కార్యకర్తలే అన్నారు. కాబట్టి ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీదే అన్నారు. అందుకే ప్రతిపక్షం చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత కూడా మీదేనని సభకు వచ్చిన వారిని ఉద్దేశించి అన్నారు. పేదలపై కరెంట్ బిల్లు భారం తప్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించే కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా కరెంట్ అందిస్తోంది. దీంతో ఆయా కుటుంబాలకు కరెంట్ బిల్లు చెల్లించే అవసరం తప్పింది. ఆమేరకు కుటుంబాలపై భారం తగ్గింది. ఈ పథకంపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలను ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద కేవలం హైదరాబాద్ లోనే 10.52 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని సీఎం చెప్పారు. ఈ పరిణామం హర్షణీయం అని పేర్కొన్నారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా ఇందిరమ్మ పాలన నిలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. 'యువత బలిదానాలతో రాష్ట్రాన్ని సాధించుకున్నాం. లక్షలాదిమంది ఉద్యమబాట పట్టి తెలంగాణను సాధించుకున్నారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అనుకున్నారు. కానీ పదేళ్లపాటు నియామకాలు చేపట్టలేదు. ఓ కుటుంబం ఉద్యోగాలు పోయాకే యువతకు ఉద్యోగాలు వచ్చాయి. టీజీపీఎస్సీ చైర్మన్‌గా గతంలో డీజీపీ స్థాయి అధికారి ఉంటే.. ఇప్పుడు సీనియర్ ఐఏఎస్ అధికారి ఉన్నారు. టీజీపీఎస్సీని గతంలో పునరావాస కేంద్రంగా మార్చారు. మేము రాగానే ఉన్నత విద్యావంతులు, నిపుణులతో.. టీజీపీఎస్సీని సమూల ప్రక్షాళన చేశాం. యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీ చేయాలని ఆదేశించాం. అగమ్యగోచరంగా మారిన విద్య, వైద్య శాఖలను గాడిలో పెడుతున్నాం. గతంలో ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లే పరిస్థితి ఉండేదికాదు. పేదలకు మెరుగైన వైద్యం అందించిన చరిత్ర కాంగ్రెస్‌ది. పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 11 నెలల్లో రూ.830 కోట్లు ఖర్చు చేశాం" అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. "ఏడాదిలో వైద్య ఆరోగ్య శాఖలో 14 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. 7750 మంది పారామెడికల్ సిబ్బందికి ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేశాం. ఉద్యోగ,ఉపాధి కోసం తెలంగాణ ఉద్యమంలో యువత రోడ్లపైకి వచ్చి పోరాడారు. కేసీఆర్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వకుండా,పరీక్షలు పెట్టకుండా ప్రశ్నా పత్రాలను అమ్ముకుంది. కేసీఆర్ ఇంట్లో వాళ్లను ఉద్యోగాల నుంచి బర్తరఫ్ చేస్తే తెలంగాణ యువతకు ఉద్యోగాలు వచ్చాయి. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశ

చరిత్రలో ఏ రాష్ట్రం ఒకే ఏడాది 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదు. దేశంలో తెలంగాణ గొప్ప చరిత్ర సృష్టించింది. డీఎస్సీ వాయిదా వేయాలని రాజకీయ ప్రేరేపిత కృత్రిమ ఆందోళన చేశారు. ఎవరు అడ్డుపడినా డీఎస్సీ పరీక్షలు నిర్వహించి 55 రోజుల్లో నియామక పత్రాలు అందించాం. తెలంగాణ యువత పట్ల మాకున్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం. గ్రూప్ 1 పరీక్షలు వాయిదా వేయాలని కోర్టులకు వెళ్లినా న్యాయస్థానాలు సమర్థించలేదు. 2011 తర్వాత గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించలేదు. 13 ఏళ్ల తర్వాత గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించి ప్రశ్నా పత్రాలను జిరాక్స్ సెంటర్లలో అమ్ముకున్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 563 మంది గ్రూప్ 1 అధికారులు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కాబోతున్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పనితీరుకు ఇది గీటు రాయి. మూడున్నరేళ్ల సర్వీస్ ఉన్నప్పటికి బుర్రా వెంకటేశాన్ని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా నియమించాం..గత ప్రభుత్వం రాజకీయ పునరావాస కేంద్రంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను మార్చింది" అని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. "ఆర్ఎంపీ డాక్టర్లు, డిప్యూటీ ఎమ్మార్వో లను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులుగా నియమించారు.. ఉన్నత చదువులు చదువుకున్న వారిని మా ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులుగా నియమించింది..పదేళ్ల పాటు రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లను నియమించలేదు. ఆరోగ్య శ్రీ పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం చేసింది. మా ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచింది..ఏడాది కాలంలో రూ. 835 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రజలకు ఇచ్చాం.. ఇదొక రికార్డు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటి వరకు కోటి 15 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. 50 లక్షల కుటంబాలకు రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నాం.. మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఖచ్చితంగా ఇచ్చి తీరుతాం. రుణ మాఫీ, రైతు భరోసాతో కొంత మంది గుండెల్లో పిడుగులు పడుతున్నాయి. గత పాలకులు వరి వేసుకుంటే ఉరేనని అన్నారు. మా ప్రభుత్వం సన్న వడ్లకు రూ. 500లు బోనస్ ఇస్తోంది" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.'తెలంగాణ రైతులు 63 లక్షల ఎకరాల్లో కోటి యాభై మూడు లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను పండించారు. సన్న వడ్లకు ఇస్తున్న బోనస్‌తో కౌలు రైతులు కూడా సంతోషంగా ఉన్నారు. వచ్చే పదేళ్లు మా ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది.. బోనస్ కొనసాగిస్తుంది. సంక్రాంతి పండుగకు వచ్చే గంగిరెద్దుల్లా కొందరు స్థానిక సంస్థల ఎన్నికల కోసం వస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, 15 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయి. ప్రభుత్వాన్ని బదనాం చేసేవారికి కర్రు కాల్చి వాత పెట్టాలి. ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత తెలంగాణ ప్రజలదే. ప్రభుత్వం పైన జరుగుతున్న విషప్రచారాన్ని తిప్పికొట్టాలి...పదేళ్ల పాటు అధికారంలో ఉండి జయ జయహే పాటను జాతికి అంకితం చేయకపోవడం ద్రోహం కాదా... తెలంగాణ తల్లి విగ్రహాన్ని సెక్రటేరియట్‌లో పెట్టే ఆలోచన కూడా గత పాలకులకు రాలేదు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గత పాలకులు నెరవేర్చలేదు.. తెలంగాణ ప్రభుత్వ ఏడాది విజయోత్సవాలకు ప్రజలు తరలిరావాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

జీవో 317పై ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు మార్గదర్శకాలతో కూడిన జీవో ఎంఎస్ నెం. 243, 244, 245 జారీ చేశారు. మెడికల్, స్పౌస్, మ్యూచువల్ ఆధారంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వీటికి సంబంధించిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మూడు కేటగిరీలకు సంబంధించి విడివిడిగా మార్గదర్శకాలను జారీ చేశారు. ఖాళీలకు లోబడి స్థానిక కేడర్‌లో మార్పు, బదిలీకి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో ఆయా స్థానాల్లో ఉన్న ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని ప్రభుత్వం అందులో పేర్కొంది.

జైలు నుంచి విడుదలైన మరుసటి రోజే మంత్రి పదవా?!

మొదటిపేజీ తరువాయి..

సెంథిల్ బాలాజీకి... జైలు నుంచి విడుదలైన మరుసటి రోజే మంత్రి పదవి లభించడంపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. మేం బెయిల్ ఇచ్చాం... తర్వాత రోజే మీరు మంత్రి అయ్యారు... ఏం జరుగుతోంది? అంటూ జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం విస్మయం వెలిబుచ్చింది. సెంథిల్ బాలాజీ బెయిల్ తీర్పును రీకాల్ చేయాలంటూ దాఖలైన పిటిషన్ ను జస్టిస్ ఓకా, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసీ ధర్మాసనం విచారించింది. మేం ఇలా బెయిల్ ఇచ్చామో లేదో, అలా మీరు మంత్రి అయిపోయారు... ఇప్పుడీ కేసులో సాక్షుల పరిస్థితి ఏంటి? మీరు మంత్రి హోదాలో అధికార పీఠంపై ఉన్నందున సాక్షుల్లో ఆందోళన నెలకొనదా? అని సుప్రీం ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. అయితే సెంథిల్ బాలాజీ బెయిల్ పై పునరాలోచన లేదని, అతడి బెయిల్ రద్దు చేయబోమని స్పష్టం చేసింది. కానీ, సాక్షులు ఆందోళనకు గురవుతారన్న అంశాన్ని మాత్రం పరిగణనలోకి తీసుకుంటామని, ఆ అంశం వరకు విచారణ జరుపుతామని తెలిపింది. ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ డబ్బు వసూలు చేసిన కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీని ఈడీ 2023 జూన్ 14న అరెస్ట్ చేసింది. సెంథిల్ బాలాజీ 2011-15లో అన్నాడీఎంకే ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు ఈ స్కాం జరిగింది. సెంథిల్ బాలాజీ 2018లో అన్నాడీఎంకేను వీడి డీఎంకే పార్టీలో చేరారు. స్టాలిన్ ప్రభుత్వంలో మంత్రి పదవిని చేపట్టారు. అయితే, క్యాష్ ఫర్ జాబ్ స్కాంలో ఆయన జైలుకు వెళ్లడంతో మంత్రి పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. సెంథిల్ బాలాజీకి గత సెప్టెంబరులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయగా, విడుదలైన మరుసటి రోజే ఆయనకు స్టాలిన్ సర్కారు మళ్లీ మంత్రి పదవి ఇచ్చింది.

నన్ను కాల్చిచంపినా నేను పేదలపక్షానే ఉంటా

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, నవంబర్ 2(ప్రజాజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి.. మీరు నా మీద ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, కాల్చి చంపినా నేను నోరు లేని ఈ పేద బిడ్డల పక్షపాతిగానే ఉంటానని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ గురుకుల బాట చేపట్టిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై రేవంత్ సర్కార్ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. మీ సోషల్ మీడియా లీకులు, మీరిచ్చిన స్క్రిప్ట్ ప్రకారం మతిస్థిమితం లేని మంత్రులు, ఎమ్మెల్యేలు, మరెందరో చిల్లర మూకలు నాపై చేస్తున్న దాడికి నేను బెదరను. మీరేసే తాయిలాలకు గతంలో లొంగలేదు, భవిష్యత్తులో కూడా లొంగను. మీరు స్కూళ్లకు తాళాలు వేసుకుంటెనో, పోలీసులతో

మమ్ముల అరెస్టు చేయిస్తేనో మా గురుకుల బాట ఆగుతదనుకుంటే మీ అంత మూరు?లు ఇంకొకరుండరు అని రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. ఇక అసలు విషయానికొస్తే.. మీరు ఎందుకు నిజాలను దాచిపెట్టాలని అనుకుంటున్నారో ప్రజలకు చెప్పండి. మీరు చెప్పకపోతే వాటిని చెప్పాల్సిన బాధ్యత మా పిల్లలకోసం మా బీఆర్ఎస్ పార్టీపై ఉంది. మీ బంగళాలో బతికే నలుగురి కోసం నలభై మంది పనిచేయొచ్చు కానీ, మా పేద పిల్లలు చదువుకునే హయత్ నగర్ ప్రతిభా పాఠశాలలో 600 మంది విద్యార్థుల స్కూల్‌ను శుభ్రం చేయడానికి కేవలం ఒకటే ఒక వృద్ధ మహిళను ఎట్ల పెడుతరు..? అదీ ఆమెకు టైంకు జీతాలు ఇవ్వకుండా..? అని ఆర్ఎస్పీ నిలదీశారు. రాష్ట్రంలో అత్యంత ప్రతిభావంతులైన పేద పిల్లలను ఎంట్రన్స్ ద్వారా సెలక్టు చేసి వాళ్లకు అవసరమైన ఉపాధ్యాయులను ఇవ్వకపోతే వాళ్ల భవిష్యత్ కు భరోసా ఎవ్వరు..? హయత్ నగర్‌లో ఇంటర్మీడియట్‌కు ఇప్పటికీ ఇద్దరు జూనియర్ లెక్చరర్స్ లేరని పిల్లలు కన్నీరు పెట్టుకున్నారు. వాళ్లు పరీక్షలు ఎట్ల పాసైతరు? మీ పిల్లలకు టీచర్లు లేకపోతే మీరు ఊరుకుంటారా? ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పిల్లలు ఇంగ్లీష్ మాట్లాడలేని పరిస్థితి దాపురించిన పరిస్థితిని మీరెట్ల చూస్తరు? అని రేవంత్ రెడ్డిని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

2047 నాటికి విక్షిత్ భారత్ లక్ష్యం

ఉద్యోగుల శిక్షణకు స్వదేశీ ఫ్రేమ్‌వర్క్
వికాస్, గర్వ, కర్తవ్య, ఐక్యత అనే నాలుగు సందేశాలతో రూపకల్పన
హెచ్ఆర్ సభ్యుడు ఆర్ బాలసుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 2(ప్రజాజ్యోతి): స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారి భారతదేశంలో నైపుణ్యాభివృద్ధికి స్వదేశీ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించింది కేంద్ర ప్రభుత్వం. 2047 నాటికి విక్షిత్ భారత్ అనే మోదీ గారి లక్ష్యానికి అనుగుణంగా ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించారు. ఆధునిక బ్యూరోక్రసీకి శిక్షణ ఇవ్వడానికి 2021లో ప్రధాని మోదీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ ద్వారా దీనిని డెవలప్ చేశారు. కర్మయోగి కాంపిటెన్సీ ఫ్రేమ్ వర్క్ పేరుతో రూపొందించిన ఈ కోర్సు.. ముస్సూరీలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌తో సహా ప్రభుత్వ శిక్షణా అకాడమీలలో కోర్సులు, వర్క్‌షాప్‌లకు పునాదిగా ఉపయోగిస్తున్నారు. ఈ ఫ్రేమ్‌వర్క్‌లో అంశాలను భగవద్గీతలోని అంశాల ఆధారంగా పేర్కొన్నారు. సహకారం, స్వాధ్యాయ, రాజ్య కర్మ, స్వధర్మం అనే నాలుగు ప్రధాన ధర్మాలను పెంపొందించడానికి ఈ ఫ్రేమ్ వర్క్‌లో అంశాలను ప్రస్తావించారు. 3.2 మిలియన్ల మంది పౌర సేవలకు శిక్షణిచ్చేందుకు ఈ మొట్టమొదటి మేడ్ ఇన్ ఇండియా మాడ్యుల్‌ను రూపొందించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శిక్

అడవుల్లో అక్రమ దందా ?

పంటలపై పగబట్టిన పులి
పులి భయాన్ని ఆసరాగా చేసుకొని జిల్లాలో అక్రమార్కుల వేల కోట్ల అవినీతి
ఆసిఫాబాద్ ప్రాంతం నేడు పులి భయముతో బిక్కుబిక్కుమంటున్న ప్రజానీకం

కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 02 ప్రజా జ్యోతి

పులి భయం తో బిక్కుబిక్కుమంటున్నా కొమరం భీం జిల్లా ప్రజలు ఆసిఫాబాద్ సిర్పూర్ నియోజకవర్గాల ప్రాంతం దట్టమైన అడవి ప్రాంతం రైతన్నలు ఆరు కాలం పండించిన పంటను అందుకునే సమయంలోనే అడవుల్లో పెద్దపులి సంచరించడం అమాయక ప్రజల ప్రాణాలు తీయడం వెనకాల అవినీతిపరుల హస్తం ఉందనడంలో

సందేహం లేదంటున్న స్థానిక ప్రజానికం అమాయక ప్రజల భయాన్ని ఆసరాగా తీసుకొని అవినీతి పరులు తమ అక్రమ దందాల ను వేగవంతం చేసే నా నన్న అనుమానాలు లేకపాయే ప్రతి సంవత్సరం రైతన్నలు పండించిన పంట సీజన్లోనే పెద్దపులి అడవుల్లో సంచరించడం అనుమానం ఫారెస్ట్ అధికారుల్లో కొంతమంది అవినీతిపరులకు కొమ్ముకాస్తున్నారన్న ఆరోపణలు ఏటికీ ఏమైనా అనుమానపు సీజనల్ పులి పైన ప్రత్యేక విచారణ జరిపి మల్లొక్క ప్రజా ప్రాణం పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అడవి అధికారులు పులి సంచరించే ప్రదేశాలను ముందస్తుగా గుర్తించకపోవడంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఫారెస్ట్ అధికారులపై చట్టపర చర్యలు తీసుకోవాలి పులి భయంతో ఎవరు పంట చేనులకు పోయే సాహసం చేయక పోవటంతో దొంగల ఆక్రమార్కులకు అవకాశం లభించడంతో రెచ్చిపోయిన దొంగలు ఆరు కాలం పండించిన పంటలలు దొంగల పాలు అధికారులు హెచ్చరికలు జారీ చేయడంతో ప్రజలు ఎవ్వరు 6 గంటల తర్వాత ఆరు తర్వాతే ప్రజలు కనిపించడంతో రెచ్చిపోతున్న అక్రమ దందా వ్యాపారస్తులు ఇందుకు అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారన్న అనుమానాలు లేకపాయే సి జినల్ పులి భయం తో బిక్కుబిక్కుమంటున్న స్థానిక ప్రజలు

పీజీ విద్యార్థులకు మెటీరియల్ అందజేత

హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్

బెల్లంపల్లి, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరం 2024-25లో మొట్టమొదటిసారిగా పీజీ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు

సోమవారం మెటీరియల్ అందజేశారు. కళాశాలలో ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంఏ ఇంగ్లీష్, ఎంకామ్ కోర్సులు నిర్వహిస్తుండగా కాకతీయ విశ్వవిద్యాలయం వారు సూచించిన విధంగా ఆయా సబ్జెక్టుల సమాచారంతో కూడిన మెటీరియల్ విద్యార్థుల ప్రయోజనార్థం అందజేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. మొదటి సెమిస్టర్ చదవడానికి దిక్సూచిగా నిలిచే మెటీరియల్ పుస్తకాలను తమకు అందజేయడం పట్ల ఆయా విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, అధ్యాపకులు కాళోజి సునీల్ కుమార్, పైడాకుల రవి, అల్లం తిరుపతి, కూనురాజుల సమ్మక్క విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలకు కూల్చివేత

బెల్లంపల్లి, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):

అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ శివారులోని జాతీయ రహదారి పక్కన సర్వే నంబర్ 112 లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను సోమవారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. తహసిల్దార్ జ్యోష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది జెసిబి సాయంతో అక్రమ నిర్మాణాలను

నేలమట్టం చేశారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని తహసిల్దార్ హెచ్చరించారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లి, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):

నిజామాబాద్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, టీబీజీకేఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య కలిశారు. సోమవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆమె దృష్టికి మాజీ ఎమ్మెల్యే తీసుకవచ్చారు.

జీతం పిడికెడు ఖర్చు బారెడు. ఆశ కార్యకర్తల ఆశ నిరాశేనా

ఆశ కర్యకర్త జీవితలతో ఆడుకుంటున్న ప్రభుతం

సిర్పూర్ టి(ప్రజాజ్యోతి)డిసెంబర్ 03.

తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు చేసే యేండ్లు గడుస్తున్న గతంలో ఉన్న ప్రభుత్వం కాని ప్రస్తుతం.అధికారంలో ఉన్న ప్రభుత్వం కాని ఆశ కార్యకర్తలను పట్టించుకోకుండా వెట్టిచాకిరి చేయించుకుంటూ వారి శ్రమను దోచుకుంటున్నారని ఒక ప్రకటనలో ఆశ కార్యకర్తల నాయకులు తమ గోడుని వెళ్ళబోసుకుంటున్నారు.

చాలి చాలని పారితోషికం

గతంలో ఉన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారు పడుతున్న కష్టాన్ని చూసి వారి సేవల్ని గుర్తించి కొంత మేరకు ఆశ కార్యకర్తల కు పారితోషికం పెంచి వారిని ఆదుకున్నదని తెలుపుతూ. వారి మాటల్లోనే అన్ని రకాల సర్వేలు మాతోనే చేయిస్తున్నారు. మాకు ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు లేకుండా పల్స్ పోలియోకార్యక్రమం నుండి మొదలుకొని ఆరోగ్య శాఖలో ఎలాంటి కార్యక్రమాలు ఉన్నాయో అన్ని రకాల కార్యక్రమాలు మాతోనే చేయిస్తున్నారు. చేసిన పనికి ఎలాంటి వేతనం ఇవ్వడం లేదు ఇలాంటి పనులు చేస్తున్న మాకు మాత్రం ఏ ఒక్కరోజు సెలవు లేదు మహిళమం మాకు కనీస అవసరాలు ఉంటాయ్. నెలసరి సమయంలోకూడ ఆర్డర్ వేస్తే వెంటనే అక్కడ ఉండాలి అని డాక్టర్ల, సూపర్వైజర్, నిన్న మొన్న వచ్చిన పల్లె దవాఖాన లో పని చేస్తున్న అధికారులు సైతం మమ్మల్ని బెదిరిస్తున్నారు. వారికి ఎదురు చెప్పలేక చేసేదేమీలేక నోరు మూసుకొని వాళ్ళు వేసిన ఆర్డర్ ప్రాకారం డ్యూటీ చేస్తున్నాం. మాకు అధికరింకగా ఎవ్వరూ సుపీరియర్ తెలియక మాపై అందరి అజమాయిషీ ఎంటి అని తమలో తమే మానసికంగా కృంగిపోతు అనారోగ్యాల బారిన పడుతున్న ఆశ కార్యకర్తలు చాలా మంది ఉన్నారు.

లక్షల్లో జీతం తీసుకుంటున్నవారు పని చేయరా

పనికి తగ్గ వేతనం కోసం మమ్మల్ని రెగ్యులర్ చేయాలని ఎన్ని సార్లు ధర్నాలు దీక్షలు చేసినా చివరికి మాకు ఉప్పు రొట్టలే మిగిలాయి మరి మేము చేస్తున్న సేవలు ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా ప్రభుత్వాలు ఎన్నో రకాల స్కీం లు తీసుకువచ్చి ఎన్నో

వేల లక్ష కోట్ల డబ్బును దుర్వినియోగం చేస్తే తప్పులేదు అడిగేవారు లేరు ఒక ఆశ కార్యకర్తలకు మాత్రం రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కలిపిస్తే ప్రభుత్వ ఖజానా ఖాళీ అవుతుందా? నెల మొత్తం ఖాళీ లేకుండా ప్రభుత్వం వారి సూచనల మేరకు వారుచూపించిన పనులు చేస్తే మా జీత భత్యం 9750 రూపాయల ఇదెక్కడి న్యాయం ఏ చట్టంలో రాసి ఉంది ఏ రాజ్యాంగం లో రాసి ఉంది. మా శ్రమను దోచుకుంటున్నారు మిరెచ్చే జీతంతో ఇల్లు గడవక అప్పులు చేసి అన్నమో రామచంద్రా అంటూ ఒక పక్క పిల్లల చదువులు ఒక పక్క స్వతహాగా అనారోగ్యాల బారిన పడడం మీరిచ్చే జీతం భత్యం మా రవాణా ఖర్చులకు సరిపోవడం లేదు ఒక్కసారి అనారోగ్యాల బారిన పడితే ప్రైవేట్ ఆసుపత్రి వాళ్ళు లెక్కలేనన్ని టెస్టులు చేస్తూ వేలకు వేలు డబ్బులు రాబడుతున్నారు. మేము మా కుటుంబ సభ్యులు అనారోగ్యాల బారిన పడితే యశోద లాంటి పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రుల్లో మీకు లాగే మాకు ట్రీట్మెంట్ ఇవ్వాలి అది ప్రభుత్వ ప్రథమ కనీస బాధ్యత అంగట్లో "అన్ని ఉన్న అల్లుని నోట్లో శని ఉన్నది" అన్న చందంగా ప్రభుత్వం దగ్గర నిధులు ఉన్న కాని కేవలం మా పైన పక్షపాత ధోరణి లో వ్యవహరిస్తుంది గతంలో కరోనా కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన మేరకు మా సేవలు విపరీతంగా వినియోగించుకున్నారు. చాలా మంది ఆశ కార్యకర్తలు కరోనా వైరస్ సోకి ప్రస్తుతం అనారోగ్యాల బారిన పడి మోకాళ్ళ నొప్పులతో కీళ్ల నొప్పులతో అష్టకష్టాలు పడుతున్నారు. అటువంటి వారు తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ఉ చితంగా కరోనా సేవలుచేసిన వారికి కూడా ప్రభుత్వం వెంటనే ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటర్ లు ఇవ్వలని రాష్ట్ర ప్రజలు నిత్యం కట్టే ప్రభుత్వ టాక్స్ రూపంలో మానుండి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. కాని ఆశ కార్యకర్తలు పనిచేయడం సేవలు వినియోగించుకోవడం మాత్రం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో జీతం.పెంచి ప్రభుత్వ ఉ ద్యోగులుగా గుర్తించాలని వేడుకుంటే మాత్రం అది కేంద్ర ప్రభుత్వాన్ని అడగమనటం ఈ ప్రభుత్వానికి ఎంతవరకు సమంజసం, న్యాయం అని కొందరు ముక్కున వేలేసుకుంటున్నారు. మరో పక్క ప్రయివేట్ సంస్థలు ఇ ఎం ఐ ల రూపంలో మా రక్తాన్ని తాగుతున్నారు తినడానికి తిండిలేక అప్పులు చేస్తే తిరిగి కట్టలేక వడ్డీ వ్యాపారుల చేతుల్లో అవమానలు పడుతూ కాలం.వెళ్లదీస్తున్న మా మొర ప్రభుత్వానికి వినిపించడం లేదు ఇదిలా ఉంటే ఆశ వర్కర్లుగా పనిచేస్తున్న వారిలో కొందరు ఏ.ఎన్.ఎం విద్యార్హత ఉత్తీర్ణులై కూడా ఉన్నారు వారి వయో పరిమితి కావస్తున్నా వారికి ఏ ఎన్ ఎం లు గా ఉ ద్యోగం ఇవ్వాలని కోరుతూ,మేము పని చేసేది ప్రభుత్వం రంగంలో పారితోషికం మాత్రం ప్రభుత్వం అధికరింగా ఇవ్వరు ఏదో పోనీ అన్నట్లుగా ఇస్తున్నారు మాకు కూడా ఒక జీతం స్కేలు నిర్ధారణ చేసి అమలు చేసి మనుగడలోకి తేవాలి ఆశ కార్య కర్త కూడా ప్రభుత్వ ఉద్యోగి అని చెప్పుకోవాలి.అదే విధంగా మాకు జాబ్ క్యాలెండర్ వర్తింప చేయాలని మెటర్నరీ సెలవులు ఇవ్వాలని సెలవు దినాలు, ఒక్క రూపాయి చెల్లించకుండా ప్రయివేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు, లైఫ్ ఇన్సూరెన్స్, మరణిస్తే 50 లక్షల ఎక్స్గ్రేసియ కుటుంబులో ఒకరికి ఉద్యోగం కలిపించి మమ్మల్నీ కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉ ద్యోగ భద్రత కల్పించాలని వారు పత్రిక ముఖంగా విలేకరులతో వారి బాధలను తెలియ పరుస్తూ మొరపెట్టుకున్నారు.

విశ్వకర్మ పథకం ద్వారా లబ్ధి పొందని చేతి వృత్తులవారు

సిర్పూర్ టి(ప్రజాజ్యోతి) డిసెంబర్03.

తెలంగాణ రాష్ట్రం కొమరం భీమ్ జిల్లా లోని రజక వృత్తిదారులకు కేంద్ర ప్రభుత్వం కుల వృత్తులవారికి చేతి వృత్తులు వారికి వారు చేసే వృత్తులలో

ఆధునికత నైపుణ్యం తో కూడిన శిక్షణను ఇచ్చి వారికి సర్టిఫికెట్లు అందజేశారు అట్టి శిక్షణ లో నిరక్ష్యరాశులు అక్షరాస్యత కలిగినవారు పాల్గొన్నారు. మారుమూల గ్రామాల్లో నివసించే ప్రజలు ఆర్థిక స్థోమత కు దిగువ స్థాయిన ఉన్నవారు అనేక మంది ఉన్నారు. కనీసం ఇప్పటికీ వారికి బ్యాంక్ ఎకౌంట్ కూడా లేనివారు సైతం ఉన్నారు. లబ్దిదారులకు ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ వాళ్ళు లోనూ ఇవ్వాలి అని కేంద్ర ప్రభుత్వం వారు చెప్పారు. లబ్ధి దారుల మొత్తాన్ని బ్యాంక్ వారికి ఇచ్చారు అయిన కూడా బ్యాంకు వాళ్ళు మాత్రం లబ్ధి దారులను నాన ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సి బిల్లు ఉంటేనే మీకు లోనూ వస్తుంది అని బ్యాంక్ నుండి తిరిగి పంపిస్తున్నారు. శిక్షణా కాలంలో వారు చెప్పిన మాటలు నిజం కావు అని కొందరు చెవులు కొరుక్కుంటున్నారు. శిక్షణా కాలంలో రోజు వారి బత్యం క్రింద రోజు 500 రూపాయల చొప్పున ఇవ్వలని ఉంది ఇప్పటివరకు అట్టి డబ్బులు కూడా వారి వారి బ్యాంక్ ఖాతాలో జమ కాలేదు ఆధునికత పొందిన పనిముట్లు కూడా ఇప్పటి వరుకు చేతికి రాలేదు అంటే కులవృత్తుల వారిని అవమాన పిలిచి అవమాన పరచడమే

తప్పు మరేమీ కాదని శిక్షణా కోసం ఉర్లల్లో అప్పులు చేసి అదిలాబాద్ జిల్లా కు పోయారు. ప్రభుత్వం బ్యాంక్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తే ఇస్త్రీ షాప్ లు పెట్టుకొని కుటుంబ ఆర్థిక స్థితిని బలపర్చుకోవడానికి ఉ పయోగంగా ఉంటుంది అని భావించి ప్రభుత్వం వారు ఇచ్చే శిక్షణకు వెళ్ళాం కాని ఇలా బ్యాంక్ వారు ఇవ్వరు అని తెలిసి ఉంటే వెళ్ళేవాళ్ళం కాదని మా సమస్యను పత్రిక విలేకరుల దృష్టికి ఒక ప్రకటన రూపంలో తీసుకువచ్చామని వారి గోడును వెళ్లబోసుకున్నారు. వృద్ధు రాళ్ళు వయసు మళ్ళిన వారు కూడా అదిలాబాద్ లోని ట్రైనింగ్ సెంటర్లో ఒక వారం రోజులు నాన ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఏ విధంగా నైతే విశ్వ ఖర్మ పథకాన్ని ప్రవేశపెట్టినారు అదే విధంగా మీకు కుల వృత్తుల వారికి సి బిల్ ఉంటే నే ఆర్థిక సహాయం ఇస్తాం లేకుంటే లేదు అని ప్రకటన చేయండి. అని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. ఎవ్వరి కోసం ఇలాంటి పథలకు ప్రవేశ పెట్టడం కేవలం కుల వృత్తుల వారి బలహీనతను రాజకీయ పరంగా వాడుకోవటమే తప్ప మరొకటి లేదని చెప్పాలి బ్యాంక్ వారు ఇచ్చేవారికి లక్షల్లో, కోట్లల్లో అప్పులు ఇస్తున్నారు. కాని ఒక పెదవానికి ఆదుకోవడానికి ప్రభుత్వాలు ,బ్యాంక్ లు కాని ముందుకు రావడం లేదు చిన్న కులలపైన కుల వృత్తులవారీ పైన ఈ వివక్షత ఎందుకు రాష్ట్రం లో కానీ కేంద్రం.లో కానీ మా జనాభా లెక్క ప్రకారం మా వాటా ఎంత చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉద్యమ బాట పట్టక ముందే. మాకు రావలసిన విశ్వకర్మ పథకం ద్వారా రావాల్సిన ఆర్థిక సహాయం వెంటనే వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చెయ్యాల్ని వారు కోరుతున్నారు.

ఎయిడ్స్ వ్యాధిపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి.

కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి , డిసెంబర్ 2, (ప్రజాజ్యోతి).

ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ ఏయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో హెచ్ఐవి, ఏయిడ్స్ పై అవగాహన పెంపొందించేందుకు జిల్లాలో

ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు నిర్వహించిన ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధిపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల సహాయర్థమై జిల్లాలో నాలుగు ఎయిడ్స్ నిర్ధారణ, కౌన్సిలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల కోసం ఉచిత మందులతో పాటు ఆసరా పెన్షన్ అందించి ఆర్థికంగా ఆదుకుంటుందని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి అధికంగా ప్రబలే అవకాశం ఉన్న ప్రత్యేక వర్గాలను గుర్తించి ఎప్పటికప్పుడు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, బాధితులకు సత్వర చికిత్స అందించాలని తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించేందుకు అవసరమైన మెడికల్ సదుపాయాలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హెచ్ఐవీ వైరస్ వ్యాప్తిని నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. అందరూ ఈ అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని సమాజాన్ని ఆరోగ్యవంతంగా మార్చడంలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ర్యాలీ సందర్భంగా కళాకారులు డప్పు పాటలతో ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్న కళ్యాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్, తహసీల్దార్లు రాజు, సంతోష్, ఆశా కార్యకర్తలు, కళాకారులు, విద్యార్థులు, వైద్యాశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బజార్ హత్నూర్ మండలంలో పెద్దపులి సంచారం

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి డిసెంబర్ 2,

బజార్హత్నూర్ మండల కేంద్రంలో కొలారి గ్రామ సమీపంలో స్మశాన వాటిక పక్కన పత్తి చేనులో పత్తి ఏరడానికి పోయిన మహిళలు పెద్దపులిని చూసి భయంతోపరుగులు తీశారు ఆ సమయంలో ఒక మహిళ కళ్ళు తిరిగి పడిపోయారని తోటి పత్తి కూలీలు అన్నారు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి ఎస్సై అప్పారావు గారికి సమాచారం ఇవ్వడంతో ఎస్సై వచ్చి వివరణ అడగగా పత్తికూలి మహిళలు పెద్దపులిని చూసాము అంటూ మేము భయపడుతూ పరుగులు తీశాము మేము చూస్తుండగానే మోడల్ స్కూల్ వైపు వెళ్ళింది అంటూ పత్తి కూలీలు సమాచారం ఇచ్చారు, సమాచారం తెలుసుకున్న స్థానిక బజార్హత్నూర్ ఎస్సై అప్పారావు ,ప్రజలకు,రైతులకు, పత్తి ఎరడానికి పోవు మహిళలకు మండల ప్రజలకు, పెద్దపులి పలు గ్రామాల్లో, పత్తి చేనులలో సంచరిస్తుందని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు, మరియు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు పెద్దపులి సంచరించుతుందని బజార్హత్నూర్ మండల ప్రజలకు జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరికలు జారీ చేయాలిఅని మండల ప్రజలు కోరుతూ మరియు పెద్దపులిని పట్టుకొని జూ పార్కులో వేయాలని కోరుతున్నారు

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్1 ,(ప్రజాజ్యోతి).

జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ అభిలాష అభినవ్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు

పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా అధికారులంతా శాఖల వారీగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నెల 6న రాష్ట్ర విద్యా కమిషన్ జిల్లాలో పర్యటించనుంది తెలిపారు. సీఎం కప్ నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భావన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి డిసెంబర్ 2

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఏ ఐ టి యు సి కార్యాలయంలో, భవన నిర్మాణ కార్మిక సంఘం నిర్మాణ మహా సభ జరిగింది, ఏ ఐ టి యు సి రాష్ట్ర కార్యదర్శి గాజంగుల రాజు, గంగయ్య హాజరైనారు ప్రతి ఒక కార్మికుడు భవన నిర్మాణ లేబర్ కార్డు తీసుకోవాలి రినివల్ చేయించుకోవాలి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు కార్మికులు వినియోగించుకోవాలి రాబోయే కాలంలో భావన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రతికార్మికుడు వినియో గించుకోవాలని పిలుపు నిచ్చారు భవన నిర్మాణ రంగంలో పనిచేస్తే మహిళా కార్మికులు ముందుకు రావాలని 4.5 తేదీ లలో శిక్షణ తరగతులు నిర్వహించ బడుతుంది మండల కార్యదర్శులు హాజరై విజయవంతం చేయాలని వివరించారు డిసెంబర్ 19.20.21.తేదిలలొ పూరి (ఒరిస్సా) లొ ఆల్ ఇండియా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మీటింగ్ నిర్వహించ బడుతుంది ... నూతనంగా అధ్యక్షుడు కీర్తి రమణ ప్రధాన కార్యదర్శి,%ూ% రవిందర్, కొషాదికారి, పిల్లి రాజన్న ను ఎన్నుకొవఢం జరిగింది, ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల లేబర్లు మేస్త్రీలు పాల్గొన్నారు

ఆశా వర్కర్ల కు పెండింగ్ సర్వే డబ్బులు వెంటనే విడుదల చేయాలి

కర్ని పి హెచ్ సి మెడికల్ అధికారికి వినతి పత్రం
సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 02 (ప్రజా జ్యోతి): గత రెండు సంవత్సరాల నుండి ఆశా వర్కర్లకు లెప్రసీ 2024 పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు వెంటనే

విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత సర్వేల డబ్బులు చెల్లించిన తర్వాతనే డిసెంబర్ 2 నుంచి చేపట్టే లెప్రసీ సర్వేలు ప్రారంభించాలని కోరారు. ఆశలకిచ్చే పరిదోషకమే అరవకోరగా ఉండగా ఆ సర్వే ఈ సర్వే అంటూ సర్వేల పేరుతో ఆశలతో వెట్టిచాకిరి చేయించుకోవడం తగదని అన్నారు. కమిషనర్ కార్యాలయంలో అడిగినచో బడ్జెట్ ముందే పంపామని అన్నారు వివిధ డిమాండ్లతో కర్ని. పి హెచ్ సి సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు యశోద, పి హెచ్ సి అధ్యక్షురాలు అమీనా బేగం సావిత్రమ్మ, శశిరేఖ,సుజాత,రాధిక,గోవిందమ్మ, కే సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
ప్రజావాణి కి 53 దరఖాస్తులు

నాగర్ కర్నూల్ డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు చొరవచూపి దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన

'ప్రజావాణి'లో బాధితుల నుంచి 53 దరఖాస్తులు తీసుకొని దరఖాసుదారుల సమస్యలపై కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి శాఖలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. శాఖల వారిగా ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, దేవ సహాయం, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాలసూపరింటెండెంట్ లు యూసుఫ్ అలీ, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

చిరు సత్కారం..

- ప్రభుత్వ అధ్యాపకురాలుగా గుర్తింపు పొందిన సంధ్యారాణి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 02: అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం యక్తాపురం గ్రామానికి చెందిన ఆదాము కూతురు సంధ్యారాణి. ఎర్రవల్లి శ్రీ

సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ ఈ. పాఠశాల నందుబయాలజీ. అధ్యాపకురాలుగా ఉన్న సంధ్యారాణి గత కొద్ది రోజుల క్రితం వెలువడిన డిఎస్సీ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించినందువలన ప్రభుత్వఅధ్యాపకురాలుగా గుర్తింపు పొందడం గర్వకారణం అని అట్టి విషయాన్ని గుర్తించి పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి మధులిక రెడ్డి. సంధ్యారాణి అధ్యాపకురాలికి మెమొంటో శాలువాతో సన్మానించడం జరిగినది. తోటి అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజావాణికి 20 ఫిర్యాదులు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్02:
నారాయణపేట జిల్లాలో ప్రజావాణి కార్యక్రమ%శీ% ద్వారా వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి సత్వరమే వాటిని పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలమ్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరులతో కలిసి అదనపు కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం నాటి ప్రజావాణికి 20 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ రకాలైన ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ల కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్. డి.ఓ.రాంచందర్,కలెక్టరేట్ ఎ. ఓ.జయసుధ, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎస్.ఎన్.ఎస్ కంపెనీలో చావుకేకలు

-బీహార్ కార్మికుడు మరణం
-మరణాల పట్ల కంపెనీలో ఎన్నో అనుమానలు
-తమకున్న పలుకుబడితో బయటకు పొక్కనివ్వని వైనం
- అసలు ఆకంపెనీలో ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)డిసెంబర్ 02:
అలంపూర్ నియోజకవర్గం ఎర్రవలి మండలం జింకలపాలి గ్రామ పరిధిలో ఉన్నటువంటి ఎస్.ఎన్.ఎస్.కంపెనీ ఒక బూత్ బంగ్లాగా మారింది. ఆ కంపెనీవిషయంలో ఎవరైనా సమాచారం తెలుసుకోవాలలి అని వెలుతే ఎవర్రిని లోపల్లికి రానివ్వడం లేదు అసలు లోపల ఏంజరుగుతుందో ఎవరికీ తెలియదు. ఇష్టానుసారంగా వేవహరిస్తున్న కంపిని ఏజమాన్యం కంపిని నుండి వస్తున్న స్మెలు ద్వారా చుట్టుపక్కల గ్రామ ప్రజలు రోగాల బారిన పడుతున్నారు అని ఎమ్మెల్యే.ఎమ్మెల్సీ కలిసి కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆ కంపెనీపై ఇంతవరకు ఎలాంటీ చర్యలు తీసుకోలేదు. ఆ కంపెనీలో ఏమి జరుగుతుంది అన్న విషయం ఎవరికి కూడా తెలియదు అయితే ఉత్తరాది కార్మికులతో కంపిని యాజమాన్యం వెట్టిచాకిరిచేయించుకుంటున్నారు. వెట్టిచాకిరీ చేయించడమే కాకుండా ప్రమాదాల్లో వారు మరణించినా రహస్యంగా శవాలనుతరలిస్తున్నారు. అయితే

ఆదివారంరోజున రాత్రి బీహార్ రాష్ట్రానికి చెందిన ఒక కార్మికుడు కంపెనీలోఅనుమానస్పదంగా మరణించాడు. మరణించిన వ్యక్తి వివరాలను అడగడానికి రిపోర్టర్లుపోతే లోపలికి అనుమతి ఇవ్వని కంపెనీ యాజమాన్యం. చట్టానికి విరుద్ధంగా పోలీసులకు కూడా సమాచారం ఇవ్వకుండా కార్మికుడి శవాన్ని స్వరాష్ట్రానికి పంపించారు. అసహజ మరణం ఎదైనా పోలీసులకు తెలియజేయాలి,పోస్టుమార్టం నిర్వహించాలి. నిబందనలు ఏవీ పాటించకుండా కార్మికుడి శవాన్ని ఎవరికీ కనిపించనివ్వకుండా మన రాష్ట్రాన్ని దాటించారు. మానవ విలువలకు తిలోదకాలు ఇచ్చి రసాయనాలు వెదజల్లి పరోక్షంగా జనాల చావుకు,కంపెనీలో కార్మికుల చావుకు కారణవ వుతున్న కంపెనీపై చర్యలు తీసుకోవాలి.
రాక్షసంగా వ్యవహరిస్తున్న కంపెనీ యాజమాన్యంను తక్షణమే అరెస్టుచేయాలి అని చుట్టుపక్కల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తికి అడ్డుకట్ట వేయాలి

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ నవంబర్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
అవగాహనతోనే ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని నియంత్రించవచ్చునని

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.
ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో అవగాహన ర్యాలీలో ఎయిడ్స్ నియంత్రణపై ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం తో కలిపి కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఎయిడ్స్ నియంత్రణపై డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు భరోసా నివ్వడం ద్వారా వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపవచ్చన్నారు. ఇందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు. ఎయిడ్స్తో ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని నిరోధించగలమన్నారు. ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉంటూ వ్యాధిని ఎండి కట్ట వేయాలని, ప్రతి ఒక్కరికి

అవగాహన కలిగించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వెంకట దాస్, వైద్యులు, ఏఎన్ఎంలు, విద్యార్థులు డిఎంహెచ్వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదల మెరుగైన వైద్యానికి భరోసా

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):
సీఎం సహాయ నిధి పేదల మెరుగైన వైద్యానికి భరోసా కల్పిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సీఎం సహాయనిధి ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 14మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం హైదరాబాద్ నగరంలోని తన నివాసంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి ద్వారా పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమ అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ పసుపుల జంగయ్య,మాజీ సర్పంచ్లు కొండల్ రెడ్డి,జిల్లెల్ల రాములు, జగన్ గౌడ్, నాయకులు వెంకట్ రెడ్డి,రామకృష్ణ,లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వర క్షేత్రం లో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి స్వాగతం పలికిన ఈవో

నాగర్ కర్నూల్ డిసెంబర్ 2(ప్రజా జ్యోతి ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలో వెలిసిన ఉత్తర ద్వారకంగా భాసిల్లుతున్న శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో సోమవారం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి దంపతుల వివాహ మహోత్సవ సందర్భంగా ఆలయంలో సందర్శించి ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో అర్చకులు

ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ చైర్మన్ బి మాధవరెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగర్కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఉ మామహేశ్వర ఆలయానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతకు ముందు ఆలయంలో వృద్ధులకు వివాహ మహోత్సవం సందర్భంగా రాజేష్ రెడ్డి దంపతులు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి మాధవరెడ్డి ఈవో శ్రీనివాసరావు మాజీ ఎంపీపీ లోక్యానాయక్ ఉమామహేశ్వర క్షేత్రం ఆలయ కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల హాస్టల్ ను సందర్శించిన ఎమ్మెల్యే

-విద్యార్థులకు రుచికరమైన ఆహారం పెట్టాలి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 02: అలంపూర్ నియోజకవర్గం అలంపూర్ ఛేవరస్తాలో బి సి. గురుకుల హాస్టల్ ను తనిఖీ చేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు ఆర్.కిషోర్ సింగిల్ విండో అధ్యక్షుడు

గజేందర్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం అలంపూర్ చౌరస్తాలోని బీసీ గురుకుల బాలుర స్కూల్ ని సందర్శించి సమస్యలను తెలుసుకోవడం జరిగినది. అక్కడున్నటువంటి విద్యార్థులను భోజనం రుచికరంగా పెడుతున్నారా. మెనూ ప్రకారంగానే పెడుతున్నారా. విద్యాబోధన మంచిగా చెబుతున్నారా లేదా అని ఎమ్మెల్యే విజయుడు విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. పిల్లలు రూమ్ లు పరిసలించడం మరియు అక్కడున్నటువంటి ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ,విద్యార్థులకు రుచికరమైన ఆహారం పెట్టాలి విద్యార్థులకు ఏమాత్రం కూడా ఇబ్బందులు కలగకుండా అనారోగ్యాలకు గురి కాకుండా చూసుకోవాలని ప్రిన్సిపాల్ కు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వెంకట రాములు,శ్రీను బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బైకు దొంగల నిందితులు అరెస్ట్

-గద్వాల్ పోలీస్ కష్టడిలో ఆరుగురు నిందితులు
-35 బైకులు స్వాదినం వాటి విలువ అందాజా 30 లక్షలు
- స్నేహితుల ద్వారా ముఠాగా మారిన బైక్ దొంగలు
-రాత్రి సమయాల్లో కాలనీలలో ఇండ్ల ముందు నిలిపిన బైక్ లను దొంగతనం

గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 02:
జోగులాంబ గద్వాల్ జిల్లా లో గద్వాల్ పోలీసులు ఛేదించి 6 గురు నిందితులను ఉదయం 05:00 గంటల సమయంలో అరెస్టు,వారి నుండి దొంగలించిన 35 బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలు తేదీ 28.11.2024 నాడు జి.రేణుక ఆర్ /ఓ హరిజనవాడ,రాంనగర్ గద్వాల టౌన్ అను మహిళా గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడం ఏమనగా తేదీ 13.11.2024 నాడు రాత్రి సమయంలో తమ ఇంటి ముందు పార్కింగ్ చేసిన యమహా ఫాసినో స్కూటీ ని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని ఇట్టి బైక్ యొక్క విలువ అందాజా 40 వేల రూపాయలు ఉంటుందని. కావున తమ బైకు దొంగలించిన వ్యక్తులపై చట్టరీత చర్య తీసుకోవాలని గద్వాల టౌన్ ఎస్ఐ కి ఫిర్యాదు ఇవ్వగా గద్వాల టౌన్ ఎస్ఐ సీఆర్.నే 301/2024 యు /ఎస్ 303(2)బి.యన్.ఎస్ గా కేసు నమోదు చేయడం జరిగింది.

1.ముద్దాయిల వివరాలు
1.గాంధీ చిన్న ,ఆర్ /ఓ చింతల పేట,గద్వాల్
2.నాగరాజు ఆర్ /ఓ చింతల పేట,గద్వాల్. వంశీ (అబ్బుండింగ్) ఆర్/ఓ సెకండ్ రైల్వే గేట్. గద్వాల్
4.రఫీ ఆర్ /ఓ నల్లకుంట. గద్వాల్
5.నవీన్ ఆర్ /ఓ దంతనూర్,మధనాపురం మండలం,వనపర్తి జిల్లా
6.వహీద్ ఆర్ /ఓ కొత్తకోట,వనపర్తి జిల్లా
7.ఆదర్శ్ కొత్తకోట, వనపర్తి జిల్లా

8.రాధాకృష్ణ అబ్బుండింగ్.మధనాపురం మండలం,వనపర్తి జిల్లా 2.గతంలో నమోదు అయిన కేసుల వివరాలు.
గద్వాల్ టౌన్ లో గతంలో నమోదు ఐన 7 బైక్ దొంగతనం కేసులలో నిదితులుగా గుర్తించడం జరిగింది. 3.నేరము చేసిన విధానముపరిచయం ద్వారా స్నేహితులు అయి ఒక ముఠాగా ఏర్పడి రాత్రి సమయాల్లో కాలనీలలో ఇండ్ల ముందు నిలిపిన బైక్ లను దొంగతనం చేసి తీసుకెళ్లే తక్కువ ధరకు అమ్ముకొని అట్టి డబ్బులతో జల్సాలు చెయ్యడం వీరి పని, వీరిలో కొందరు బైక్ లు దొంగతనం చేయగా మిగిలిన వారు వాటిని కలెక్ట్ చేసుకొని అమ్మి వచ్చిన డబ్బులు పంచుకోవడం వీరిపని, అదే విదంగా గద్వాల్ ఫిర్యాది బైక్ సంబందించి ఏ1:గాంధీ చిన్న మరియు ఏ 2:నాగరాజు ఏ 3: వంశీ ఏ 4:రఫీ ఇట్టి నలుగురు రెండు బైకులపై అర్ధరాత్రి వేళ కాలనీలలో రెక్కీ చేస్తూ హరిజనవాడ రామ్ నగర్ లోని జి.రేణుక ఇంటి ముందర ఉన్న యమహా ఫాసినో స్కూటీని మాస్టర్ కి తో అన్ లాక్ చేసి స్కూటీని దొంగలించి అట్టి స్కూటీని ఏ 5: నవీన్ కు 20వేల రూపాయలకు అమ్మే సారు. 4.స్వాదిన పరచుకున్న వస్తువులు స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు
1.35 బైకులు(రాయల్ ఇన్ఫీల్డ్ -3,హెచ్ యఫ్ డిలాక్స్ 4,ఆపాచ్చి -1,యాక్టీవ్ %ఉ% ఆదర్శ్ స్కూట్టి -6, ప్లేష్ ఎ ఆర్ -5,గ్లా మౌరు -2,ప్యాషన్ ప్రో %ఉ% ప్యాషన్ ప్లేష్ -3, ఎ మహా -2,హెూండా షైన్ %ఉ% హెూండా లైవో -5, హీరో స్పెండర్ -2, యూనికోన్ -2)వాటి విలువ అందాజా 30 లక్షల రూపాయలు.
5.నేరము ను చేదించిన విధానము
టి.శ్రీనివాసరావు, ఐపిఎస్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జోగుళాంబ గద్వాల జిల్లా వారి ఆదేశాల మేరకు, జిల్లా అదనపు ఎస్పీ కె.గుణ శేఖర్ సూచనల తో కె. సత్యనారాయణ డీఎస్పీ, టీ.శ్రీను సీఐ గద్వాల స్వీయ పర్యవేక్షణలో ఎస్ ఐ.కళ్యాణ్ రావు గద్వాల టౌన్ ఎస్ఐ ఆధ్వర్యంలో ప్రత్యేక టీం ఏర్పాటు చేసి తేదీ 02.12.2024 నాడు ఉదయం 05:00గంటల సమయంలో గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి బైక్ పై అనుమానస్పదంగా రావడం గమనించి అట్టి బైక్ పై వస్తున్న వ్యక్తిని ఆపి వాహనం యొక్క పత్రాలు చూపించమని అడగగా అతను తన దొంగతనం చేసిన ఒప్పుకొని ఇతర నేరాలు కూడా ఒప్పుకోలు చేసినాడు

మరియు అతనితోపాటు ఇంకో ముగ్గురు వ్యక్తులు (ఏ 2,ఏ3,ఏ 4) కలిసి బైక్ దొంగతనాలు చేసిన తర్వాత వాటిని (ఏ 5,ఏ 6,ఏ 7,ఏ 8) వారికి అమ్మేవారని చెప్పి వీళ్ళు చేసిన ఇతర దొంగతనాలు వివరాలు చెబుతూ దొంగతనం చేసిన బైక్లను చూపించడం జరిగింది. ఈ కేసుకు సంబందించి ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు, వారిని కూడా త్వరలో పట్టుకొని పూర్తిగా దర్యాప్తు చెయ్యడం జరుగుతుంది. ఇట్టి వ్యక్తుల నుండి 35 బైకులను రికవరీ చేయడం జరిగింది, వీటి విలువ అందాజా 30 లక్షల రూపాయలు. ఈ కేసును ఛేదించడం లో ప్రతిభ చూపిన టౌన్ ఎస్సై కల్యాణ్ రావ్,సిబ్బంది చంద్రయ్య పి సి -3221, ఇస్మాయిల్ పి సి -3220, లను క్యాష్ రివార్డ్ తో జిల్లా ఎస్ పి.ప్రత్యేకంగా అభినందించారు.

యాదవ హక్కుల పోరాట సమితి మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి , డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి) : యాదవ హక్కుల పోరాట సమితి మండల మండల ప్రధాన కార్యదర్శిగా జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం మీదికొండ గ్రామానికి చెందిన కాసాని శ్రీకాంత్ యాదవ్ ను జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్ ప్రకటించారు. ఈ మేరకు సోమవారం నియామక పత్రాన్ని కాసాని శ్రీకాంత్ కు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంద రాజేందర్ యాదవ్ (రాజు), మంచాల బిక్షపతి యాదవ్, ఉన్నారు. ఈ సందర్భంగా ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండేళ్ల పాటు యాదవ సంఘం సభ్యులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

అవగాహనతో హెచ్ఐవిని నివారించొచ్చు

*** ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమూల శ్రీనివాసరావు**

వరంగల్సిటీ, డిసెంబర్ 2(ప్రజాజ్యోతి): నగరంలోని ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమూల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హెచ్ఐవి /ఎయిడ్స్ పై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. హెచ్ఐవి మహమ్మారి ప్రస్తుతం మళ్లీ విజృంభిస్తున్నదని దీనిని అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని, ముఖ్యంగా ఎన్జీవోస్, ఎన్ఎస్ఎస్ వారు సామాజిక బాధ్యతగా స్వీకరించి యువత దీని బారిన పడకుండా కాపాడాలని శ్రీనివాస రావు కోరారు. గత 20 సంవత్సరాలుగా హెచ్ఐవి/ ఎయిడ్స్ మరియు రక్తదానాలపై చైతన్య ర్యాలీ లు, లఘు నాటికలు, సెమినార్స్ మొదలగు హెచ్ఐవి నిర్మూలనలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినందున హన్మకొండ జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ డా. అప్పన్న కోడిమూల శ్రీనివాస రావును ప్రశంసాపత్రంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్ ఫయాజ్, శివరాజ్, కె సాకేత్, దేవిశ్రీ ప్రసాద్ మరియు సాయి హర్షిత్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ పరమార్శ

టేకుమట్లడిసెంబర్02 ప్రజాజ్యోతిన్యూస్ మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందినకాంగ్రెస్ బ్లాక్ ప్రధానకార్యదర్శిబొల్లికొండరాజయ్య గౌడ్ చిన్నకుమారుడుఆకాష్ ప్రథమవర్ధంతిసోమవారంజరుగగాటేకుమట్ల కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడుకోటగిరిసతీష్ గౌడ్,హాజరైఆకాష్ చిత్రపటానికినివాళ్ళుఅర్పించిసంతాపంవ్యక్తంచేసి. వారికుటుంబాన్నిపరామర్శించారు. ఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీజిల్లాప్రధానకార్యదర్శి వైనాలరవీందర్,యూత్ కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షుడుబండ శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ మండలప్రధానకార్యదర్శిబండిరవీందర్ గౌడ్,పొన్నం సాంబయ్య,కోశాధికారిశ్రాలకిరణ్,బ్లాక్ కాంగ్రెస్ఉపాధ్యక్షుడు నాంపల్లివీరేశం,ఓబీసీ నియోజకవర్గఇన్చార్జి ఓరంగంటిశంకర్ గౌడ్.జిల్లాసీనియర్ నాయకులు,దొంతుల శ్రీనివాస్,కొయ్యల చిరంజీవి,టేకుమట్ల టౌన్ ప్రెసిడెంట్ పేరుమండ్లక్రాంతి గౌడ్,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలయశ్వంత్.గుర్రపురాంబాబు,వ్యాసనవేనిసతీష్ రావు,దాసరి కుమార్,బూడిదసరోత్తం,బాలు,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సి.సి రోడ్ నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

*** కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి**

రాయపర్తి ,డిసెంబర్ 2, ప్రజా జ్యోతి. స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ,ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని గణేష్ కుంట తండాలో పర్యటించి ఎస్డిఎఫ్ గ్రాంట్ నిధులతో చేపట్టిన సి.సి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నరు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతలో రాజి పడకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించీ,సకాలంలో పూర్తి చేయాలి అని,ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదడానికి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంల గ్రామ పార్టీ అధ్యక్షులు మునవత్ శ్రీను ,పాలకుర్తి సోమనాథ ఆలయ డైరక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి,మునవత్ రవి, మండల యూత్ నాయకులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, పీరాని ప్రవీణ్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

గణిత ప్రతిభ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు

ప్రజా జ్యోతి / నర్సంపేట జడ్.పి.హెచ్.ఎస్ మోడల్ నర్సంపేట లో తెలంగాణ మ్యాస్ ఫోరం నర్సంపేట మండల శాఖ వారి ఆధ్వర్యంలో మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ మరియు రెసిడెంట్షియల్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మండల స్థాయిలోగణిత ప్రతిభ పరీక్ష పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో జిల్లా పరిషత్ మరియు ప్రభుత్వ పాఠశాల విభాగంలో ఎన్ సహర్ష జడ్పిహెచ్ఎస్ బాయ్స్ నర్సంపేటకు ప్రథమ బహుమతి, సిహెచ్ శ్రావణి జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ నర్సంపేట ద్వితీయ బహుమతి , జె వర్షిత జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ నర్సంపేట వారికి తృతీయ బహుమతి ,ఏం మణిచందన జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ నర్సంపేట వారికి కన్సోలేషన్, మరియు రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో కే అఖిల టీజీ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ గర్ల్స్ నర్సంపేట వారికి ప్రథమ బహుమతి, ఏం రాంచరణ్ తేజ్ టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ నర్సంపేట ద్వితీయ బహుమతి, కే మేఘుం టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నర్సంపేట, గారికి తృతీయ బహుమతి జె జోస్టన్ టి జి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నర్సంపేట గారికి కన్సోలేషన్, బహుమతులు రావడం జరిగింది. వీరి అందరికీ తెలంగాణ మ్యాస్ ఫోరం పక్షాన ప్రశంసా పత్రాన్ని మరియు బహుమతులను జడ్.పి.హెచ్.ఎస్ మోడల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం శాంత కుమారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగే గణిత ప్రతిభ పరీక్షల్లో నర్సంపేట మండలం తరపున బహుమతులు పొందాలని ఆశీర్వదించారు ఇట్టి కార్యక్రమంలో టిఎమ్ఎఫ్ నర్సంపేట మండల అధ్యక్షుడు ఎస్ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలపిల్లలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు ఉన్నారని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో నర్సంపేట టిఎంఎఫ్ మండల అధ్యక్షులు పాత శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన నర్సంపేట మండల గణిత ప్రతిభ పోటీలకు సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శాంత కుమార్ గారికి అదేవిధంగా మండలంలో ఉన్న ప్రధానోపాధ్యాయులు అందరికీ మరియు మా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందానికి అందరికీ కూడా పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో కోశాధికారి రాజేష్ మహిళా కార్యదర్శి సుధావాణి టీఎంఎఫ్ నర్సంపేట మండల బాధ్యులు, సభ్యులు మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

రాజయ్య ఖబడ్దార్.. కడియం ఈ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత

*** మండల అధ్యక్షుడు జాలుకుంట్ల శిలీష్ రెడ్డి**



స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి) బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నటువంటి తాటికొండ రాజయ్య కోలాటాలకు, అవినీతి, కమిషన్లకు పరిమితమైనది నువ్వు. నేడు నిన్ను చీకొట్టినా సిగ్గులేకుండా ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శించడం హాస్యాస్పదని తాటికొండ రాజయ్య పై కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత పది సంవత్సరాలలో నియోజకవర్గంలో రాజయ్య చేసిన అభివృద్ధి ఏమి లేదని, కేవలం 10 నెలల్లోనే సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి నియోజకవర్గం అభివృద్ధి కొరకు 400 కోట్ల నిదులు మంజూరు చేయించిన గొప్పదనం ఎమ్మెల్యే కడియం శ్రీహరిదని అన్నారు . నియోజకవర్గ పరిధిలోఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటి గ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్, వెజ్ నాన్ వెజ్ మార్కెట్, ప్రభుత్వ డిగ్రీ కాలేజి,100 పడకల ఆసుపత్రి నిర్మాణం మొదలగు అభివృద్ధి పనులకు జీవో, ప్రొసీడింగ్స్ తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరిది . దానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే విలేఖరులకు అందజేశారు.త్వరలో టెండర్లు పిలిచి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ నెల కాకపోతే వచ్చే నెల సీఎం అపాయింట్మెంట్ దొరికిన వెంటనే అన్ని పనులకు శంఖుస్థాపనలు చేయించడం జరుగుతుందన్నారు. తాటికొండ రాజయ్య తొందరపడకు ఊరికే ఎగిరెగిరి పడుతున్నావు ఈ నియో జకవర్గ అభివృద్ధికి ఎవరు కృషి చేస్తున్నారో త్వరలో తెలుస్తుందన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి..

వరంగల్ తూర్పు డిసెంబర్ 02 ప్రజాజ్యోతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,డిఆర్ఓ విజయలక్ష్మి ,వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి గార్లు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడమైనది. ఇప్పటి వరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులు 10,011 కాగా 9,347 దరఖాస్తులను పరిష్కరించడమైనదని, ఈ రోజు జరిగిన ప్రజావాణి దరఖాస్తులో కలిపి 772 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారు ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో 108 దరఖాస్తులు వచ్చాయని ఎక్కువగా భూ సంబంధిత సమస్యల పై 53 దరఖాస్తులు రాగా, జిల్లా కలెక్టరేట్ సూపర్డెంట్ 6, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ 5, పోలీస్ శాఖ 2, జిల్లా విద్యాశాఖ 4, జిల్లా, వ్యవసాయశాఖ 1, జిడబ్ల్యూసి 8, రీజనల్ కోఆర్డినేటర్స్ 1, జిల్లా ఉపాధి శాఖ 2, డిస్ట్రిక్ సివిల్ సప్లై 3, డిఆర్డిఓ 17, లీడ్ బ్యాంకు మేనేజర్ 2, జిల్లా పంచాయతీ శాఖ 2, బీసీ సంక్షేమ శాఖ 1, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ 1 దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబంధిత జిల్లా అధికారులు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నిరంతరం ప్రజా సేవకుడిగా పనిచేస్తా

-ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుంది

-తరుగు పేరుతో ఎక్కువ తూకం వేసి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు

-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మొగుళ్ళపల్లి డిసెంబర్ 2 ప్రజాజ్యోతి: భూపాలపల్లి శాసన సభ్యులుగా గెలిపించుకున్న ప్రజల కోసం తాను నిరంతరం సేవకుడిగా పని చేస్తానని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయోత్సవ సభకు విచ్చేసిన ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో పని చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి మొదటి ప్రాధాన్యతగా ఇల్లు ఇస్తామని తెలిపారు. తాము ప్రజలు గెలిపించుకున్న ప్రజా సేవకులమని, నియోజకవర్గ ప్రజల కష్టాలను తీర్చేందుకు 18 గంటల పాటు పని చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పలువురికి ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే రంగాపురం, ముల్కలపల్లి, పర్లపల్లి, పెద్ద కోమటిపల్లి, కొర్కిశాల, ఆకినపల్లి, మొట్లపల్లి, మెట్టుపల్లి, పెడిసిల్ల, మేదరమెట్ల గ్రామాలల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు.

-తరుగు పేరుతో ఎక్కువ తూకం వేసి రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు

వరి కొనుగోలు కేంద్రాలలో తరుగు పేరుతో ఎక్కువ తూకం వేసి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అక్కడ పలువురు రైతులు ఎక్కువ తూకం వేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఎమ్మెల్యే జిల్లా అడిషనల్ కలెక్టర్, సివిల్ సప్లై డిఎం, డీఎస్ఓ లకు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో బస్తాకు 40.650 కేజీలు మాత్రమే తూకం వేయాలని, 42, 43 కేజీలు తూకం వేసి రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లుల యజమానులపై చర్యలు తీసుకుని, అట్టి మిల్లులను సీజ్ చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లోనే రశీదులు ఇవ్వాలని, ధాన్యాన్ని మిల్లులకు తరలించిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులను జమ చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాలు కొనుగోలు చేసిన ధాన్యం రశీదుల ప్రకారం డబ్బులు చెల్లించాలని, తరుగు పేరుతో మిల్లర్లు కోత విధిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కటంగూరి రామ్ నర్సింహారెడ్డి, చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, అప్పం కిషన్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోలినేని లింగారావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కోమురోజు శ్రీనివాస్,ఎర్రబెల్లి పున్నంచందర్ రావు, పిడిసిల్ల మాజీ ఎంపీటీసీ దండ వెంకటేశ్వర్ రెడ్డి, అప్పం కిషన్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము,టౌన్ అధ్యక్షుడు క్యాతరాజు రమేష్,యార రవికుమార్, మండ రవీందర్ గౌడ్, కేతిపెల్లి తిరుపతిరెడ్డి, బక్కిరెడ్డి, ఏలేటి శివారెడ్డి, పడిదల ప్రకాష్ రావు, మల్సాని రాజేశ్వర్ రావు,గాజుల మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలచైతన్యంతోనే రాజ్యాధికారం

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్2. బీసీ ల చైతన్యంతోనే రాజ్యాధికారం సిద్ధిస్తుందని దానికి ఓటు అనే వజ్రాయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలనిబీసీ మేధావులఫోరమ్చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టీ చిరంజీవులు అన్నారు. ఆదివారం రోజున బీసీలు-రాజ్యాధికారం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. బీసీ సంఘం నాయకుడుడా. దాసరి కిరణ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిదిగాచిరంజీవులు హాజరై మాట్లాడారు. బీసీ మేధావులఫోరమ్ఉద్దేశ్యం బీసీలను గ్రామస్థాయిలో చైతన్యపరచడమేనని స్పష్టం చేశారు. బీసీలలో 134 కులాలను జాగృతం చేసి ఐక్యంగా,ఉండేలాప్రణాళికబద్ధంగా ముందుకు వెళతామనిఅన్నారు. అలాగే బీసీ సమస్య లనుమాట్లాడడానికి చట్టసభల్లో ఎక్కువ మంది ఉండాలనిఅన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 119 అసెంబ్లీ సీట్లలోకేవలం 19 మంది మాత్రమే ఉన్నారని, కేంద్రంలో 65 మంది ఐఏఎస్ లు ప్రధానమంత్రి కార్యాలయంలో ఉండగా ముగ్గురే బీసీలుఉండడందారుణమని అన్నారు. అందుకే దేశంలో రాష్ట్రంలో కులగణన చేయాలని డిమాండ్ చేశామన్నారు. ఇది విజయవంతమైతేబీసీలకు 42 శాతం సీట్లు పెరుగుతాయని, జనాభాలో 4 శాతమున్న అగ్ర వర్ణాలు 10శాతంరిజర్వేషన్లుపొందితే, 42 శాతమున్న బీసీ లకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. రాజకీయాల్లో సైతం స్వాతంత్యంవచ్చిన నాటి నుండి అన్యాయమే జరుగుతుందనిఅన్నారు, అందుకే బీసీలుచైతన్యం కావడమే కాకుండా ఐక్యంగా ఉండేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.అనంతరం టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ మాట్లాడుతూ నిస్వార్థపునాయకత్వంలోనే రాజ్యాధికారం సిద్ధిస్తుందని అన్నారు. అందుకునిర్మాణాత్మకంగా ముందుకు వెళ్లాలని సూచించారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం పట్ల బాధ్యతగా మెలగాలనిఅన్నారు.

ఈ సమావేశంలో వివిధ సంఘాలనాయకులు పైడిపల్లి రమేష్, జోగబుచ్చన్న, సుజాత, శేఖర్ నాని, గోవర్ధన్ మరియు పలువురు తాజా మరియు మాజీ సర్పంచులు, ఎంపీటీ సీలు, జడ్పీటీసీలు, కార్పొరేటర్లు,వివిధ కుల సంఘాల జిల్లా, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టీఆర్పీఎస్) రాష్ట్ర అధికార ప్రతినిధిగా కందగట్ల నరహరి

సంగెం,(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం రాష్ట్ర అధికార ప్రతిని ధిగా వరంగల్ జిల్లా సంగెం మండల కేం ద్రానికి చెందిన కంద గట్ల నరహరిని నియ మిస్తూ రాష్ట్ర అధ్య క్షు లు వల్లకాటి రాజు కుమార్ సోమవారం రోజున ఉత్తర్వులు జారి చేశారు.ఈ సంద ర్భంగా నూతన అధికార ప్రతినిధి కంద గట్ల నరహరి మాట్లాడుతూ...పద్మశాలీల అభ్యున్నతికి పాటుప డుతానని,పద్మశాలీల అభివృద్ధి కోసం,పద్మశాలీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.తన నియమానికి సహకరించిన అఖిల భారత పద్మశాలీ సంఘం మాజీ అధ్య క్షులు ఈగ మల్లేశం, తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం వరం గల్ జిల్లా కన్వీనర్ బల్నే శరత్ బాబు గార్లకు ప్రత్యేక ధన్యవా దములు తెలిపారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి గణితం టాలెంట్ టెస్ట్

రాయపర్తి, డిసెంబర్ 2, ప్రజా జ్యోతి. తెలంగాణ గణితం ఫోరం రాష్ట్ర జిల్లా శాఖ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాయపర్తి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు గుగులోత్ సునీత ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతి జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా మండల స్థాయి గణితం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల గణితం ఫోరం అధ్యక్షులు వి.బి.ఎన్. చార్యులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యజీవితంలో గణితం ప్రాముఖ్యత గురించి,శ్రీనివాస్ రామానుజన్ జీవిత చరిత్ర గురించి విశధికరించి ,అతనిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో టి.ఎం.ఎఫ్ కార్యదర్శి బాబురావు,కోశాధికారి పి .శ్రవణ్ కుమార్ ,వీరభద్ర శర్మ,రవీందర్ ,సంధ్య మండల గణిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం టాలెంట్ టెస్ట్ లో విజేతలకు ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు.విజేతల వివరాలు ఇంగ్లీష్ మీడియం విభాగం లో ప్రథమ బహుమతి జి .సాయి వర్ధన్, జెడ్. పి .ఎస్. ఎస్ కొండూరు, ద్వితీయ బహుమతి రాజేందర్ కొత్తూరు జెడ్పి.ఎస్.ఎస్, తృతీయ బహుమతి ఐశ్వర్య కొత్తూరు జెడ్పి.ఎస్.ఎస్, తెలుగు మీడియంలో ప్రథమ బహుమతి వినయ్ జెడ్ .పి ఎస్. ఎస్. కొలవ్ పల్లి, ద్వితీయ బహుమతి రామ్ చరణ్ కోలన్ పల్లి, తృతీయ బహుమతి మహాలక్ష్మి కొండూరు జెడ్. పి .ఎస్ .ఎస్ విద్యార్థులు సాధించారు. రేపటి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు రిషిత, జీ వైష్ణవి ,కే వైష్ణవి లు అందుకున్నారు. సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ధాన్యం కొనుగోలు సెంటర్ లో దళారుల,మధ్యవర్తుల దందాను అరికట్టండి

- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ

మరిపెడ,డిసెంబర్02(ప్రజాజ్యోతి) ఖరీఫ్ సీజన్ వరి పంట కోతకు వచ్చిన పంటను దళారుల నుండి కాపాడి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి బోనస్ ప్రకటించి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్నిఏర్పాటు చేసింది. మరిపెడ మండలం నీలుకుర్తి కొనుగోలు కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సమితి ఎంప్లాయ్ కాకుండా గ్రామంలో దళారిని అక్కడ నిర్వహణ బాధ్యత అప్పగించారు అట్టి దళారి దీనిని ఆసరాగా చేసుకొని అమాయకమైన రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ కింటాకు6నుండి 7 కేజీలు తరుగుతీస్తూ రైతులను నిరంతరం కేంద్రం చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడు బాలకృష్ణ అన్నారు.అదేవిధంగా వ్యాపారులను దళారులను కొనుగోలు చేసిన ధాన్యాన్ని ప్యాక్స్ సెంటర్లో తెప్పించుకొని వాటిని బినామీల రైతుల పేరు మీద నమోదు చేస్తూ మద్దతు ధర పొందుతూ బోనస్ పొందుతూ వ్యాపారులకి దళారులకు తన చేతివాటా తీసుకొని సహకారం అందిస్తున్నాడు అదేవిధంగా ముందస్తుగా ఎటువంటి టోకెన్స్ లేకుండా ట్రాక్ సీట్ లేకుండా లైవ్ లొకేషన్ లేకుండా లారీలను లోడ్ చేస్తున్నాడు ఇట్టి దళారిని ఫ్యాక్స్ నిర్వహణ బాధ్యతల నుంచి తొలగించి ఫ్యాక్స్ ఎంప్లాయ్ బాధ్యతలు తీసుకొని రైతులకు మేలు చేయాలని దళారులకు వ్యాపారులకి ప్రమేయం లేకుండా రైతులకి మేలు చేయాలని కోరుకుంటున్నాము లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో రైతులకు మేలు జరిగే వరకు నిరంతరం పోరాటాన్ని ముందుకు తీసుకుపోతామని రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యుడు ముక్కోటి సాయి, చరణ్,రైతులు బాల, శీను,మారగాని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో నవీన్‌కు మొదటి బహుమతి

మరిపెడడిసెంబర్02(ప్రజాజ్యోతి) ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా స్థాయిలో పునరుద్ధరింపదగిన ఇంధన వనరులు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో జెడ్ పిఎస్ఎస్ వీరారం పాఠశాలకు చెందిన నవీన్ కు జిల్లా స్థాయిలో తెలుగు మీడియం లోప్రథమస్థానంసాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ నిర్మల తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థి నవీన్ ను గైడ్ టీచర్ రవి ని ఉపాధ్యాయులుఅభినందించారు.విద్యార్థి

ఫిర్యాదుదారులను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దు

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ఫిర్యాదుదారులను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆమె ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ అనవసరంగా కాలయాపన

చేయకుండా ఫిర్యాదుదారులను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా ఫిర్యాదులు పరిష్కరించాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె పునరుద్ధరించారు.

కాగా ఈ సోమవారం 66 మంది పిర్యాదుదారులు వారి ఫిర్యాదును సమర్పించారు.ఎప్పటిలాగే ఈ సోమవారం సైతం వ్యక్తిగత ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. అందులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు, భూములకు సంబంధించిన అంశాలు, తదితర ఫిర్యాదులు ఉన్నాయి.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ అమరెందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

ఓరుగంటి సత్యనారాయణకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కిశోర్ కుమార్

తుంగతుర్తి,డిసెంబర్ 2,(ప్రజా జ్యోతి):
తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఓరుగంటి సత్యనారాయణ పార్థివ దేహానికి సోమవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్

కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, సంకేపల్లి రఘునందన్ రెడ్డి, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, అంబయ్య గౌడ్, కొమ్మినేని సతీష్, తునికి సాయిలు, దొంగరి శ్రీను, చెరుకు పరమేశ్, దాసు, ఉప్పుల నాగమల్లు, గోపగాని శ్రీను, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో నిబద్ధతగల నేత యాతాకుల వేదనాయకం

యాతాకుల యాదనాయకం సేవలు మరువలేనివి... మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి:

నడిగూడెం, డిసెంబర్2 ,ప్రజా జ్యోతి:
చాకిరాల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాతాకుల వేద నాయకం కాంగ్రెస్ పార్టీకి మరియు గ్రామానికి విశేష సేవలు అందించాడని పార్టీలో నీతి, నిజాయితీ, నిబద్ధతతో కూడిన సేవకునిగా పనిచేసి, సర్పంచ్ గా ఉన్న కాలంలో అనేక అభివృద్ధి పనులైన ఇంటింటికి నల్ల సదుపాయం, గ్రామానికి బస్సు సౌకర్యం,

కొత్త సాకిరాల గ్రామానికి ప్రాథమిక పాఠశాల ,ఇల్లు లేని నిరుపేదలకు నూతల గృహాల మంజూరి లాంటి అనేక శాశ్వత కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలను పొందాడన్నారు, ఈ సందర్భంగా తన సతీమణి కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి గారితో కలిసి నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారు యాతాకుల వేదనాయకం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు టి పి సి సి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మరియు అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు ,మాజీ జడ్పీటీసీలు , వివిధ హోదాలో ఉన్న ప్రస్తుత మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక

హాలియా,డిసెంబర్2(ప్రజా జ్యోతి) : ప్రజా విజయోత్సవాల సందర్భంగా గత నెల 30వ తేదీన జిల్లా కేంద్రం డైట్ కళాశాలలో నిర్వహించిన పాఠశాలల స్థాయి జిల్లా వ్యాసరచన పోటీల్లో హాలియా లోని ఆకాంక్ష పాఠశాల విద్యార్థి మహమ్మద్ ఇలియాస్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జిల్లా వ్యాసరచన పోటీల్లో జిల్లా నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులు పోటీ పడగా జిల్లా మొత్తంలో ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.ఇందులో భాగంగా ఆకాంక్ష స్కూల్ విద్యార్థి మహమ్మద్ ఇలియాస్ ఎంపికైనట్లు జిల్లా ఉన్నతాధికారులు ప్రకటించారు.ఇదిలా ఉండగా మండల స్థాయిలో ఇలియాస్ మొదటి స్థానం సంపాదించారు. ఈనెల మూడవ తేదీన హైదరాబాద్ లోని ఎస్సీఈఆర్టీ క్యాంపస్ లో జరిగే రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో మహమ్మద్ ఇలియాస్ పాల్గొననున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

ప్రజాపాలన అధికారిక లోగోను అన్ని ప్రింట్, డిజిటల్ ప్లాట్ఫామ్ల లో ఉపయోగించాలి

- తెలంగాణ రైజింగ్ నంబర్ వన్ లోగోను అన్నిచోట్ల ప్రదర్శించాలి
- అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలి
- డిసెంబర్ 8 వరకు అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు
- డిసెంబర్ 9న రాష్ట్ర స్థాయి ప్రజా పాలన ముగింపు కార్యక్రమానికి సంసిద్ధంగా వుండాలి
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాల్లో భాగంగా అన్ని శాఖల అధికారులు ప్రభుత్వం ఆమోదించిన ప్రజా పాలన విజయోత్సవాల అధికారిక లోగోను అన్ని ప్రింట్, డిజిటల్ ప్లాట్ఫామ్స్ లో ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ప్రజా పాలనపై సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ రైజింగ్ నంబర్ వన్ లోగోను అన్నిచోట్ల, అందరికీ బాగా కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. అన్నీ ప్రభుత్వ కార్యాలయాలలో, ఛాంబర్లలో నెంబర్ వన్ లోగో స్టాండీస్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 9 వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని చెప్పారు. ఆయా శాఖల వారిగా గత సంవత్సర కాలంలో సాధించిన అభివృద్ధిపై విజయ గాథలను రూపొందించి సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని, పోస్టర్లు, కరపత్రాల రూపంలో ప్రచారం చేయాలని

చెప్పారు.ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న ప్రజా విజయోత్సవాలను జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు, మండల స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రజలను, అధికారులను భాగస్వామ్యం చేస్తూ విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాల్సిందిగా ఆమె ఆదేశించారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా డిసెంబర్ 1న ఆదివారం పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని, అంతేకాక 2 కె రన్ లను నిర్వహించడం జరిగిందని తెలిపారు.
డిసెంబర్ 3న పట్టణ ప్రాంతాలలో స్థానిక సంస్థల కార్యాలయాలను విద్యుదీకరించడం, నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో ఎన్జీ కాలేజీ నుండి క్లాక్ టవర్ వరకు 2కే రన్ నిర్వహణ, మిర్యాలగూడ మున్సిపాలిటీలో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం, దేవరకొండ మున్సిపాలిటీలో మెప్మా ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అలాగే నకిరేకల్ మున్సిపల్ పరిధిలో కోటి 50 లక్షల రూపాయల విలువచేసే ఇందిరా మహిళ చెక్కుల పంపిణీ ఉంటుందని, చండూరులో 40 లక్షలు, హాలియా మున్సిపాలిటీలో 30 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. పారిశుద్ధ్య కార్మికులకు వైద్య శిబిరాలు నిర్వహించాలని, సేఫ్టీ కిట్లను పంపిణీ చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 4న అటవీ శాఖ ద్వారా పార్కుల్లోకి ఉచిత ప్రవేశ సౌకర్యాన్ని కల్పించాలని, మొక్కలు నాటడం, ర్యాలీల నిర్వహణ చేయాలని ఆదేశించారు.
అలాగే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు పెద్దపల్లిలో నియామక పత్రాలను అందజేసేందుకు అభ్యర్థులను సమీకరించాలని అన్నారు. డిసెంబర్ 5న డిఆర్డిఏ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ, వడ్డీ లేని రుణాలు కింద చెక్కుల పంపిణీ చేపట్టాలని, మహిళా శక్తి పథకంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, నల్గొండ ఐటిఐ ప్రారంభం నిర్వహించాలని ఆదేశించారు. డిసెంబర్ 6న వై టి పి ఎస్ ప్రారంభం ఉంటుందని, డిసెంబర్ 7న పోలీసు,అగ్నిమాపక శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని, డిసెంబర్ 8న ఐటీఐ టవర్ విద్యుదీకరణ చేపట్టాలని చెప్పారు.డిసెంబర్ 9న హైదరాబాదులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ప్రజా పాలన ముగింపు కార్యక్రమానికి సంసిద్ధం కావాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, తదితరులు హాజరయ్యారు.

తెలంగాణ మలిదశ ఉద్యమ సహచరుడి కి కన్నీటి నివాళులర్పించిన ఎమ్మెల్యే మందుల సామెల్

నివాళులర్పించిన రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ జోహార్లు అర్పించిన వామపక్ష పార్టీల నాయకులు

తుంగతుర్తి, డిసెంబర్ 2, (ప్రజా జ్యోతి):
తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు

తుంగతుర్తి ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఓరుగంటి సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందగా, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, సుంకరి,జనార్ధన్ తుంగతుర్తి మాజీ సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్రావు, నల్లు రామచంద్రారెడ్డి,దాయం ఝాన్సీ రాజిరెడ్డి, తాటి విజయమ్మ,రిటైర్డ్ ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, తెలంగాణ ఉద్యమకారులు, సోమవారం ఆయన స్వగృహంలో ఉద్యమకారుడి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఎప్పుడు తన వెంట ఉండి ఉద్యమంలో పాల్గొన్నారు అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు సత్యనారాయణ పరితపించారని కన్నీటి భావోద్వేగంతో పేర్కొన్నారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు. వారి వెంట జిల్లా నాయకులు కిషన్ రావు, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,రేతినేని శ్రీనివాసరావు, పెండెం రాంమ్మూర్తి,పోలేపాక రామచంద్రు పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, నాయకులు గంగరాజు ఆరాధ్య ఫౌండేషన్ మండల అధ్యక్షుడు అంబటి రాములు,కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ, వామ పక్ష నాయకులు సహచర ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్లు అవుతున్నా.... ఇదేం పద్ధతి

- రైతులకు పరిహారము లేదు... పనులు పూర్తికాలేదు

- కొండ్రపోల్ - కేశవాపురం ఎత్తిపోతల పథకం కాంట్రాక్టర్ పై ఆగ్రహించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

దామరచర్ల, డిసెంబర్ 02,(ప్రజాజ్యోతి):
మూడేళ్లు గడిచినా పనులు నత్త నడకన సాగుతున్నాయి... రైతులకు పరిహారం అందలేదు.. ఇలాగైతే రైతులకు మేలు జరిగేది ఎప్పుడు అంటూ కొండ్రపోల్ - కేశవాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్

కాంట్రాక్టర్,అధికారుల పై మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం దామరచర్ల మండలంలోని వాచ్యతండా శివారులో మూసినది సమీపంలో నిర్మాణం కొనసాగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను రైతులు గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని టేలాండ్ భూములను సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వ నిధులతో చేపట్టె ఎత్తిపోతల ప్రాజెక్టుల వలన రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులు తమకు పరిహారం అందలేదంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో అధికారులు కాంట్రాక్టర్ ను పిలిచి మాట్లాడారు. మూడేళ్లు అవుతున్న ఇంకా రైతులకు పరిహారం ఎందుకు అందజేయలేదంటూ నిలదీశారు. పనులు కూడా ఆలస్యంగా జరుగుతున్నాయని, ఇలాగైతే ప్రాజెక్టు రైతులకు ఎప్పుడు ఉపయోగపడతాయని వారిని ప్రశ్నించారు. పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు ఆలస్యం అయితే తన దృష్టికి తీసుకువస్తే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి త్వరగా బిల్లు అందేలా చేస్తానని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పనులు ఆపకుండా సంవత్సరంలోపు ప్రాజెక్టును రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పనుల పురోగతి పై పూర్తి వివరాలతో తనకు నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు.ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, కౌన్సిలర్ రవి నాయక్, రవితేజ, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యం

అడిషనల్ ఎస్పీ రాములు నాయక్

నల్గొండ డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):
ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.

నేటి నుండి జరిగే ఇంటింటి సర్వేలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి...

నడిగూడెం, డిసెంబర్ 2, ప్రజా జ్యోతి:
జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నేడు 2 తారీకు నుండి 15 వ తారీకు వరకు జరిగే కుష్టు వ్యాధిగ్రాస్తుల

గుర్తింపు కార్యక్రమంలో భాగంగా నడిగూడెం మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాలలో వైద్యాధికారి లక్ష్మీప్రసన్న గారి ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా నడిగూడెం హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి మాట్లాడుతూ కుష్టు వ్యాధి అనేది మైకో బ్యాక్టీరియా లెప్రే వల్ల కలిగే దీర్ఘకాలిక అంటు వ్యాధి. ఈ వ్యాధి ముక్కు మరియు నోటి బిందువుల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి ముఖ్యంగా చర్మం మరియు నరాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. చికిత్స చేయకుండా వదిలేస్తే పూర్తి అంగ వైకల్యం కలుగుతుంది. తొలి దశలో గుర్తించి చికిత్స చేయడం వల్ల వైకల్యాన్ని నివారించవచ్చు. కుష్టు వ్యాధి ఉన్న వ్యక్తితో కరచాలనం లేదా కౌగిలించుకోవడం భోజనం చేయడం, పక్క పక్కన కూర్చోవడం వంటి సాధారణ పరిచయం ద్వారా ఈ వ్యాధి వ్యాపించదు. అంతేకాకుండా రోగి చికిత్స ప్రారంభించినప్పుడు వ్యాధి వ్యాప్తి ఆగిపోతుంది. కావున ఒకవేళ కుష్టు వ్యాధి ఉందని నిర్ధారణ అయినా భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. శరీరంపై స్పర్శ లేని ఎర్రని రాగ రంగు మరియు గోధుమ రంగు మచ్చలు, కాళ్లు చేతులలో తిమ్మిర్లు మరియు మొద్దు బారి ఉన్నచో కుష్టు వ్యాధిగా అనుమానించి ఆశ/ఆరోగ్య కార్యకర్తను సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ కేజియా, సుదర్శన్ సింగ్, విజయ్ కుమార్, వైద్య సిబ్బంది సుజాత,ఇందిర,రమాదేవి, మంజుల, విజయ కుమారి, సెకండ్ ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంగం డైరీ ఎదుట స్థానికుల ఆందోళన

- కాలుష్యం వెదజల్లుతున్న ఈటిఫి ప్లాంట్ ను తొలగించాలంటూ రాస్తారోకో
- కోదాడ - జడ్చర్ల హైవేపై భారీగా నిలిచిన వాహనాలు

మిర్యాలగూడ, డిసెంబర్ 02,(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ సమీపంలో ఉన్న సంగం డైరీ ఎదుట సోమవారం స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. శ్రీనివాస్ నగర్ తాజా మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ సుజాత బాలు నాయక్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ నగర్, సామ్య తండా, తుంగపహాడ్, దూద్య తండ, ధీరవత్ తండాకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున డైరీ ఎదుట చేరుకొని ఫ్యాక్టరీ ఎత్తివేయాలంటూ నినాదాలు చేశారు. ఉద్యోగులు లోనికి వెళ్లకుండా గేట్లు వేసి అడ్డుకున్నారు. అనంతరం కోదాడ - జడ్చర్ల హైవే పై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఫ్యాక్టరీలో విషపూరిత వ్యర్థాలు

బయటికి వదులుతున్నారని ఆరోపించారు. డైరీ కి అనుబంధంగా సామ్య తండా సమీపంలో ఏర్పాటుచేసిన ఈ టి పి ప్లాంట్ కు విపరీతంగా వ్యర్థాలు చేరుకోవటంతో భరించలేని దుర్గంధం వెదజల్లుతుందని అన్నారు. కర్మాగారానికి సమీపంలోనే గ్రీన్ సిటీ వెంచర్, తెలంగాణ ఆదర్శ పాఠశాల ఉన్నాయని కర్మాగారం కాలుష్యం వలన ప్రజలు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఇప్పటికే అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమీప ప్రజలకు, ఫిర్యాదుదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే గుట్టుచప్పుడుగా అధికారులతో తనిఖీలు నిర్వహించి అధికారులు తమకు అనుకూలంగా రిపోర్టులు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించుకున్నారని ఆరోపించారు. స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన పరిశ్రమ వారు ఒకరికి ఉపాధి కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల ఆందోళనలతో రహదారిపై భారీ ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు అక్కడికి చేరుకొని ట్రాఫిక్ ను పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానంద రెడ్డి, మచ్చ వెంకన్న, సురేష్, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, శేఖర్ రెడ్డి, బలరాం,సూర్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 80 ఫిర్యాదులు

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, డిసెంబర్ 02: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సహాయ కలెక్టర్ (యూ.టీ) సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

జిల్లా ఎస్పీ	8712686100
సీసీ ఎస్పీ	8712686099
అడిషనల్ ఎస్పీ	8712686101
సిసి అడిషనల్ ఎస్పీ	8712686098
అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్	8712686102
డీఎస్పీ కామారెడ్డి	8712686103
డీఎస్పీ ఎల్లారెడ్డి	8712686104
డి.ఎస్.పి బాన్సువాడ	8712686105
డి ఎస్పీ వర్టికల్	8712686106
డిఎస్పి ఏఆర్	8712686107
ఎస్ బి సి ఐ 1	8712686108
ఎస్పి సీఐ 2	8712686109
ఎస్పి ఎస్ఐ	8712686110
రిజర్వ్ ఇన్స్పెక్టర్	8712686111
సిఐ సి సి ఎస్	8712686112
ఎమ్‌టివో	8712686115
పోలీస్ కంట్రోల్ రూమ్	8712686133
ఎస్పి కంట్రోల్ అండ్‌డిఎస్ ఆర్	8712686135
సీఐ కామారెడ్డిటౌన్	8712686145
కామారెడ్డి ఎస్సై వన్	8712686146
కామారెడ్డి ఎస్ఐ 2	8712686147
కామారెడ్డి రూరల్ సీఐ	8712686148
ఎస్సైచ్ఓ దేవన్ పల్లి	8712686149
ఎస్సైచ్ఓ దేవన్ పల్లి	8712686150
ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి	8712686151
ఎస్ హెచ్ఓ రామారెడ్డి	8712686152
బిక్నూర్ సర్కిల్ సిఐ	8712686153
ఎస్ హెచ్ ఓ బిక్కనూర్	8712686154
ఎస్సై టూ బిక్కనూర్	8712686155
ఎస్ హెచ్ ఓ దోమకొండ	8712686156
ఎస్ హెచ్ ఓ బిబిపేట	8712686157
ఎస్ హెచ్ ఓ రాజంపేట	8712686158
సీఐ ఎల్లారెడి	8712686159
ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి	8712686160
ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట	8712686161
ఎస్ హెచ్ ఓ లింగంపేట	8712686162
సీఐ సదాశివనగర్	8712686163
ఎస్ హెచ్ ఓ సదాశివనగర్	8712686164
ఎస్ హెచ్ ఓ గాంధారి	8712686165
ఎస్ హెచ్ ఓ తాడువాయి	8712686166
సీఐ బాన్సువాడ టౌన్	8712686167
ఎస్సై బాన్సువాడ వన్	8712686168
ఎస్సైబాన్సువాడ టు	8712686169
సీఐ బాన్సువాడ రూరల్	8712686170
ఎస్ హెచ్ ఓ పిట్లం	8712686171
ఎస్ హెచ్ ఓ నిజం సాగర్	8712686172
ఎస్ హెచ్ ఓ బీర్ కూర్	8712686173
ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్	8712686174
బిచ్కుంద సిఐ	8712686175
ఎస్ హెచ్ ఓ బిచ్కుంద	8712686176
ఏస్ ఎచ్ వో మద్నూర్	8712686177
ఎస్ హెచ్ ఓ జుక్కల్	8712686178
ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్	8712686179
షీ టీం కామారెడ్డి	8712686094

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

కొత్తగా ఒక్క పించన్, రేషన్ కార్డు, మంజూరు లేదు

* కామారెడ్డి బిసి డిక్లరేషన్ యేటు పోయింది,
* కళ్యాణ లక్మి కింద తులం బంగారం ఏమైనట్టు
* కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణా తార

కామారెడ్డి బ్యూరో , డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యింది, రేవంత్ రెడ్డి ప్రభుత్వానివి 6 అబద్ధాలు- 66 మోసాలు కామారెడ్డి బిసి డిక్లరేషన్ యేటు పోయింది,రైతు భరోసా, కౌలు రైతులకు భరోసా ఎప్పుడు,మహిళలకు ఇస్తా అన్న 2500, చదువుకున్న విద్యార్థులకు స్కూటీ, కళ్యాణ లక్మి కింద తులం బంగారం ఏమైనట్టు,గృహజ్యోతి అమలు సరిగ్గా లేదు,కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒక్క పించన్ గాని, రేషన్ కార్డు గాని మంజూరు చేయలేదు,నిరుద్యోగులకు ఇస్తా అన్న 4000 నిరుద్యోగ భృతి ఏమైంది,కాంగ్రెస్ ప్రభుత్వంపై ఛార్జ్ షీట్ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తారా అన్నారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ నాయకులు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణా తార మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని బి ఎస్ ఆర్ ప్రభుత్వం పై వ్యతిరేకతతో కాంగ్రెస్ కి ఓటు వేస్తే అంతకు మించి ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానివి 6 అబద్ధాలు - 66 మోసాలని అన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ యేటు పోయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతు భరోసా సరిగా రాలేదని యసంగి పంటకి రైతు భరోసా, కౌలు రైతులకు భరోసా ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మహిళలకు ఇస్తా అన్న 2500, చదువుకున్న విద్యార్థులకు స్కూటీ, కళ్యాణ లక్మి కింద తులం బంగారం ఏమైనట్టు అని ప్రశ్నించారు. గృహజ్యోతి అమలు సరిగ్గా లేదని చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కొత్తగా ఒక్క పించన్ గాని, రేషన్ కార్డు గాని మంజూరు చేయలేదని దుయ్యబట్టారు. నిరుద్యోగులకు ఇస్తా అన్న 4000 నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మిరెడ్డి, నీలం చిన్న రాజులు, రంజిత్ మోహన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, లింగరావు, వేణు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకపోతే ప్రజా పోరాటం తప్పదు

పాలడుగు భాస్కర్.

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఎన్నికల సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపటంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నాయని. క్రమంగా ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ సమావేశానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో సాధించిన విజయాల పైన విజయోత్సవ సభలను నిర్వహించుకుంటున్నదని కానీ నేటికీ ఇంకా అనేక సమస్యలు ప్రజలకు ఇచ్చిన హామీలు అపరిష్కృతంగా ఉండటంతో ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆయన అన్నారు. నిదానంగా రైతు భరోసాను ఇంతవరకు అమలు జరుపకపోవడంతో పాటు. రైతులు పండించిన అన్ని రకాల ఉత్పత్తులకు కాకుండా కేవలం సన్న వరికి మాత్రమే 500 రూపాయల బోనస్ ధర ఇవ్వటం మూలంగా ఇతర పంటలు పండించిన వారు నష్టపోతారని ఆయన అన్నారు అదేవిధంగా వ్యవసాయ కూలీలకు తరానికి 12, 000 ఇస్తామని ఇంతవరకు దాని ఊసే ఎత్తటం లేదని పిల్లలకు లకు 2500 రూపాయలు అమలు జరుపుతామన్నారు అని ,వృద్ధులు, వితంతువులకు 4000 రూపాయలకు పెన్షన్ పెంచుతామన్నారని వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ చెల్లిస్తామని చెప్పారని అమల్తెర్పకపోవడంతో ప్రజలు ఎదురు చూస్తున్నారని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రారంభించలేదని, జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ ఇంకా జరగలేదని ఉద్యోగ కార్మికుల వేతనాలు, పెంచేందుకు అదేవిధంగా పెండింగ్ డిఏలు ఇవ్వలేదని ఆయన అన్నారు బీడీ కార్మికులకు జీవన భృతి నాలుగు వేలకు పెంచాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు జరపకపోతే గత టిఆర్ఎస్ పద్ధతుల్లోనే మాట తప్పిన వారవుతారని. ప్రజా పోరాటాలకు ఆటంకంగా అక్రమ అరెస్టులను నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం వెంటనే పై సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి వస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్ రమా, జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, కార్యదర్శివర్గ సభ్యులు వెంకట్ రాములు, నూర్జహాన్, శంకర్ గౌడ్, వెంకటేష్, కమిటీ సభ్యులు వై గంగాధర్, నన్నే సాబ్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను దోచింది సతీష్ కాదా..

బాన్సువాడ ఆర్ సి,డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి)బీర్కూర్ మండలం ఇసుకను 2012లో మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ అక్రమంగా దోచాడని ఎలాంటి పదవి లేకపోయినా ప్రభుత్వం నుండి అనుమతి పొందిన కాంట్రాక్టర్ లు సతీష్ ఇంటికి వచ్చి కలవడం వెనక మతలబు ఏమిటని, పోచారం వర్గీయులు అన్నారు. బీర్కూరు మండలం మల్లాపూర్ గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడి న మాటలన్నీ అబద్దాలన్నారు.బహిరంగ చర్చకు వస్తే నిజాలు బయట పెడతామన్నారు. మా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి లేకుంటే సతీష్ లేడని, మా నాయకుడు సొంత కొడుకు కన్నా ఎక్కువగా చూశాడని పేర్కొన్నారు. పోచారం పై విమర్శలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు.

పోచారం సతీష్ ని నమ్మి బీర్కూరు మండలాన్ని ఆయన చేతుల్లో పెడితే అయన నియంతలా వ్యవహరించి అధికారులకు సైతం దబయించి దుర్వినియోగనికి పాల్పడ్డారన్నారు చెప్పుకుంటూ పోతే, ఉమ్మడి మండలాన్ని భ్రష్టు పట్టించారన్నారు. ఇప్పటికైనా సతీష్ వైఖరి మారకపోతే భౌతికదాడులు చేస్తామన్నారు.

పెళ్లిరోజు సందర్భంగా 59వ సారి రక్తదానం చేసిన బంధం ప్రవీణ్ కుమార్

రాజంపేట, డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రానికి చెందిన బంధం ప్రవీణ్ కుమార్ తన పెళ్లిరోజును అత్యంత ప్రత్యేకంగా జరుపుకున్నారు. 59వ సారి రక్తదానం చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మాణిక్య ప్రభాకర్‌కు డయాలసిస్ కోసం అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు తెలపగా, ఆయన వెంటనే స్పందించి రక్తదానం చేశారు. ఈ సేవ ద్వారా ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బంధం ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ, రక్తదానం చేయడం ద్వారా మనం ఎవరికైనా కొత్త జీవితం అందించగలగడం ఒక గొప్ప కర్తవ్యం. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి సాధ్యమైనంత వరకు రక్తదానం చేయాలని కోరుతున్నాను. నా జీవిత భాగస్వామితో కలిసి ఈ సేవ చేయడం నాకు ఎంతో ఆనందంగా ఉంది, అని పేర్కొన్నారు. ఈ రక్తదాన కార్యక్రమంలో కుంబాజి సుమన్ చారి, బద్రీనాథ్, ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు. బంధం ప్రవీణ్ కుమార్ చేసిన ఈ కార్యం రక్తదానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సమాజానికి ప్రేరణగా నిలుస్తోంది.

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి): ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుండీ వచ్చిన ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,భూసంబంధ సమస్యలు, రుణాలు, రెండుపడక గదుల ఇళ్ల మంజూరు వంటి వాటిపై అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ఆదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం బాల్య వివాహాల రహిత భారత్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకు ముందు జాతీయ వాయు కాలుష్య దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.

ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు

కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తి కావస్తున్న సందర్భంగా డిసెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు జిల్లాలో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పారామెడికల్ కళాశాలలను ప్రారంభించారు.ఇందులో భాగంగా కామారెడ్డి మెడికల్ కళాశాలలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శివ ప్రసాద్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయ లక్ష్మి పలు శాఖల అధికారులు, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్ హిందువులపై దాడులను నిరసిస్తూ కామారెడ్డిలో నేడు ర్యాలీ

- జిల్లా నలుమూలల నుండి హిందూ బంధువులు తరలి రావాలి
- హిందూ ఐక్యత చాటి చెప్పి బంగ్లాదేశ్ హిందువులకు మద్దతు తెలపాలి
- హిందూ ఐక్య వేదిక నాయకులు

కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి): బంగ్లాదేశ్ లో గత కొంత కాలంగా హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా కామారెడ్డిలో బంగ్లాదేశ్ హిందువులకు మద్దతు ర్యాలీ నిర్వహిస్తున్నట్టు హిందూ ఐక్య వేదిక నాయకులు జిల్లా కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా వి హెచ్ పి జిల్లా అధ్యక్షుడు నిత్యానందం, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు గందే శ్రీనివాస్, పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ, బంగ్లాదేశ్ హిందువులపై దాడులను నిరసిస్తూ, ఇస్కాన్ స్వామీజీ చిన్మయి ప్రభుదాస్ అరెస్టు ను ఖండిస్తూ, బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు ఆగలని కామారెడ్డిలో ర్యాలీ నిర్వహించనున్నమని అన్నారు. హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 4 న గాంధీ గంజి నుండి ఉదయం 10 గంటలకు ప్రారంభమై జిల్లా కేంద్రంలోని పుర విధుల గుండా ర్యాలీ ఉంటుదని అన్నారు. జిల్లా నలుమూలల నుండి హిందూ బంధువులు తరలి రావాలనీ పిలుపునిచ్చారు. హిందూ ఐక్యత చాటి చెప్పి బంగ్లాదేశ్ హిందువులకు మద్దతు తెలపాలనీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమములో ఐక్య వేదిక నాయకులు శ్రీకాంత్, భరత్, శ్రీనివాస్, రవీందర్, ప్రవీణ్ , లింగారవ్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

కేజీవీబీలో నర్సింగ్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న నర్సింగ్ టీచర్ పోస్టుకు గెస్ట్ ఫ్యాకల్టీ ప్రాతిపదికన దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రత్యేకాధికారిణి స్వప్న తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు 4 నెలల పాటు నర్సింగ్ పాఠాలు బోధించేందుకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వేతనం నెలకు రూ.23వేలు ఉంటుందని, బీఎస్సీ (నర్సింగ్) చేసిన మహిళా అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 5లోగా కళాశాలలో సంప్రదించాలన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాజ్యోతి నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలంలోని కలిగోట్ జిల్లా పరిషత్ పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని సోమవారం మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ కెన్నెత్ తనిఖీ చేశారు. నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మిడ్ డే మీల్స్ ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. అనంతరం జక్రాన్ పల్లి తండాలోని అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో సతీశ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

శబరిమల బయలుదేరిన అయ్యప్ప స్వాములు

నాగిరెడ్డిపేట్,డిసెంబర్02(ప్రజాజ్యోతి): మండలంలోని అయ్యప్ప మాలదారులు సోమవారం మండల దీక్ష పూర్తి చేసుకొని శబరిమల బయలుదేరారు.ఈ సందర్భంగా 41 రోజుల దీక్షలు పూర్తి చేసుకొని అనంతరం నాగిరెడ్డిపేట్ గ్రామంలోని దుర్గమ్మ ఆలయంలో ఎల్లారెడ్డి గురు స్వామి ముదిగొండ చంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి ఇరుముడి కట్టారు. అయ్యప్పస్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు ఇచ్చారు.అనంతరం ప్రత్యేక వాహనాలలో శబరికి తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు,అయ్యప్ప స్వామి బంధు మిత్రులు గ్రామానికి చెందిన పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టి జర్నలిస్ట్ యూనియన్ పేరిట అక్రమ వసూళ్లు

లక్షల్లో వసూలు చేస్తున్న ఓ జర్నలిస్ట్.

బాన్సువాడ ఆర్ సి, డిసెంబర్ 2(ప్రజాజ్యోతి) ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు యూనియన్ పేరిట అక్రమ వసూలు చేసుకుంటూ నేను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్నానని హైదరాబాదులో జరిగే రాష్ట్ర మహాసభలు ఉన్నాయని వసూళ్లకు తిరుగుతూ కాదేపురం గంగారం అనే వ్యక్తి యూనియన్ సభ్యులకి ఎలాంటి సమాచారం లేకుండా ఇష్టరీతినా వసూలు చేస్తూ ఎస్సీ ఎస్టీ జర్నలిస్టుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం పట్ల ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులు ఈ తీరు సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ జర్నలిస్టులను వెంట బెట్టుకొని అక్రమ వసూళ్లకు పాల్పడ్డాడన్నారు.అక్రమ వసూళ్లకు పాల్పడిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదేపురం గంగన్న పై రాష్ట్ర కార్యవర్గం చర్యలు తీసుకోవాలని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుశెట్టి హనుమాన్లు ఉపాధ్యక్షులు కోటగిరి సతీష్, సీనియర్ పాత్రికేయులు ఎర్రవట్టి పోషిరాం,లక్ష్మణ్ నాయక్ సునీల్ రాథోడ్, డప్పు రమేష్, ఎస్సీ, ఎస్టీ యూనియన్ విలేకరులు, పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి):పశు సం వర్ధక, మత్స్య శాఖ, పాడి పరిశ్రమ ద్వారా చేపట్టిన ఒక సంవ త్సరం ...ఎన్నో విజయాలు పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాం గ్వాన్ ఆవిష్కరించారు. పశు సంవర్ధక, మత్స్య , పాడిపరిశ్రమ ద్వారా మెరుగైన పశు సంరక్షణ, చేపల ఉత్పత్తి పెంపకం, పాడి రైతులకు లాభదాయక పాల ధర, అభివృద్ధి పథంలో కోళ్ళ పరిశ్రమ లతో పాటు వైద్య సేవలు అందించేందుకు పశువైద్యుల నియామకం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగిందని అధికారులు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మల్గి మాజి సర్పంచ్ సర్పంచ్ జట్గొండ మారుతి

జహీరాబాద్, డిసెంబర్ 02(ప్రజా జ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లా నియోజకవర్గంలో సోమవారం నాడు శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు ఆదేశాల మేరకు న్యాల్కల్ మండల మల్గి చెందిన హామీల్పూర్ నాగప్ప కి రూ.15,000/- పిలువ గల చెక్కును లబ్ధిదారునికి గ్రామ మాజి సర్పంచ్ జట్గొండ మారుతి అందజేయడం జరిగింది. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కి & మాజి సర్పంచ్ కి లబ్దిదారుడు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పేదల కుటుంబానికి ఆపద్బాంధ వుడుగా తమ గ్రామ మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి గ్రామస్తులకు అందుబాటులో ఉంటాడు. మా యొక్క మాజీ సర్పంచ్ మాకే కాకుం డా మా యొక్క గ్రామానికి గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలకు ఏలాంటి ఆపద కలిగిన ముందుండి సేవలందిస్తుంటారు.

రాయిలపూర్ఉన్నత పాఠశాలలో ఆటపోటీలు..

కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 2 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మెదక్ జి ల్లా కలెక్టర్, విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయిలపూర్ లో విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో ప్రధానోపాధ్యాయురాలు లవీనజ్యోతి ఆధ్వర్యంలో క్రీడలను నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురా లు లవీన జ్యోతి మాట్లాడుతూ.. ఆటలుఆ డటం వల్ల శారీరకంగా మా నిసకంగా దృఢంగా ఉంటారని, గెలుపు ఓటములు సహజమనే అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సరిత, జగదీశ్వర్, కవిత, అనిల్ ప్రసాద్ రెడ్డి, లక్ష్మి, కృష్ణవేణి, దీపిక, కృష్ణ మూర్తి, లక్ష్మీనారాయణ, పిఈటి కృష్ణగౌడ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ లింగంకు సన్మానం

జగదేవపూర్:డిసెంబర్02(ప్రజాజ్యోతి) జగదేవపూర్ కు చెందిన సందీప్ రెడ్డి ఇటివల ఆర్థిక సమస్యలతో తీవ్ర మానస్థాపనికి గురై ఆత్మ హత్యయత్నానికి పాల్పడ్డారు. ఇంట్లో ఊరేసుకున్న విషయం తెలుసు కున్న కానిస్టేబుల్ లింగం హుటాహుటిన సందీప్ రెడ్డి ఇంటికి వెళ్లి వేలాడుతున్న యువకుడిని కిందకి దించి సిపిఆర్ చేసి ఊపిరి పోశారు. విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం మండల కమిటీ ఆధ్వర్యం లో సోమవారం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ లింగంకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మం డల అధ్యక్షుడు రాగుల రాజు మాట్లాడుతూ ఉద్యోగాన్ని బాధ్యతగా భావించి కానిస్టేబుల్ లింగం ఓ యువకుడికి సీపీఆర్ చేసి ప్రాణం పోయడం గొప్ప విషయమన్నారు. మానవత్వానికి లింగం చిరునామా అని, కానిస్టేబుల్ లింగంను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూ చించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు బాలయ్య, బాలకిసాన్, నరేష్, బలరాం, నర్సింలు, కరుణాకర్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సోంత ఖర్చులతో బోరుబావి

జగదేవపూర్:డిసెంబర్02(ప్రజాజ్యోతి) గ్రామంలో సమస్యలు పరి ష్కారం, సామాజిక సేవ తమ లక్ష్యమని కాంగ్రెస్ నాయకురాలు కవిత విధ్యాధర్ అన్నారు. సోమవారం జగదేవపూర్ మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో పదో వార్డులో నీటి సమస్యను తెలుసుకుని సొంత ఖర్చులతో బోరుబావి తవ్వించి మోటారు బిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ గ్రామంలో సామజిక సేవ కార్యక్రమాలు చే యడమే తమ ధ్యేయమన్నారు. ఎండాకాలంలో నీటి సమస్య రాకుం డా ముందుగానే బోరు వేయడం జరిగిందని తెలిపారు. వట్టిపల్లి గ్రా మం అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలువాలన్నదే తమ లక్ష్యమన్నారు. అనంతరం కాలనీ వాసులు కవిత దంపతులకు శాలువా కప్పి సన్మా నించారు. కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ఎడ్ల బండి పై పత్తి తూకానికి రెడీ

రాయపోల్/ దౌల్తాబాద్ డిసెంబర్ 2 ప్రజా జ్యోతి : గ్రామాలలో రోజు రోజుకు పశు సంపద తగ్గడం తో పాటు, ఎడ్ల బండ్లు సైతం మూలకు పడుతున్నాయి. వ్యవసాయ పనులకు, దున్నుకాలకు ట్రాక్టర్ లనే వాడుతున్నారు. కాగా సోమవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని హైమద్ నగర్ పత్తి మిల్లు వద్ద కనిపించిన ఓ దృశ్యం అందరిని ఆశ్చ ర్యపరిచింది. శౌరీపూర్ గ్రామానికి చెందిన నక్క బిక్షపతి అనే రైతు తన చేనులో పండించిన పత్తి విక్రాయించడానికి ఎడ్ల బండి పై తీసుకు వచ్చి, ధర్మ కాంట పై తూకం వేయడానికి తీసుకురావడం తో అక్కడ వున్నవారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గ్రామాలలో పశుసంపద ఉన్న రోజులను గుర్తు చేసుకొని ఆనాటి గుర్తులను అక్కడి రైతులు చర్చించుకోవడం కనిపించింది.

ఆత్మ స్థైర్యం ముందు అంగవైకల్యం ఓడిపోయింది

- అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ సందర్భంగా (డిసెంబర్ 3) ప్రత్యేక కథనం
- వందలాదిమంది విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడ్డారు
- ఆత్మస్థైర్యం ముందు ఓడిన అంగవైకల్యం
- అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న వెంకటయ్య

జహీరాబాద్, డిసెంబర్ 02(ప్రజా జ్యోతి న్యూస్) కోహిర్ మండల్ పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన అతి నిరుపేద కుటుంబం ఆపై పుట్టుకతోనే అంగవైకల్యం అయి నప్పటికీ చదువుపై ఆసక్తితో జహీరాబాద్ పట్టణానికి విచ్చేసి ఎన్నో కష్టాలను ఎదురు కోని పాఠశాలకు భూమిపై ముఖాల సహా యంతో పాక్కుంటూ వెళ్లేవాడు. మోకాళ్ళ నుండి రక్తం వచ్చిన సహిస్తూ విద్యను సొంతం చేసుకున్నాడు. జహీరాబాద్ బీసీ హాస్టల్ లో ఉంటూ ఎస్ఎస్ సీ పాసైన తర్వాత ట్యూషన్లు చెబు తూ వచ్చిన ఆదాయంతో ఉన్నత చదువును పూర్తి చేశాడు ఆపై చదివే కోరిక ఉన్న చదివే స్తోమత లేకపోవడంతో ట్యూ షన్లతో కొంతకాలం గడిపాడు. వెంకటయ్యలో ఉన్న వినయ విధేయతలను గమనించి స్థానిక శ్రీ మాణిక్ ప్రభు వీధి ప్రముఖులు ప్రోత్సహించి పాఠశాల నిర్వ హించాల్సిందిగా సలహా ఇచ్చారు. పాఠశాల కోసం మాణిక్ ప్రభు మందిరంలో కొంత భాగం విద్యార్థులకు వసతి కల్పించారు. 1984 సంవ త్సరంలో పెద్దల సహకారంతో 16 మంది విద్యార్థులతో ప్రారంభమైన శ్రీ మాణిక్ ప్రభు పాఠశాల దినదిన అభివృద్ధి చెందుతూ ప్రముఖ పాఠశాలలో ఒకటిగా గుర్తింపు పొందింది నేడు సుమారుగా 500 మంది విద్యార్థు లతో పాఠశాల పట్ట ణంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంది 30 మంది నిరు ద్యోగు లకు ఉపాధి కల్పిస్తూ పాఠశాలలో వికలాంగులకు ఉచిత విద్యను అందిస్తూ ప్రజల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని తక్కువ ఫీజులతో పాఠశాలను నడుపుతూ చాలీచా లని జీవిన్నాన్ని నెట్టుకు వస్తున్నారు. ఇప్పటి వరకు తనపా ఠశాలలో చదివిన విద్యార్థులు వివిధ రంగాల్లో ఉపాధ్యాయు లుగా డాక్టర్లుగా ఇంజనీర్లుగా యాక్టర్లుగా ఉన్నారు. తాను అ ంతగా ఎదగక పోయి నప్పటికీ తన వద్ద చదువుకున్న విద్యా ర్థులు నేడు వివిధరంగాల్లో ఉన్నత మైన హోదాలో కొనసా గడం తనకు చాలా సంతృప్తి నిస్తుందని వెంకటయ్య తెలిపా రు. గత కొన్ని నెలల కింద జరిగిన డీఎస్సీలో మరియు పోలీ స్ రిక్రూమెంట్ లో తమ పాఠశాల విద్యార్థులు సెలెక్ట్ కావడం తమకు చాలా సంతోషాన్నిచ్చిందని అయితే ప్రస్తుతం కార్పొ రేట్ పాఠశాలలో ఉన్నందున తమ పాఠశాలలో కూడా కార్పొ రేట్ స్థాయిలో వసతులను ఏర్పాటు చేయాలని అలాగే విద్యా ర్థులకు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మంచి విద్యను అం దించాలని సదుద్దేశంతో పాఠశాలకు మాణిక్ ప్రభు వీధి పెద్ద లు అయినటువంటి స్వర్గీయ ఎంపల్లి వీరన్న పాఠశాలకు ఒక ఎకరా స్థలంవిరాళం ఇవ్వడం జరిగింది. కానీ ఆర్థిక స్తోమత లేక పాఠశాల భవనం నిర్మాణం చేయలేక పోతున్నాను. అయి తే పాఠశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం లేదా దాతలు సహ కరిస్తారని ఆశతో చూస్తున్నారు.

ఇప్పటివరకు అందిన ప్రశంసా పత్రాలు

జహీరాబాద్ పట్టణంలోని శ్రీ మాణిక్ ప్రభు పాఠశాల నిర్వాహ కుడు ఎం వెంకటయ్య పలువురి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నాడు. (1) 2024 వ సంవత్సరంలో యూనివర్సిటీ అసోసి యేషన్ ట్రస్మా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఎడ్యుకేషన్ ఐకాన్ ఆఫ్ ద ఇయర్ అందు కోవడం జరిగింది. (2) 2024 వ సంవత్సరంలో జహీరాబాద్ ట్రస్మా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ అయినటువంటి గిరిధర్ రెడ్డి మరియు ఎంఈఓ బస్వరాజ్ చేతుల మీదగా అ వార్డ్ అందుకున్నారు.(3) 2023 సంవత్సరంలో కృషి విజ్ఞాన కేంద్రం జహీరాబాద్ వారిచే ఉత్తమ ఉపాధ్యా యుని అవార్డు అందుకోవడం జరిగింది. (4) 2016లో జహీరాబాద్ మున సిపల్ చైర్మన్ అయినటువంటి ముత్యాల లావణ్య చందు చేతుల మీదగా ప్రశంసా పత్రం అందు కున్నారు. (5) 2011 లో జిల్లా స్థాయి అవార్డు (6) 2004లో జిల్లా స్థాయి అవార్డు. (7) 2003లో రాష్ట్ర స్థాయి విశిష్ట సేవ అవార్డును అప్పటి మంత్రివర్యులు రోశయ్య చేతుల మీదగా అవార్డు అందు కున్నారు. మాజీ మంత్రి వర్యులు ఎండి ఫరీదుదిన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందు కున్నారు. అలాగే భారతీయ సంస్కృతి జ్ఞాన పరీక్ష హరిద్వార్ ప్రశంసా పత్రం, రోటరీ క్లబ్, చత్రపతి యువ జనసంఘం, ఆర్య సమాజ్, హిందీ ప్రచార సమితి, ఆంధ్రప్రదేశ్ ప్రెస్ క్లబ్ వారిచే అభినందన ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

ఆషా వర్కర్స్‌తో అదనంగా చెపిస్తున్న లెప్రసి సర్వే ఆపాలి

- అదనంగా పారితోషికం ఇచ్చే వరకూ సర్వే చేయబోము, చేయించారాదు
- సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇస్తున్న ఆషా వర్కర్స్ యూనియన్ నాయకులు

జహీరాబాద్, డిసెంబర్ 02(ప్రజా జ్యోతి న్యూస్) అదన పు పారితోషికం ఇచ్చే వరకూ ఆషా వర్కర్స్ తో లేప్రసి సర్వే ఆపాలిపారితోషాలు చెల్లించకుండా ఆషా వర్కర్స్ తో అదన పు పనులు చేయించడం సరైనది కాదు. క్లస్టర్ ఆఫీస్ లో సిఐటియు ఆధ్వర్యంలో వినతి.అతి తక్కువ వేతనంతో పని చేస్తున్న ఆశ వర్కర్లతో రోజు వారి పని కాకుండా అదనంగా అనేక రకాల పనులు చేయిస్తున్న ప్రభుత్వం లెప్రసి సర్వే కూడా ఎలాంటి పారితోషికాలు లేకుండా చేయా లని ఒత్తిడి తేవడం సరైనది కాదని తక్షణమే గత సంవత్సరం నిర్వహి ంచిన సర్వే సంబంధించిన అమౌంట్ (పారితోషికాలు) కూడా ఇప్పటి వరకు చెల్లించలేదని తక్షణమే గత సం వత్సరం పారితోషికాలు ఇచ్చిన తర్వాతే సర్వే చేయించా లని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. సోమవారం లెప్రసి సర్వేకు సంభం దించిన పారితోషికాలు ఇవ్వాలనీ డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో క్లస్టర్ ఆఫీస్ లో సీ హెచ్ ఓ రవి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత సర్వే డబ్బులు చెల్లిం చ కుండా మళ్ళీ అదే రకమైన పనులు చేయించడం సరైన ది కాదని, సర్వే చేయాలని ఒత్తిడి తీసుకు రాకూడదని, సర్వేకు సంబంధించిన డబ్బులు వచ్చే వరకు సర్వే చేసేది లేదని అన్నారు. ఆషా వర్కర్స్ పై ఒత్తిడి చేయరాదని డి మాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూ నియన్ (సిఐటియు) జహీరాబాద్ క్లస్టర్ కార్యదర్శి శశిరేఖ ఉపాధ్యక్షులు నందమ్మ తదితరులు పాల్గొన్నారు.

గణితంపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- ఎంఈఓ మాధవరెడ్డి

జగదేవపూర్:డిసెంబర్02(ప్రజాజ్యోతి) అన్ని సబ్జెక్టుల కంటే గణితం ముఖ్యమని ఎంఈఓ మాధవరెడ్డి పేర్కొన్నా రు. సోమవారం జగదేవపూర్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పోటీలను నిర్వహిం చారు. ఈ పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమ తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సి వి రామన్ జయంతిని పురస్కరించుకొని మ్యాథమె టిక్స్ మండల స్థాయి పోటీలను నిర్వహించినట్లు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గణితం సబ్జెక్టు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గణితంతోనే భవిష్యత్తు ఉంటుందని వివరించారు. ఇంగ్లీష్ మీడియంలో మండల స్థాయి పోటీలో కేజీబీవీ విద్యార్థిని ప్రవళిక ప్రథమ స్థానంలో నిలువగా, ద్వితీయ స్థానంలో చాట్లపల్లి విద్యార్థి ప్రియాంక, తృతీయ స్థానంలో తిగుల్ జడ్.పి.హెచ్.ఎస్ సి వర్క, ప్రతిభ చాటారు. తెలుగు మీడి యంలో ప్రథమ స్థానంలో ఇటిక్యాల పాఠశాల విద్యార్థి వైష్ణవి, ద్వితీయ స్థానంలో విద్యార్థి సందీప్, విద్యార్థి బాల కృష్ణ తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి ప్రశంసా పత్రంతో పాటు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీనివాస స్వామి, సైదులు, మాధవరెడ్డి, రామకృష్ణారెడ్డి, లక్షపతి, ప్రభాకర్, సత్తయ్య, విమలాకర్ ,పరశురాములు, షకీల్, మంజుల, సుభాషిని, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కప్ క్రీడా పోటీలకు ఆహ్వానం...

సీఎం కప్ క్రీడా పోటీలపై సమీక్ష సమావేశం...

జగదేవపూర్.డిసెంబర్02(ప్రజాజ్యోతి) మండల కేంద్రం లో ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ము ఖ్యమంత్రి కప్ 2024 క్రీడా పోటీలపై మండల స్థాయి కమిటీ చైర్మన్ వినయ్ కుమార్ ఆధ్వర్యం లో కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సంధ్యంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామా ల్లోని బాలబాలికలకు, యువతీ యువకులకు క్రీడల్లో నైపు ణ్యాలను పెంపొందించాలని ముఖ్యమంత్రి కప్ 2024 క్రీ డా పోటీలు నిర్వహిస్తుందని, ఈ క్రీడల్లో భాగంగా కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలను మండలంలోని ప్రతీ గ్రామం లో క్రీడా పోటీలు 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు, మరియు 18 సంవత్సరాల లోపు బాలబాలికలకు ,18సం వత్సరాలు పైబడిన యువతీ యువకులకు ఈ నెల 7,8 తేదీలలో పోటీలు గ్రామ స్థాయిలో నిర్వహించాలని, గ్రామ స్థాయి క్రీడా పోటీల్లో విజేతలుగా మూడు విభాగాల నుండి క్రీడాకారుల వివరాలను మండల స్థాయికి ఈ నెల 10లోపు మండల క్రీడా పోటీల నిర్వహణ అధికారి ఎలేశ్వర్ రావు కు పంపాలని ఏమైన సందేహాలు ఉంటే 9989170936 ను సంప్రదించాలి అన్నారు . గ్రామాల్లో విజేతలు గా నిలిచిన వారికి మండల స్థాయిలో ఈనెల 11 ,12 తేదీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు ఉంటాయని మండల స్థాయిలో గెలుపొందిన విజేతలను అన్ని విభాగాల నుండి జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామాలలోని బాల బాలికలు, యువతి యువకులు సద్వినియోగం చేసుకొని క్రీడా పోటీ లకు ముందుకు రావాలన్నారు.ఉత్సాహ వంతులైన వారు వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి కన్వీన ర్ ఎంపీడీవో .బి యాదగిరి, సభ్యు లు తహసిల్దార్ కృష్ణ మోహన్ రావు , మండల విద్యాధికారి మాధవరెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్,మండల పంచా యతిఅధికారి ఖాజా మొయినొద్దీన్ పాల్గొన్నారు.

సిర్గాపూర్ పీ.హెచ్.సి ముందు ఆశ వర్కర్ల ఆందోళన

- పెండింగ్లో ఉన్నా ఆశ వర్కర్ల డబ్బులు చెల్లించాలని ఆందోళన

సిర్గాపూర్ డిసెంబర్ 02(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఆశ వర్కర్లకు పెండింగ్లో ఉన్న, లేప్రోసి పోలియో డబ్బులు చెల్లించాలని సిర్గాపూర్ పీ. హెచ్.సి ముందు సోమవారం నిరసన చేసి మెడికల్ ఆఫీసర్ ప్రతిభకు వినతి పత్రం ఇవ్వ డం జరిగింది. ఈ సందర్భంగా సి.ఐటి.యు ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లా డుతూ... ఆశ వర్కర్లకు పల్స్ పోలియో లేప్రోసి పెండింగ్లో ఉన్నా డబ్బులు చెల్లించిన తర్వాతే కొత్త సర్వేలు చెయ్యించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 2 నుండి ప్రభుత్వం లేప్రోసి సర్వే చెయ్యాలని ఆశ వర్కర్లకు జిల్లా అధికారులకు చెప్తున్నారు, ట్రైనింగులు కూడా ప్రారంభించారు. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం ఆపాలని, లేప్రోసి పోల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలని డిమాండ్ చేశారు . పెండింగ్ డబ్బులు చెల్లిస్తే తప్ప కొత్త పనులు చెయ్యబోమని ఆశ వర్కర్లు డిమాండ్ చెయ్యడం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ అధ్యక్షురాలు భారతి, కె.అంబిక, సయావ్వ, నాగమణి, లక్ష్మీ, హేమలత, తదితర ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

- ఘనంగా ఆరోగ్య ఉత్సవాలు

మెదక్ (ప్రజాజ్యోతి)మెదక్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ట్రాన్స్ జెండర్ క్లినిక్ సూపర్డెంట్ శివ దయాల్ ప్రారంభించారు. సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెడికల్ ప్రిన్సిపల్స్ ర వీందర్ కుమార్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కలాదేవి ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సం వత్సర కాలం పూర్తికానున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ప్ర జాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్య ఉత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వర్చువల్ పద్ధతిలో పారామెడికల్, నర్సింగ్ స్కూల్, ట్రాన్స్ జెండర్ క్లినిక్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను, మైత్రి మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్ర మార్క ప్రారంభించగా, స్థానికంగా జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ట్రాన్స్ జెండర్ క్లినిక్ సూపర్డెంట్ శివ దయాల్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమలాదేవి, డి సి హెచ్ ఎస్ సూపరిండెంట్ శివ దయాల్ , ప్రొఫెసర్ శాంత కుమారి,, గైనకాలజిస్ట్ హెచ్ ఓ డి శాంత కుమారి, వైస్ ప్రిన్సిపల్ వాణి పద్మజ వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

రామకోటి సంస్థ ఆధ్వర్యంలో పోలి పాడ్యమి దీపారాధన

- కార్తీకమాసం చివరి రోజు పోలి పాడ్యమి దీపం శ్రేష్టం
- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

రాయపోల్ డిసెంబర్ 2 ప్రజా జ్యోతి కార్తీకమాసం నెల రోజుల పాటు రామకోటి సంస్థ ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం మహాశివునికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం చివరి రోజైన పోలి పాడ్యమి సందర్భంగా ప్రవహించే నది తీరనా గంగలో అరటి డోప్పలో దీపాలు వెలిగించి నదిలో వదిలిపెట్ట డం శ్రేష్టమని సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు సోమవారం పాండవుల చెరువు లో వదిలిపెట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కోటి పుణ్యాల ఫలితమే ఈ కార్తీకమాసం అన్నారు. శివునికి శ్రేష్ఠమైన ఈ మా సం అంతా కూడ అన్ని దేవాలయాలకు భక్తులు కార్తీక దీపారా ధన చేసి భగవంతుణ్ణి వేడుకున్నరన్నారు. నది తీరనా ఈరోజు దీపం సమర్పించడం శ్రేష్టం అన్నాడు.

ఉపాధ్యాయులు అందరూ దేవునితో సమానం..

-మెదక్ డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ రమేష్..

కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 2 మంచి మనసు ఉండి పది మంది మేల్కొనే వ్యక్తులు దేవునితో సమానం అని అదేవిధంగా ఉపాధ్యాయ వ్యక్తులు కూడా మంచి మనసుతోనే పిల్లల్ని గొప్ప గా తయారు చేస్తారు కాబట్టి ఉపాధ్యాయులు దేవునితో సమా నమని మెదక్ డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ రమేష్ అన్నారు. సోమ వారం మండలంలోని వెంకట్రావుపేట ఎల్ఎఫ్ఎం ప్రధానో పాధ్యాయుడు బీస ప్రసాద్ రావు ఉద్యోగ విరమణ కార్యక్రమం రాయిలపూర్ నర్సింగారావు ఫంక్షన్ హాల్ లో జరగగా ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డైట్ ప్రిన్సి పాల్ రమేష్ మాట్లాడుతూ.. పశుతత్వమున్న పిల్లల్ని మనిషిగా మార్చగలుగుతమని, ఉపాధ్యాయులందరూ మంచి మనసుతో పిల్లల్ని మంచిగా తయారు చేయాలి అన్నారు. చాలామంది పిల్లల్ని మంచి వైపు మళ్ళించినటువంటి వ్యక్తులు ఉపాధ్యా యులన్నారు. ప్రసాద్ రావు సామాన్యుడు వ్యక్తిత్వ భావి తక్కువ గా మాట్లాడే వ్యక్తి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి ఎంఈఓ బాలరాజ్, చిలప్ చెడ్ ఎంఈఓ విఠల్, శివం పేట్ ఎంఈఓ బుచ్చ నాయక్, వెంకట్రావుపేట్ మాజీ సర్పంచ్ నాజియా సుల్తానా, వారి కుటుంబ సభ్యులు మరియు మెదక్ జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్, ఎమ్మార్సీ సిబ్బంది, పిఆర్టియు, టీఎస్ యుటిఎఫ్, టాపస్, ఎస్టిఎఫ్, ఉపాధ్యాయ జిల్లా సభ్యులు, మండల సభ్యులు,కౌడిపల్లి, చిలప్ చెడ్,నర్సాపూర్ మండలాలకు చెందిన కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వన దుర్గమ్మకు బీరువా బహుకరణ

- అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ నాయిని సునీత వెంకట్ గౌడ్

కొల్చారం ప్రజాజ్యోతి, డిసెంబర్ 2 : మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ప్రసిద్ధ ప్రఖ్యాతిగాంచిన శ్రీ ఏడుపా యల వన దుర్గ భవాని ఆలయానికి కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాయిని సు నీత వెంకట్ గౌడ్ అమ్మ వారి ఆలయానికి సోమవారం రోజు బీరువా బహుకరించారు. ఈ సందర్భంగా సునీత వెంకట్ గౌడ్ మాట్లాడుతూ. ఆలయ అర్చకులు శంకర్ శర్మ కోరిక మేరకు అమ్మవారి ఆభరణాలు పూజా సామాగ్రి వివిధ వస్తువులు భద్రపరచడం కోసం ఈ బీరువా బహుకరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అతని వెంట ఆలయ అర్చకులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మన్నె సాయిరాం ఏకగ్రీవంగా ఎన్నిక

మోమిన్ పేట్ డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి)

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ సోమవారం మన్నె సాయిరాం కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మన్నె సాయిరాం మాట్లాడుతూ తనపై నమ్మకంతో వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ కు మరియు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి కు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు ప్రియా రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వంటేపాక శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

75 లక్షలతో పరిగి పట్టణాభివృద్ధి

- ప్రతి వార్డ్ కు 3 లక్షల చొప్పున 45 లక్షలు
- మున్సిపల్ 15వ ఆర్థిక సంవత్సర నిధుల ద్వారా పార్కులు నర్సరీలు ఏర్పాటుకు 30 లక్షలు
- పరిగి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆమోదం

పరిగి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి):
పరిగి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సోమవారం మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్ అధ్యక్షతన, వైస్ చైర్మన్ కల్లు ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిల్ తోపాటు కో – ఆప్షన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సాధారణ సమావేశంలో రూ. 75 లక్షలతో అండర్

డ్రైనేజీ సిసి రోడ్ల పనులకు గాను ప్రతి వార్డ్ కు 3 లక్షల చొప్పున 45 లక్షల రూపాయలతో పాటు మున్సిపల్ 15వ ఆర్థిక సంవత్సర నిధుల ద్వారా పార్కులు నర్సరీలు ఏర్పాటు చేయుటకు 30 లక్షల రూపాయలతో పట్టణాభివృద్ధికి పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, వైస్ చైర్మన్ కల్లు ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ వెంకటయ్య కౌన్సిల్, కోఆప్షన్ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవ తీర్మానము ను ఆమోదించారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు పురపాలక అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర బస్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలు

–మాజీ ఎంపీటీసీ ఆర్ఎంపి వైద్యుడు ప్రవీణ్ కుమార్ కృతజ్ఞతలు చెప్పిన పాఠశాల సిబ్బంది

తాండూర్ డిసెంబర్ 2ప్రజా జ్యోతి :–
తాండూర్ మండలం కరణ్ కోట్ గ్రామంలోని వడ్డెర బస్తి పాఠశాల విద్యార్థులకు

కరన్ కోట్ మాజీ ఎంపిటిసి, ఆర్ఎంపి వైద్యుడు ప్రవీణ్ కుమార్ రాత పుస్తకాలను అందజేశారని వడ్డెర బస్తి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరన్ కోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు పౌష్టికాహారాన్ని కూడా అందించే బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పాటు ఉన్నత స్థాయికి చేరుకునేలా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు నారాయణమ్మ, వీరేషం, గ్రామ యువకులు పాల్గొన్నారు.

బషీరాబాద్ మండల్ నూతన ఎస్ఐని ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ పార్టీయువ నాయకుడు పట్లోళ్ల విశ్వనాథ రెడ్డి

బషీరాబాద్ డిసెంబర్02 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలానికి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ పి శంకర్ ని సోమవారం రోజు పోలీస్ స్టేషన్ నందు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు విట్టల్ రెడ్డి దళం అధ్యక్షుడు పట్లోళ్ల విశ్వనాథ రెడ్డి కుటుంబ సభ్యులు ,మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాల్వా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్

పరిగి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి):
పరిగి పట్టణంలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఆర్ స్వాగత్ రెస్టారెంట్, బాంకెట్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఎమ్మెల్యేను రెస్టారెంట్ యజమాన్యం శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఇందిరమ్మ పథకంతో పేదవాడికి ఐదు లక్షల సహాయం

-రూ 3కోట్ల 22లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం
-కరణ్ కోటలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన
-50వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసాం
-బెల్కటూరు వంతెన నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తాం
-ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూర్ డిసెంబర్ 2 ప్రజా జ్యోతి :–
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి కావస్తున్న తరుణంలో ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తూనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రోజు తాండూరు మండలంలోని ఓగిపూర్, కరన్ కోట్, బెల్కటూరు, గౌతాపూర్ తదితర గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే పులు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు సిసి రోడ్లు డ్రైనేజీ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలలో ఎమ్మెల్యే మాట్లాడుతూఏడాది కాలంలోనే వ్యవసాయానికి రూ. 54 ,280 కోట్లు ఖర్చుచేసిన ఏకైక రైతు ప్రభుత్వమని గుర్తు చేశారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు , సన్నరకం వడ్లు పండించిన రైతులకు రూ 500 బోనస్ ఇచ్చిన ఘనత కూడ ఏ రాష్ట్రంలో చేయలేదన్నారు.బషీరాబాద్ మండలం నుండి కరణ్ కోట్ వరకు రోడ్ పనులు వేగవంతం అవుతాయని చెప్పారు. గత ప్రభుత్వంలో చేసిన అప్పులకు రూ 60 వేల కోట్ల రూపాయలు వడ్డీ కట్టినప్పటికీ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. గృహ జ్యోతి,మహా లక్ష్మి పథకం

ద్వారా మహిళలకు మేలు జరుగుతుందన్నారు.త్వరలోనే లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగుతుందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కుల గణన అనేది చారిత్రాత్మకమైన నిర్ణయమని పేర్కొన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం కోసం రూ 400 కోట్ల నిధులు మంజూరు చేయించామన్నారు. ప్రజా ప్రభుత్వంలో మహిళ సంఘాలకు పూర్వ వైభవం తీసుకురావడం కోసం కృషి చేస్తుందన్నారు. ఏడాది పాలనలో నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు . ప్రభుత్వపాఠశాలలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం మెను ప్రకారం అందించాలన్నారు.భోజనంలో ఏ విధమైన నాణ్యత లోపించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా కరన్ కోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులచె కాసేపు ముచ్చటించారు. ఎవరికి ఇబ్బంది కలిగిన తనకు ఫోన్ చేయాలంటూ పదవ తరగతి విద్యార్థులకు స్వయంగా ఎమ్మెల్యే ఫోన్ నెంబర్ నే చెప్పేశాడు. విద్యార్థులకు సమయానుకూలంగా బస్సు సర్వీసు నడవడం లేదంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో డిపో మేనేజర్ తో మాట్లాడి సమయానికి బస్సు వచ్చేలాగున చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ శరణు బసప్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగప్ప,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, గౌడి రాములు మాజీ ఎంపిటిసి రాజ్ కుమార్, గౌతాపూర్ రాజు రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, నారాయణ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ ,స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరి హాజరు కావాలి

– ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి
– వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 02(ప్రజా జ్యోతి):
ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, ప్రజా వాణి పిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి

కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఆసరా పెన్షన్, భూ సమస్య లపై (128)ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్య పథకాలకు జిల్లా అధికారులు ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు లక్ష్యాలను పూర్తిచేసేందుకు కృషి చేయాలని అన్నారు.
ముందుగా పర్మిషన్ తీసుకోకుండా గురుకుల స్కూల్స్, కాలేజీలలో, పాటశాలలో ఎవ్వరిని కూడా అనుమతించరాదని, అనుమతి లేకుండా ఎవరైనా గురుకుల స్కూల్స్, కాలేజిలలో ప్రవేశించడం జరిగితే సొసైటి రూల్స్ కు విరుద్ధమని ,కాబట్టి ఎవ్వరిని కూడా అనుమతించరాదని హెచ్చరించారు. సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రి ని వేగవంతం చేయాలనీ అధికారులకు ఆదేశించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి అంగన్వాడీలు, పాఠశాలలు, రెసిడెన్సి పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో ఎలాంటి చిన్న లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. అన్ని పాఠశాలలో సంక్షేమ వసతి గృహాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని సజావుగా అమలు చేయాలనీ అధికారులకు ఆదేశించారు. సి.ఎం.కప్ క్రీడలను డిసెంబర్ 7వ తేదీ నుండి 21వ తేదీ వరకు

చేపడుతున్నందున ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. డిసెంబర్, 7వ తేదీ నుండి 8వ తేదీ వరకు గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడలు నిర్వహి%ూ%చాలని, అదే నెలలో 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలోను, 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో జరిగే అన్ని అంశాలపై దృష్టి సారించి ప్రత్యేక చొరవ చూపించాలని అన్నారు. ముఖ్యంగా సంబంధిత శాఖల అధికారులు కిందిస్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఎక్కడ సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్, ట్రైని కలెక్టర్ ఉమా హారతి, ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ ఫౌండేషన్ రెండవ దశ పుస్తకాలు పంపిణీ

–జి. రమేష్ పరిగి మెంటర్

పరిగి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి):
మండల ప్రజా పరిషత్ కడ్లపూర్ పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్ వారు రెండవ దశ పుస్తకాలను విద్యార్థులకు అందించడం జరిగింది. ప్రతి సంవత్సరం రెండుసార్లు విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎన్ పుస్తకాలను అందించడం వల్ల

విద్యార్థులు బేసిక్ నేర్చుకోవడానికి ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ప్రతి సంవత్సరం రెండుసార్లు ప్రభుత్వ పాఠశాలలకు శిక్షణ ఫౌండేషన్ వారు ఎఫ్ ఎల్ ఎన్ పుస్తకాలను అందించడం చాలా సంతోషకరమని కడ్లపూర్ ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఫౌండేషన్ సీనియర్ మెంటార్ రాజు, పరిగి మెంటార్ జి రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రాకేష్ పాల్గొన్నారు.

ఎస్సీ బాలికల హాస్టల్ సందర్శించిన తహశీల్దార్ వెంకటేష్

బషీరాబాద్ మండల కేంద్రములో సోమవారం రోజు ఎస్సీ బాలికల హాస్టల్ తహశీల్దార్ వెంకటేష్ అకస్మాత్తుగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంలో తహశీల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం వండి

పెట్టాలని అన్నారు. రోజు మెనూ ప్రకారంగా విద్యార్థులకు వండి పెట్టాలని సూచించారు. బియ్యం శుభ్రంగా చేసి వంట పాత్రలు నీటుగా ఉండాలని వంట చేసే ఏజెన్సీలకు తెలిపారుఏమైనా సమస్యలు ఉన్నాయని విద్యార్థులని అడిగి తెలుసుకోవడం జరిగింది.

గంజాయితో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ కొరియోగ్రాఫర్

శేరిలింగంపల్లి,డిసెంబర్ 02)(ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని కొండాపూర్‌లో డ్రగ్స్ పార్టీని భగ్నం చేశారు పోలీసులు. ఓ ఓయో రూమ్‌లో ఆదివారం అర్ధరాత్రి పార్టీ జరుగు తుండగా సమాచారం అందుకున్న పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా రైడ్స్ నిర్వహించారు.డ్రగ్స్ పార్టీలో పాల్గొన్న నలుగురిని అరెస్ట్ చేశారు. అరెస్టయినవారిలో డీ కొరియోగ్రాఫర్ కన్న మహంతితో పాటు.. ఆర్కిటెక్చర్ ప్రియాంకరెడ్డి ఉన్నారు.వీరితో పాటు గంగాధర్, షాకీ అనే మరో ఇద్దరిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకొచ్చి పార్టీ చేసుకుం టుండగా పోలీసులు వీరిని అరెస్టు చేసినట్టు తెలుస్తుంది,వారి నుంచి 4 లక్షల 80 వేల విలువైన 8 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్ స్వాధీనం చేసుకున్నట్టు మాదాపూర్ డీసీపీ వినీత్ కుమార్ వెల్లడించారు.

ప్రజా జ్యోతి ఎఫెక్ట్..

పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో కోతుల బెడద వార్తకు స్పందన

అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి)
రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు లో కోతుల బెడదతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో ప్రజా జ్యోతి తెలుగు దినపత్రికలో సోమవారం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో కోతుల బెడద అనే శీర్షికన వార్త కథనం ప్రచురితమైంది. ఈ వార్త కథనానికి స్పందించిన పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని వార్డుల్లో కోతుల బెడద ఉన్న మాట వాస్తవమేనని కోతుల బెడద ఉన్న వార్డుల్లో మున్సిపల్ సిబ్బంది దశలవారీగా ఒక్కో ప్రాంతంలో కోతులను పట్టుకొని తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు.

మహిళా కానిస్టేబుల్ దారుణ హత్య

అక్క పాలిట కాలయముడైన తమ్ముడు

కులాంతర వివాహం చేసుకోవడమే ఆమె చేసిన నేరమైంది

అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 2(ప్రజా జ్యోతి)
కులాంతర వివాహం చేసుకోవడమే ఆమె పాలిట శాపంగా మారింది. తోడబుట్టిన సోదరుడే దారి కాచి తోబుట్టువును కడతేర్చిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది.బంధువులు

విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం రాయపోలు గ్రామానికి చెందిన నాగమణి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తుంది. ఈ క్రమంలో గత నవంబర్ నెలలో రాయపోలు గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తిని కులాంతర వివాహం చేసుకోవడం జరిగింది. నాగమణి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తించడంతో వివాహం అనంతరం భార్యాభర్తలిద్దరూ హయత్ నగర్ లోని నివాసం ఉంటున్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో భార్యాభర్తలు ఇరువురు తమ స్వగ్రామం రాయప్రోలు కు వెళ్లారు.తిరిగి ఉదయం నాగమణి భర్త విధులకు వెళ్లిపోగా పది నిమిషాల తర్వాత నాగమణి డ్యూటీ కి వెళ్లేందుకు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు తన స్కూటీపై బయలుదేరింది.ఈ క్రమంలో మన్యగూడ సమీపంలోకి రాగానే వెనుక వైపు నుండి నాగమణి తమ్ముడు పరమేశ కారుతో బలంగా ఢీకొట్టాడు. దీంతో స్కూటీ పైనుండి క్రింద పడ్డ నాగమణిని పరమేశ కత్తితో మెడపై నరకడంతో నాగమణి ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచింది. కాగా గతంలో నాగమణికి మరో వ్యక్తితో వివాహమైనట్లు, కుటుంబ కలహాల నేపథ్యంలో విడాకులు తీసుకున్నట్లుగా తెలుస్తుంది. తల్లిదండ్రులు లేని నాగమణిని సోదరుడు పరమేశ, అక్క బావ కుటుంబ సభ్యులు ఎవరు ఆమె బాగోగులు పట్టించుకోలేదని 2021 సంవత్సరంలో మహిళా కానిస్టేబుల్ గా ఉద్యోగం వచ్చిన తర్వాత తమ్ముడు పరమేశ చిన్నగా మాటలు కలిపాడని నాగమణి తనతో చెప్పిందని బంధువులు తెలిపారు.రాయపోలు గ్రామానికి చెందినతన చిన్ననాటి స్నేహితుడు శ్రీకాంత్ అనే వ్యక్తిని నాగమణి నవంబర్ 10న ప్రేమ వివాహం చేసుకున్నారు. వివాహం చేసుకున్న రోజే నాగమణి శ్రీకాంత్ ను చంపుతానని పరమేశ బెదిరించాడని బంధువులు ఆరోపించారు. లోకంలో ఎంతమంది కులాంతర వివాహం చేసుకోవడం లేదని ఆ కారణంతోనే నిండు ప్రాణాలను బలి తీసుకుంటాడా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిందితుడు పరమేశను కఠినంగా శిక్షించాలని బంధువులు డిమాండ్ చేశారు. నాగమణి తల్లిదండ్రులు ఆమె పేరు మీద ఎకరం భూమి రాసి ఇచ్చారని, భూమిపై తనకు హక్కు వద్దని బాండ్ పేపర్ రాసివ్వాలంటూ పరమేశ నాగమణిపై ఒత్తిడి తీసుకువచ్చాడని అందుకు నాగమణి నిరాకరించడంతో ఈ హత్యకు పాల్పడ్డట్లుగా తెలుస్తుంది.ప్రస్తుతం నాగమణి హత్యకు పాల్పడ్డట్లుగా భావిస్తున్న ఆమె సోదరుడు పరమేష్ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లుగా తెలుస్తుంది. పోస్టుమార్టం నిమిత్తం నాగమణి మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

నిందితుడు పరమేష్

మక్త మహబూబ్ పేట్ పాఠశాలలో ఎంబిసి ఛైర్మెన్ జేరిపేట్ జైపాల్ సందర్శన

శేరిలింగంపల్లి,డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్ పేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల స్థితిగతుల ను తెలుసుకోవడం కోసం తెలంగాణ రాష్ట్ర ఎం.బి.సి ఛైర్మెన్ జెరిపేటి జైపాల్ పాఠశాలలో పర్యటించారు. పేద మధ్యతరగతి కుటుంబం ప్రభుత్వ పాఠశాలలో తప్పా ప్రైవేట్ స్కూల్ కి పంపించే స్తోమత లేని కారణంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కి నాణ్యమైన విద్య ను అందించాలని సంకల్పం తో కాంగ్రెస్ పార్టీ ఆదిశగా అడుగులు వేస్తుందని దానికి ఉపాధ్యాయుల కృషి అవసరం అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.అలాగే అక్షయ పాత్ర ద్వారా విద్యార్థులకి రుచి కరమైన భోజనం అందిస్తున్న సంస్థకి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమంలో కవిరాజ్, చంద్రయ్య,నాగసాయిలు తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ సభకు వేలాదిగా తరలి వెళ్దాం

చొప్పదండి నియోజకవర్గం నుండి పెద్దపల్లికి దండుగా తరలిరావాలి
ప్రభుత్వ సంక్షేమ పథకాలే మన నినాదం
గ్రామస్థాయి నుండి ప్రతీ కార్యకర్త బాధ్యతతో తరలివచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి
ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి): గంగాధర మండలం మధుర నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

ఏడాదికాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న విజయోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 4వ తేదీన నిర్వహిస్తున్న సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలంగాణ ఆశాదీపం రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్టు తెలిపారు.

చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో నుండి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలే నిదానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

చొప్పదండి 13 వార్డులో వాటర్ ట్యాంక్ కింద ఉన్న టేకు చెట్లను తొలగించాలి

చొప్పదండి, డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి): చొప్పదండి మునిసిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో గల మంచినీటి వాటర్ ట్యాంక్ కింద ఉన్న టేకు చెట్లు తొలగించాలని జిట్ట కుమార్ ప్రజావాణి లో జిల్లా అడిషనల్ కలెక్టరు లక్ష్మీ

కిరణ్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. గత 25 సంవత్సరాల కిందట గ్రామపంచాయతీ కాలం లో వాటర్ ట్యాంక్ కింద టేకు చెట్టు పెట్టారని ,అవి ఇప్పుడు ఏపుగా పెరిగి చుట్టూ ఉన్న ఇండ్లలోకి మండలు చేరి ఆకులు, కాయలు రాలుతున్నాయి. అలాగే టేకు చెట్ల కొమ్మలపై కాకులు నివాసం ఏర్పరచుకొని ఇంట్లో కుండలలో, డబ్బులలో, ట్యాంకులలో నిలువ ఉంచుకున్న నీటిలో కాకులు రెట్టలు వేస్తున్నాయి. అలాగే చెట్ల పై కోతులు గుంపులు గుంపులుగా చేరి ఇండ్లలో పప్పు ధాన్యాలు, వంట సామాగ్రి నీ చిందరవందనం చేస్తున్నాయి. వాడి వాటిని కొట్టడానికి ప్రయత్నిస్తే కరవడానికి పైకి వస్తున్నాయని తెలిపారు.కాగావాటర్ ట్యాంక్ నిర్మించి 40 సంవత్సరాలు అవుతోందని, ఈ చెట్ల కొమ్మల వల్ల ట్యాంకు చుట్టూ పగుళ్లు ఏర్పడి వాటర్ కారుతున్నదని ఇలాగే ఉంటే వాటర్ ట్యాంక్ కూలె ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏమైనా జరిగితే చుట్టూ పరిసర ఇళ్లపై పడితే భారీ ఆస్తి నష్ట జరిగేలా ఉందని పేర్కొన్నారు.

చొప్పదండి మండలంలో ప్రత్యేక పశు వైద్య శిబిరాలు

చొప్పదండి ,డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి): పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం, కోరుట్ల పశువైద్యశాల, జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ శశికాంత్ రెడ్డి తెలిపారు. జాతీయ సేవా పథకం లో భాగంగా డిసెంబర్ 4వ తేదీన గుమ్లాపూర్, రాగంపేట, సాంబయ్య పల్లి గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు. నిపుణులైన అధ్యాపక బృందం, పశు వైద్యులు వస్తున్న దృశ్య పశుపోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. జబ్బు పడిన పశువులకు చికిత్స, పశువులలో గర్భకోశ వ్యాధులు నిర్ధారణ-చికిత్స, చూడి పశువుల నిర్ధారణ పరీక్షలు, వివిధ రకాల శస్త్ర చికిత్సలు, నట్టల నివారణ, వ్యాధి నిరోధక టీకాలతో పాటు పశు పోషణ ,సంరక్షణ పై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.

రాష్ట్రం లో కొనసాగుతున్న నిర్బంధ పాలన

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

గోదావరిఖని , డిసెంబర్ 2(ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్రం లో నిర్బంధ పాలన సాగుతుందని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్

ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురుకుల బాట కార్యక్రమం చేపట్టారు.దీనిలో భాగంగా గోదావరిఖని మైనార్టీ హాస్టల్ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలల విద్యార్థులకు సరైనా వసతులు,భోజనం అందడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల తమ పార్టీ దృష్టికి తీసుకెళ్లారని, ఈ క్రమంలో కేటిఆర్ గురుకుల బాటకు పిలుపునిచారని,గురకులాల్లో విద్యార్థులు పరిస్థితి వారి స్థితిగతులని తెలుసుకునేందుకు వస్తే పాఠశాల అధికారులు అనుమతులు లేవంటూ మాట్లాడుతున్నారని మండి పడ్డారు.ఇది దుర్మార్గపు పాలనకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటి వరకు 48 మంది గురుకుల విద్యార్థులు మృతి చెందారని గుర్తు చేశారు.గురుకుల పాఠశాలల్లో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా పూర్తి భాధ్యత పాలకులు ,ప్రిన్సిపల్ వహించాలని లేని పక్షంలో నిర్బంధ పాలనకు ప్రజలనుండి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కల్వచర్ల కృష్ణ వేణీ,నాయకులు అచ్చే వేణు,ఎన్.మారుతి,చుక్క శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్,బోడ్డు రవీందర్,జడ్సన్,ఇరుగురాళ్ల శ్రావణ్,కిరణ్ జీ,రామారాజు,ఆవునూరి వెంకటేష్ చింటూ శ్రీకాంత్ పాల్గొన్నారు

కార్మికుల సొంతింటికల,ఆదాయపు పన్ను రద్దు చేయిస్తాం

గుర్తింపు సంఘం పూర్తి విఫలం.. రేపటి యువ వికాసం సభను విజయవంతం చేయాలి

ఐఎన్టియూసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

గోదావరిఖని , డిసెంబర్ 2(ప్రజాజ్యోతి): సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన కార్మికుల సొంత ఇంటి కల,పెర్క్స్ పై ఆదాయపు పన్ను రద్దు చేయిస్తామని ఐఎన్టియుసి సెక్రటరీ,కనీస వేతన సలహా మండలి రాష్ట్ర చైర్మన్,జనరల్ జనక్ ప్రసాద్ హామీ ఇచ్చారు.సోమవారం సింగరేణి ఆర్ జీవన్ జీడికే 11 ఇంక్లైన్ లో గేటు మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,కార్మికుల కృషి వల్ల ఎన్నడూ లేని విధంగా సింగరేణి లో అత్యధిక ఉత్పత్తి,ఉత్పాదక,లాభాలు గడించిందని,ప్రభుత్వం కూడా సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు.పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35-40 ఏళ్ల పెంపు,రామగుండంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్,800 మెగా వాట్ల పవర్ ప్లాంట్లు,ఒడిసా లో నైని ప్రాజెక్టు నిర్మాణం,స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటు,రూ.కోటి ప్రమాద భీమా,స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు,సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం,బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు.సింగరేణి కార్మికులకు గతంలో కన్నా ఎక్కువ రూ.796 కోట్లు లాభాలు ఇవ్వటం తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారం తో కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల నుండి రూ.5వేలు ఇప్పించామని,భవిష్యత్ లో కూడా రామగుండం లో 1000 క్వార్టర్లు తో గేటెడ్ కమ్యూనిటీని తరహా నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారు. గుర్తింపు సంఘం గా ఏఐటీయూసీ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.ఒకప్పుడు పోరాటాలు చేసే నాయకులు ఉంటే ఇప్పుడు పైరవీల కోసం ఆరాటే పడే నాయకులే ఉన్నారని ఎద్దేవా చేశారు.ఇటీవలే జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో ఒక్క డిమాండ్ కూడా అగ్రిమెంట్ చేయకుండా సూచన ప్రాయంగా అంగీకరించడం ఇందుకు నిదర్శనమన్నారు.11ఇంక్లైన్ వెల్ఫేర్ ఆఫీసర్ కార్మికులకు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు.యూనియన్ ఆర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం అధ్యక్షత న జరిగిన ఈ సమావేశం లో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి,ధర్మపురి,జనరల్ సెక్రటరీలు వంగ లక్ష్మిపతి గౌడ్,వికాస్ కుమార్,జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి దాస్,నాయకులు లింగస్వామి,జాయింట్ జనరల్ సెక్రటరీలు గడ్డం కృష్ణ,బత్తుల పోచయ్య,మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ పోతరబోయిన సమ్మయ్య యాదవ్,సెంట్రల్ సెక్రటరీలు మోసిన్,పుట్ట రమేష్,మండ రమేష్,బ్రాంచ్ సెక్రటరీలు గుండేటి శ్రీనివాస్,ఎదులాపురం శ్రీనివాస్,పిట్ సెక్రటరీ గాదె సంపత్,అల్లావుద్దీన్,తాటి రాజయ్య,సంపత్,రామస్వామి,కుమారస్వామి,హేమంత్, రాకేష్,ఆంజనేయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే మహిళా సాధికారత

మా ఊరి మహాలక్ష్మి ట్రస్టు సేవలు అభినందనీయం
గల్ఫ్ కార్మిక కుటుంబాలకు అండగా ఉంటాం
చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ,డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి): గంగాధర మండలం కొండయ్య పల్లి గ్రామంలో "మా ఊరి మహాలక్ష్మి" ట్రస్టు రేండ్ల శ్రీనివాస్ పద్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ల పంపిణీ కార్యక్రమానికి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చెందిన తుమ్మల హరెందర్ అనారోగ్యంతో చనిపోగా తన వంతు సహాయంగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా మా ఊరి మహాలక్ష్మి ట్రస్ట్ ఫౌండర్ రేండ్ల శ్రీనివాస్ పద్మను ఎమ్మెల్యే అభినందించారు. పదిమంది ఆడపిల్లలకు 5000 చొప్పున డిపాజిట్ చేసిన బాండులను అందజేశారు. మా ఊరి మహాలక్ష్మి ఫౌండేషన్ తరపున కొండయ్య పల్లె గ్రామంలో పుట్టిన ఆడపిల్లలకు గత ఏడు సంవత్సరాలుగా ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున ఫిక్స్డ్ డిపాజిట్ లను చేస్తున్నారు. ఫౌండేషన్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా పదిమంది ఆడపిల్లలకు ఫిక్స్ డిపాజిట్లను అందజేశారు. మహిళ సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే సత్యం అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కి వంట గ్యాస్ సిలిండర్లను ఇవ్వడం జరుగుతున్నదన్నారు. గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,వేముల భాస్కర్, జాగిరపు శ్రీనివాసరెడ్డి, సత్తు కనుకయ్య ,దుబ్బాసి బుచ్చయ్య, బూర్గు గంగన్న,రెండ్ల రాజిరెడ్డి,అట్లా రాజిరెడ్డి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణిత ప్రతిభ పాటవ పోటీల్లో ఆవునూరి బిందు రెండవ స్థానం.

సుల్తానాబాద్, డిసెంబర్ 2(ప్రజా జ్యోతి): జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత

పాఠశాలలో నిర్వహించిన తెలుగు, గణిత పాటవా పోటీలను నిర్వహించగా, మండలంలోని రాముని పల్లి గ్రామానికి చెందిన ఆవునూరి బిందు మండలంలో రెండవ స్థానంలో రాణించింది. ఈ సందర్భంగా ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య మెరిట్ సర్టిఫికెట్ను ప్రధానం చేశారు.

శుద్ధి తో సరిపుచ్చుతారా .. అభివృద్ధి చేస్తారా... ?

- ఏండ్లు గడుస్తున్నా ఆదిలోనే నిర్మాణం
- విడుదలైన నిధుల మూటేది... !
- కాంగ్రెస్ హయాంలోనైనా నిర్మాణం పూర్తయ్యేనా..
- అధికారులకు, నేతలకు విన్నవించిన ఫలితం శూన్యం

హుజురాబాద్, డిసెంబర్ 2, ప్రజా జ్యోతి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబా పూలే ల స్మారకార్థం హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అన్నీ అడ్డంకులే. ప్రజా జ్యోతి దినపత్రికలో "అంబేద్కర్ భవన నిర్మాణానికి మోక్షమెప్పుడో" అనే శీర్షిక ప్రచురితమైన వార్తా కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు ఆ స్థలాన్ని సోమవారం శుభ్రం చేశారు. అయితే శుద్ధిచేసి చేతులు దులుపుకుంటారా.. నిర్మాణం చేపడతారా.. ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏండ్లు గడుస్తున్నా నిర్మాణం నేటికీ ఆది లోనే ఉంది. ప్రజలు, దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు అటు అధికారులకు, ఇటు ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఇప్పటివరకు నాలుగు పర్యాయాలు నిధులు మంజూరు చేసిన నిర్మాణం మాత్రం ముందుకు సాగడం లేదు. దేశం చూపు పడేలా అత్యంత ఖరీదైన ఉప ఎన్నికలు జరిగిన హుజురాబాద్ ప్రాంతంలో వివిధ కుల సంఘాల భవనాలు నిర్మాణం దాదాపు పూర్తి కావస్తున్న పది సంవత్సరాల క్రితం ప్రారంభమైన అంబేద్కర్, పూలే భవన నిర్మాణం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా నిలిచిపోయింది. ఉప ఎన్నిక సమయంలో హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించిన నేతలకు అంబేద్కర్ భవన నిర్మాణం కనిపించలేదా అని ఈ ప్రాంత

ప్రజలు నేటికీ ప్రశ్నిస్తూనే ఉన్నారు.

- నిధులు ఉన్న నిర్మాణం సాగడం లేదు

అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్న చందంగా నిధులు ఉన్నప్పటికీ నిర్మాణం మాత్రం ముందుకు సాగడం లేదు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ నిధుల నుండి కోటి రూపాయల నిధులను భవన నిర్మాణం కోసం విడుదల చేసినప్పటికీ ఇరవై ఒక్క లక్ష రూపాయల నిధుల ను వినియోగించి పనులు చేసిన అనంతరం అనివార్య కారణాలవల్ల సదరు కాంట్రాక్టర్ తాను ఈ నిర్మాణం చేపట్టలేనని కాంట్రాక్టును వదులుకున్నాడు. నాటి నుండి నేటి వరకు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్న పనులు జరగడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఈ విషయంపై దృష్టి సారించి మధ్యలో నిలిచిపోయిన నిర్మాణ పనులను పునరుద్ధరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

- ఏండ్లు గడుస్తున్న పూర్తి కాని నిర్మాణం

2018లో దళిత సంఘాల పోరాటంతో ప్రస్తుత బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కరీంనగర్ ఎంపీగా ఉన్న సమయంలో భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయల నిధులను కేటాయించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మరో మూడు సార్లు ఈ భవన నిర్మాణానికి నిధులు కేటాయించారు. అప్పటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ చొరవతో పనులు ప్రారంభమైనప్పటికీ మధ్యలోనే నిలిచిపోయాయి.

- జిల్లా మంత్రులు స్పందించి నిర్మాణానికి సహకరించాలి
- వేల్పుల ప్రభాకర్, దళిత సంఘాల నాయకులు

జిల్లా మంత్రులు స్పందించి అంబేద్కర్, పూలే భవన నిర్మాణానికి సహకరించాలి. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించడం లేదు. ఈ విషయంపై హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ చొరవచూపి భవన నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలి.

- నియోజకవర్గ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది
- తునికి సమ్మయ్య, దళిత సంఘాల నాయకులు

హుజురాబాద్ బస్టాండ్ కు అతి సమీపంలో అంబేద్కర్, పూలే భవన నిర్మాణం చేపడితే హుజురాబాద్ పట్టణ ప్రజలతోపాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. స్టడీ సెంటర్ ఏర్పాటు చేస్తే పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ఉపయోగకరంగా మారుతుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి భవన నిర్మాణానికి కృషి చేయాలి.

టెట్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 2, (ప్రజాజ్యోతి) విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు

సిద్ధమవుతున్న టెట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులను టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో అల్ఫోర్స్ విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఐఐటి నీటిలో శిక్షణ ఇచ్చిన మాదిరిగానే టెట్ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన క్యాంప్ ఆఫీస్ లో టెట్ శిక్షణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు నియోజకవర్గాల పర్యటించిన పర్యటనలో భాగంగా నిరుద్యోగులకు అందుబాటులో ఉచితంగా ఆల్ ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50 వేల మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అందులో 56 కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు. అలాగే కరీంనగర్ చెందిన యువత కోసం టెట్ అభ్యర్థులకు ఉపయోగపడేలా వీఎన్ఆర్ క్లాసెస్ పేరుతో తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా తరగతులు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో తరగతులు ఉంటాయన్నారు. ఎందుకోసం అభ్యర్థులు డిసెంబర్ 3,4 తేదీలలో ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులను ఎంపిక చేసి తరగతులు నిర్వహిస్తామని ఆయన వివరించారు. ఎందుకోసం హైదరాబాదు నుంచి సీనియర్ ఫ్యాకల్టీ తో తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. ఎందుకు సహకరించిన కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకులు సత్యం టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ తరగతులు ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటల వరకు తరగతులు ఉంటాయని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బిఆర్ఎస్ నాయకుడు శ్రీపతి రెడ్డి మృతి బాధాకరం..

బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి శ్రీపతి రెడ్డి కృషి మరువలేనిది...
శ్రీపతి రెడ్డి మృతదేహం వద్ద ఘన నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు..

చిగురుమామిడి డిసెంబర్ 02:(ప్రజాజ్యోతి) భారత రాష్ట్ర సమితి నాయకుడు,తాజా మాజీ వార్డు సభ్యుడు కూతురు శ్రీపతి రెడ్డి గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని,పార్టీ అభివృద్ధి కోసం గ్రామంలో ఎంతో కృషి చేశారని,వారి సేవలు మరువలేనివని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన తాజామాజీ వార్డు సభ్యుడు,బిఆర్ఎస్ నాయకుడు కూతురు

శ్రీపతి రెడ్డి గుండెపోటుతో మృతి చెందగా వారి మృతదేహంపై బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,పార్టీ మండల కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డిలు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీపతి రెడ్డి మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను తెలుసుకొని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ మక్బుల్ పాషా,బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమన్ల సత్యనారాయణ, మాజీమండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయిని మనోజ్,గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి వేణు,నాయకులు కూతురు శరబందన్ రెడ్డి,దొనపాటి కృష్ణారెడ్డి,కూతురు రాజిరెడ్డి,తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలకై ఎమ్మెల్యే కు వినతిపత్రం..

దమ్మపేట/ డిసెంబర్ 2(ప్రజాజ్యోతి):
చాలీచాలని వేతనాలతో కాలం వెళ్ళదీస్తున్న పంచాయితీ కార్మికులు సోమవారం అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ను ఆయన స్వగృహంలో

కలసి తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తమకు రావలసిన బకాయి వేతనాలు అందించి తమ కుటుంబాలను ఆదుకోవాలని కార్మికులు ఎమ్మెల్యే ను అభ్యర్థించారు. కార్మికుల సమస్యలపై స్పందించిన జారే , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ల దృష్టి కి తీసుకువెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పంచాయితీ కార్మికులు ఎదుర్కోంటున్న ఇబ్బందులపై రాబోయే అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల పరిధిలోని పంచాయితీ కార్మికులు , కార్మిక సంఘాల నాయకులు తధితరులు పాల్గొన్నారు.

నిద్య మెడికల్ అకాడమీ ఆధ్వర్యంలో మెటీరియల్ పంపిణీ

ఇల్లందు/ డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి) :
హైదరాబాదులోని నిద్య మెడికల్ అకాడమీ ఆధ్వర్యంలో నర్సింగ్ కు సంబంధించిన అన్ని

కోర్సుల మెటీరియల్ ను సోమవారం ఆ అకాడమీ చైర్మన్ ఎన్ జి. నాయక్ సూచనల మేరకు మేనేజర్ గాంధీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ గాంధీ మాట్లాడుతూ తమ మెడికల్ అకాడమీలో నర్సింగ్ కు సంబంధించిన అన్ని కోర్సులకు తక్కువ ఫీజులతో కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మొట్టమొదటి నర్సింగ్ కోర్సులకు కోచింగ్ ఇస్తున్న ఏకైక సంస్థ నిద్య మెడికల్ అకాడమీ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో నర్సింగ్ విభాగంలో మొదటి ర్యాంకు సాధించి తెలుగు రాష్ట్రాల్లో తమ మెడికల్ అకాడమీ సత్తా చాటుతూ అగ్రగామిగా నిలిచిందన్నారు. వరంగల్ లో 250, ఇల్లందులో 230, ఖమ్మంలో 300 మందికి ఉచిత మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ రేవతి, సభ్యులు శాలిని, గణేష్, అఖిల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

ఇల్లందు/ డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి) :
ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య గత కొన్ని రోజుల క్రితం మృతి చెందడంతో సోమవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆధైర్యపడవద్దని అండగా మేమున్నామని

భరోసా ఇచ్చారు. ఎలాంటి అవసరం వచ్చినా తాను ఉన్నానని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన కాకటి భార్గవ్

ఇల్లందు/ డిసెంబర్ 2(ప్రజాజ్యోతి) :
ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలంలో జరిగే అభివృద్ధి పనులకు సోమవారం

ఇల్లందు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ నాయకుడు కాకటి భార్గవ్ కలిశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ఏడాది పూర్తవుతున్నందున ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.

సిహెచ్ పి ఇంచార్జ్ ను సన్మానించిన ఉద్యోగులు

ఇల్లందు/ డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి) :
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సిహెచ్ పి విభాగంలో సోమవారం గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల పదోన్నతి పొందిన డిజిఎం (ఇ అండ్ ఎం) క్రిస్టఫర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ క్రిస్టఫర్ చాలా మృదు స్వభావి అని, ఉద్యోగులతో కలుపుకోలుగా ఉంటూ సంస్థ నిర్దేశించిన బొగ్గు రవాణాను ఎలాంటి ఆటంకం లేకుండా రక్షణతో పనిచేసి అందరి మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా క్రిస్టఫర్ భవిష్యత్తులో ఇదే పనితీరు కనబరిచి తోటి అధికారులు, ఉద్యోగుల మన్నలను పొంది మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పిట్ కార్యదర్శి నూనె శ్రీను, సహాయ కార్యదర్శి యాకుబ్, నాయకులు మనీ రవీంద్ర, వీరస్వామి, దాట్ల శ్రీకాంత్, మొసిన్, ముఖేష్, కిషోర్, సమ్మయ్య, శ్వేత, రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు కొండపల్లి శ్రీనివాస్, యాకూబ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రెవెన్యూ శాఖ మంత్రి
ఎమ్మెల్యే కోరం సతీమణిని పరామర్శించిన మంత్రి

టేకులపల్లి/ డిసెంబర్02 (ప్రజాజ్యోతి) :
టేకులపల్లిమండలంలో రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనుకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలసి విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా

మొత్తం 15.38 కోట్ల అంచనా వ్యయం తో చేపట్టనున్న పలు బిటీ రోడ్ల పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. మొదటగా సింగ్య తండా నుండి గొల్లగూడెం వెళ్ళు 2.2 కిలోమీటర్ల రహదారి, ఎర్రాయి గూడెం గ్రామం నుండి చింతలకట్ట గ్రామం వరకు రహదారి,దాసుతండా నుండి ఎర్రబోడు వరకు 3.8 కి.మీ రహదారి పనులకు, ఓడ్డుగూడెం పంచాయతీ రోడ్డు నుండి జంగాలపల్లి వయా బర్లగూడెం వరకు నాలుగు కిలో మీటర్ల రహదారి, పెద్ద చర్లపల్లి గ్రామం వరకు, గంగారం నుండి ఉలవచిలక గ్రామం వరకు నిర్మించనున్న ఎస్ టి ఎస్ టి ఎఫ్ నిధులు 15.38 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పోగులేటి మాట్లాడుతూ శంకుస్థాపన చేసిన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. కాంట్రాక్టర్లు రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలన్నారు. రానున్న పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం చేపడతామన్నారు. అర్హులైన పేదవారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. దీనిలో భాగంగా మొదటి విడతగా స్థలం ఉండి ఇంటి నిర్మాణానికి ఆర్థిక స్తోమత లేని పేదవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు. గంగారం గ్రామంలో వున్న ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహాన్నిమంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా మంత్రి వసతి గృహంలో వంటశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం కల్పిస్తున్నారా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హెడ్ మాస్టర్ ను ఆదేశించారు. వసతి గృహంలో పరిశుభ్రత పాటించాలన్నారు.విద్యార్థులకు బెడ్లు ఉన్నాయా, వారికి చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యల పరిష్కారానికై ప్రజలు తెచ్చిన దరఖాస్తులను మంత్రి

స్వీకరించి దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా టేకులపల్లి తహసీల్దారు భవాని ని ఆదేశించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణిని వారి స్వగృహం నందు కలిసి పరామర్శించి కోరం లక్ష్మికి ధైర్యం చెప్పారు. ఈ పర్యటనలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లెనినా, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్,నళిని, ఎమ్మార్వో నాగోభవాని, ఎంపీడీవో రవీంద్రరావు, ఎంపీ ఓ గణేష్ గాంధీ, ఏపీవో కాలాంగి శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్సీ మహేందర్, టేకులపల్లి ఎ.ఈ దేవా, బొమ్మనపల్లి ఏఈ బుజ్జి కన్నయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మండల రజిని, మేకల మల్లీ బాబు యాదవ్, ఇది గణేష్, మాజీ సర్పంచ్ రెడ్డియ్యా నాయక్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ వారి ఆధ్వర్యంలో మన వంటగది - మన బాధ్యత

మహిళలకు వంటల పోటీలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక సింహాద్రి నగర్ ఒకటి పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ భవనంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ద్వారా విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం

పాక నైపుణ్యాలను జరుపుకునేటప్పుడు ఎల్పిజి నిర్వహణ,వంటలో భద్రత గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పోటీలో ఉత్సాహభరితమైన పాల్గొనడం జరిగింది, 21 మంది పాల్గొనేవారు లిసురక్షితమైన ఎల్పిజి హ్యాండ్లింగ్ పద్ధతులకు కట్టుబడి తమ వంట ప్రతిభను ప్రదర్శించారు. చందన్ (%ణూ% ఖమ్మం), నగేష్ (భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్) , సాహిల్ ధోబ్లే అసిస్టెంట్ మేనేజర్ సేల్ (వరంగల్) సహా న్యాయమూర్తుల ప్యానెల్ ఎల్పిజి భద్రత, డిష్ నాణ్యత, ప్రదర్శన మరియు శుభత వంటి ప్రమాణాలపై పాల్గొనేవారిని అంచనా వేసింది
మొదటి పోరంకి క్రాంతి, రెండవ వ స్థానం కె ఉషా రాణి,మూడవ వ స్థానం కె జ్యోతి, ఈవెంట్ మధ్యాహ్నం 1:00 గంటలకు ముగిసింది, రోజువారీ వంటలో బాధ్యతాయుతమైన ఎల్పిజి వినియోగం యొక్క ప్రాముఖ్యత గురించి పాల్గొనేవారు మరియు ప్రేక్షకులపై శాశ్వత ప్రభావాన్ని చూపుతుంది. ఈవెంట్ను విజయవంతం చేసినందుకు మరియు భద్రత మరియు అవగాహనను ప్రోత్సహించే ప్రచారం యొక్క మిషన్కు సహకరించినందుకు నిర్వాహకులు, పాల్గొనేవారు, కార్యక్రమంల బాదావత్ బాలకృష్ణ గాజుల సందీప్ నగేష్ బోనకల్ రమేష్ ముదిగొండ జె ఎస్ ఆర్ కిషోర్ రామారావు శ్రీలక్ష్మి రామకృష్ణ గాయత్రి గ్యాస్, న్యాయమూర్తులు హాజరైన వారందరికి ధన్యవాదాలు తెలిపారు.

ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన లబ్దిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలి

జిల్లా కలెక్టర్ కు తాండ్ర వినోద్ రావు వినతి పత్రం అందజేత

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో ఖమ్మం జిల్లా నుండి ఎంపికై శిక్షణ తీసుకున్నటువంటి లబ్ధిదారులకు బ్యాంకర్లతో మాట్లాడి వెంటనే రుణాలు మంజూరు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ కు బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర

వినోద్ రావు, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేతివృత్తుల అభివృద్ధికి తోడ్పాటు ను అందించడానికి, పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి బాసటగా నిలిచి ఆర్థిక స్థితిని మెరుగు పరిచేందుకు ఈ పథకం తీసుకు వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకాన్ని అటకెకించారని, ఈ పథకంలో దరఖాస్తు చేసుకున్న కుల వృత్తులు వారికి శిక్షణ ఇచ్చి ఆర్థిక స్థితి మెరుగుపర్చడానికి నిధులు మంజూరు చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కొరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా తెచ్చిన ఈ పథకం అమలు అయితే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బీజేపీ వైపు చూస్తారనే భయంతోనే ఈ పథకాన్ని అటకెకించారనీ మాట్లాడారు. బ్యాంకర్ల తో మాట్లాడి వెంటనే రుణాలు మంజూరు అయ్యేలా చేయాలని కోరారు. ఇదివరకే కొంతమందికి శిక్షణ ఇప్పించారని, ఇంతవరకు రుణాలు మంజూరు కాలేదని వెంటనే శిక్షణ పూర్తయిన వారికి రుణాలు మంజూరు చేసి వారికి చేయూత అందించాలని కోరారు. లేని పక్షంలో పేద ప్రజల తరఫున పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్న రవి, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య, 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, దొంతు జ్వాలా గౌడ్, రుద్ర గాని మాధవ్, అపతి రామారావు, చల్లా నాగులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

సత్తుపల్లి అభివృద్ధికి 20 కోట్ల మంజూరు పై బిజెపి నాయకులు హర్షం.

సత్తుపల్లి డిసెంబర్2 ప్రజా జ్యోతి:
సత్తుపల్లి అభివృద్ధికి,భారీ నిధులు మంజూరు చేసిన కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డికి సోమవారం ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రం లో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధికి వేలకోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగిందన్నారు. బుగ్గపాడు

ఫుడ్,పార్క్ రైల్వే లైన్, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, మరుగుదొడ్లు, డబల్ బెడ్ రూమ్ లు, పల్లె ప్రకృతి వనాల కోసం, రైతు వేదికలు, వైకుంఠ దామాలు నిర్మాణానికి మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వేలకోట్ల రూపాయలను మంజూరు చేశారు. అంతేకాకుండా స్థానిక సత్తుపల్లి జాతీయ నాయకుల సుధాకర్ రెడ్డి అభ్యర్థి,కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి ప్రత్యేకమైన కృషితో సత్తుపల్లి నియోజక వర్గానికి నిధులు మంజూరు చేయించారు. నిధులు మంజూరు చేయడం పట్ల పొంగులేటి సుధాకర్ రెడ్డి,కిషన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు,సుదర్శన్ మిశ్రా, మండల,పట్టణ అధ్యక్షులు ఆచంటనాగ స్వామి,పాలకొల్లు శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్ కే రహీం తుల్లా,సుభాని, శ్రీనివాస్,మాదిరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటిని కలిసిన సాంబమూర్తి దంపతులు

ఇల్లందు/ డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి) :
ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు సోమవారం విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి - వెంకట లక్ష్మి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన ఏడాది పూర్తి అయినందున జరిగే కార్యక్రమాలలో ప్రజలందరు భాగస్వాములు కావాలని కోరినట్లు సాంబమూర్తి తెలిపారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

దమ్మపేట/డిసెంబర్ 2(ప్రజాజ్యోతి):
మండల పరిధిలోని జగ్గారం పంచాయితీ లో అనారోగ్యం తో మృతి చెందిన తాటి వెంకప్ప,కారం ఆదెమ్మ ల కుటుంబాలను

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి కుటుంబాలకు ప్రత్యేక సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మడకం రాజేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన జిఎంను కలిసిన నేతలు

ఇల్లందు/ డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి) :
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నూతన జిఎంగా పదవి బాధ్యతలు స్వీకరించిన వీసం కృష్ణయ్యను సోమవారం బిఆర్ఎస్,

టిబిజికెఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియా మనుగడ కోసం త్వరితగతిన జెకె5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ పనులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, టిబిజికెఎస్ సెంట్రల్ కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. రంగనాథ్, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు జాఫర్ హుస్సేన్, వార్డు కౌన్సిలర్ జెకె శ్రీనివాస్, నాయకులు సిలివేరు సత్యనారాయణ, జబ్బార్, అబ్దుల్ నభి, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

3, 24 డివిజన్లో టిడిపి సభ్యత్వ నమోదు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
సోమవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం నగరంలోని

23,24 డివిజన్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు ప్రారంభించి డివిజన్లోని తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేయించుకోవాలని ముఖ్యంగా కార్యకర్తలఅందరికీ తెలియజేస్తూ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గుత్తా సీతయ్య వడ్డె%శీ%.విజయ్ నా గండ్ల మురళి జొన్నలగడ్డ వెంకటరత్నం సాకాని నాగరాజు డి వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

మొదటిపేజీ తరువాయి..

మృతదేహాలపై తీవ్ర గాయాలు ఉన్నాయని న్యాయవాది కోర్టులో వాదించారు. కనీసం వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం చేశారన్నారు. ఎన్‌హెచ్‌ఆర్సీ నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించారని హైకోర్టుకు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదిస్తూ, పోలీసులు భద్రత దృష్ట్యా మృతదేహాలను ఆసుపత్రికి తరలించామని కోర్టుకు తెలిపారు. కేఎంసీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలోనే పోస్టుమార్టం నిర్వహించారని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియను మొత్తం వీడియో తీశారని పేర్కొన్నారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని పోలీసులకు ఆదేశాలిచ్చింది. అలాగే మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని తెలిపింది. ఈ విషయంపై తదుపరి విచారణను రేపటికి(03-12-2024)కి హైకోర్టు వాయిదా వేసింది. మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై డీజీపీ జితేందర్ రెడ్డి స్పందించారు. మావోయిస్టులపై విషపదార్థాలు ప్రయోగించారనేది దుష్ప్రచారమని అన్నారు.
మావోయిస్టులు స్పృహ కోల్పోయాక కాల్పులు జరిపామనడం అవాస్తమని తెలిపారు.
వారు అత్యాధునిక ఆయుధాలతో పోలీసులపై కాల్పులు జరిపారని వివరించారు. పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో, పోలీసులు ఎదురు తిరిగి కాల్పులు జరపడంతో ఏడుగురు మావోయిస్టులు మరణించారని వెల్లడించారు. హైకోర్టు, ఎన్‌హెచ్‌ఆర్సీ సూచనల మేరకు శవపరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఎన్‌కౌంటర్ కేసు దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీని నియమించినట్లు డీజీపీ జితేందర్ ప్లెస్ నోట్‌లో వివరాలు వెల్లడించారు. కాగా ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ బూటకు ఎన్‌కౌంటర్‌పై తెలంగాణ హైకోర్టులో పౌరహక్కుల సంఘం లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేసింది.
మావోయిస్టుల భోజనంలో విషప్రయోగం జరిగిందని పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై న్యాయస్థానం మధ్యాహ్నం విచారణను చేపట్టింది. మృతదేహాలను వైద్య నిపుణుల సమక్షంలో పోస్టుమార్టం జరపాలని పిటిషన్‌లో పౌరహక్కుల సంఘం పేర్కొంది. పోస్టుమార్టాన్ని వీడియో ద్వారా రికార్డు చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు కుర్సం మంగు, అలియాస్ భద్రుపై రూ.20 లక్షల రివార్డు ఉన్నట్లు జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు. పూలకొమ్మ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న గ్రౌండ్స్ బలగాలపై మావోయిస్టులు దాడి చేయడంతో ఆత్మ రక్షణ నిమిత్తం కాల్పులు జరిపామని తెలిపారు. మావోయిస్టుల మృతదేహాల తరలింపులో హైడ్రామా చోటుచేసుకుంది. తెల్లవారుజామున ఎన్‌కౌంటర్ జరిగినా, రాత్రి ఏడు గంటల వరకూ మృతదేహాల తరలింపు జరగలేదు. తొలుత ములుగు ఏరియా ఆసుపత్రికి మృతదేహాలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఫ్రీజర్లను సైతం సిద్ధం చేశారు. ఆఖరి నిమిషంలో రాత్రి పదకొండున్నర గంటల ప్రాంతంలో ఏటూరునాగారం సామాజిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇవాళ ఫోరెన్సిక్ వైద్యులు శవ పరీక్షలు నిర్వహించిన అనంతరం, మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు.వారం రోజుల పాటు పీపుల్స్ గెరిల్లా ఆర్మీ వారోత్సవాలు జరుగుతాయని మావోయిస్టులు ముందే ప్రకటించగా, దానికి ఒకరోజు ముందే ఈ ఘటన జరగడంతో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ములుగు ఎన్‌కౌంటర్ ఘటనపై తెలంగాణ పౌరహక్కుల సంఘం నేతలు పలు సందేహాలు వెలిబుచ్చుతున్నారు. పోలీసులెవ్వరికీ గాయాలు కాలేదని, అసలు ఎన్‌కౌంటర్ జరిగినట్లు లేదని, అన్నంలో విషం పెట్టి, స్పృహ కోల్పోయిన తర్వాత చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారని సంఘం నేతలు ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో వైద్య పరీక్షలు జరగాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, కిట్ బ్యాగులు, మావోయిస్టు విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

ఫెయింజల్ తుఫాన్ అలజడి..

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించింది.. ఉత్తర అంతర్గత తమిళనాడు మీదుగా బాగా గుర్తించబడిన అల్పపీడన ప్రాంతం (తుఫాను"ఫెయింజల్") అదే ప్రాంతంలో కొనసాగుతొంది. డిసెంబర్ 3, 2024 నాటికి అవశేష అల్పపీడన ప్రాంతం, ఉత్తర కేరళ కర్ణాటక తీరానికి ఆగ్నేయ, ఆనుకుని ఉన్న తూర్పు-మధ్య అరేబియా సముద్రం మీదుగా కొనసాగే అవకాశము ఉన్నది. దీని ప్రభావంతంతో మోస్తరు నుంచి భారీ వర్షాలు

కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది.. అంతేకాకుండా.. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల (డిసెంబర్ 4 2024 వరకు) వరకు వాతావరణ సూచనలు కూడా చేసింది.. యానాంలో సోమవారం తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఊరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. మంగళవారం బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, విశాఖపట్నం, ఏలూరు, బాపట్ల, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అనకాపల్లి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

ఉపముఖ్యమంత్రి పదవి రేసులో లేను

షిండే తనయుడు శ్రీకాంత్ షిండే కీలక వ్యాఖ్యలు

ముంబై, నవంబర్ 2(ప్రజాజ్యోతి): మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి పదవిపై, కేంద్రమంత్రి పదవిపై ఆపద్ధర్మ సీఎం ఏక్‌నాథ్ షిండే తనయుడు శ్రీకాంత్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తగా ఏర్పడనున్న మహారాష్ట్ర ప్రభుత్వంలో తాను ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయని, కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. మహాయితి ప్రభుత్వం కొలువుదీరడానికి ముందు రకరకాల ప్రచారం జరుగుతోందని, కానీ ఆ కథనాలు నిరాధారమైనవన్నారు. తన తండ్రి ఏక్‌నాథ్ షిండే అనారోగ్యం కారణంగా విశ్రాంతి తీసుకుంటున్నట్లు చెప్పారు. గత లోక్ సభ ఎన్నికల తర్వాత తనకు కేంద్రమంత్రిగా అవకాశం వచ్చిందని, కానీ పార్టీ కోసం పని చేయాలనే ఉద్దేశంతో తాను ఆ పదవిని నిరాకరించానని అన్నారు. పదవి కావాలనే కోరిక తనకు లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఎలాంటి మంత్రి పదవి రేసులో తాను లేనని స్పష్టం చేశారు. తమ పార్టీ కోసం, అలాగే తన నియోజకవర్గం కోసం పని చేస్తానన్నారు. కొత్త ప్రభుత్వంలో తాను పదవిని చేపడతాననే ప్రచారం ఇప్పటికైనా ఆగిపోతుందని భావిస్తున్నానన్నారు.

మఖ్తల్ లో వైభవంగా ముక్కంటికి 33333 కార్తీక దీపార్చన

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతోన అలవర్చుకోవాలి:ఆచార్య గౌరయ్య స్వామి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 02 (ప్రజా జ్యోతి):

మనిషి జీవితంలో చీకటిని పారదోలి వెలుగులు నింపేది జ్యోతి (దీపం)అని ప్రతి ఒక్కరిలో జ్ఞాన జ్యోతిని వెలిగిద్దామని ప్రముఖ ప్రవచనకర్త శ్రీశ్రీశ్రీ మాణికేశ్వరి మాత శిష్యులు ఆచార్య గౌరయ్య స్వామి అన్నారు. జ్యోతి అంటే ఎవరో కాదని అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ పెద్దమ్మ దుర్గమ్మనే జ్యోతి స్వరూపిణి అని అన్నారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలసిన శ్రీ ఉమామహేశ్వరాలయంలో కార్తీక అమావాస్య సందర్భంగా ముక్కంటికి 33333 కార్తీక దీపార్చనలొ భాగంగా వైభవంగా కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరు కాగా వక్తలుగా ఆచార్య గౌరయ్య స్వామి, పశ్చిమాద్రి విరక్త మఠం నేరడగం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పంచమ సిద్ధలింగ మహాస్వామి హాజరయ్యారు. ఈసందర్భంగా శ్రీ ఉమామహేశ్వరాలయం లొ స్వామి వారి ముందు కార్తీక దీపోత్సవాన్ని వెలిగించి దీపోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషిలోని అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసరింపజేసేది పరమ జ్యోతి అని అన్నారు. కార్తీక మాసం పరమ శివుడికి ఎంతో ప్రీతికరమైనదని అన్నారు. ఎంతో పరమ పవిత్రమైన మాసం అని అన్నారు. ఈ మాసంలో ఎక్కడైతే దీపోత్సవం నిర్వహిస్తారో ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందన్నారు. కార్తీక మాసంలో పరమేశ్వరుని సన్నిధిలో ఓక దీపం వెలగించడం వల్ల కోటి పూజల పుణ్యఫలం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. మక్తల్ పట్టణంలో అతి పురాతనమైన శ్రీ ఈశ్వరాలయం పునర్నిర్మాణం అనంతరం శ్రీ ఉమా మహేశ్వరాలయం గా నామకరణం చేసింది ప్రతి ఏటా కార్తీక అమావాస్య రోజున ముక్కంటికి 33333 దీపార్చన పేరుతో కార్తీక దీపోత్సవం జరుపుకోవడం ఎంతో శుభకరమని అన్నారు.కార్తీక మాసం పూజాఫలం అమోఘమైనది అని ప్రతి ఒక్కరూ శివాలయంలో దీపాలను వెలిగించడం వల్ల తమలోని అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించడం తో పాటు జీవితంలో పరమశివుడు వెలుగులు నింపుతారని అన్నారు. జగన్మాత స్వరూపం జ్యోతి అంటూ మహిళలు ప్రతి నిత్యం చేయాల్సిన పనులను సూచించారు. ఇంటికి ఇల్లాలే మణిదీపమని ఆ ఇల్లాలు ఆ ఐదు పనులు చేస్తే ఇక ఆ కుటుంభం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ధర్మ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకు ప్రతి ఇంట్లో ఒక ఛత్రపతి శివాజీ ఉండాలని అన్నారు .ఛత్రపతి శివాజీ కి అంతటి ధైర్య సాహసాలు నూరిపోసిన తల్లి జిజియాబాయి అని గుర్తు చేస్తూ ప్రతి తల్లి తమ పిల్లలను శివాజీల పెంచాలని ఆచార్య గౌరయ్య స్వామి సూచించారు. పరమ శివుడి నామస్మరణ ప్రతి ఒక్కరూ ప్రతి ఇంట జరగాలని ఆయన సూచించారు.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ధర్మ మార్గం ద్వారా మనిషి జీవితానికి సార్థకత లభిస్తుంది అన్నారు . ప్రతి మనిషి భగవన్నామస్మరణ అనునిత్యం చేయాలని భక్తి మార్గం ధర్మ మార్గంలో పయనించాలని అన్నారు.నిత్యం ఆలయాలను సందర్శించడం ద్వారా భగవంతుని కృపకటాక్షం పొందాలన్నారు. ఇలాంటి కార్యక్రమాల సందర్భంగా ధార్మిక ప్రవచనాలు వినడం వల్ల ఎన్నో విషయాలు తెలుస్తాయని అన్నారు. తరచుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.అనంతరం భక్తులు ఆలయ ప్రాంగణంలో కార్తీకదీపాలను వెలిగించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిద్ధ రామయ్య స్వామి,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అఖిల రాజశేఖర్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు కొత్త సూర్యనారాయణ గుప్తా,కొండయ్య, రాజుల ఆశిరెడ్డి, బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ జి.లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపి చంద్రకాంత్ గౌడ్ ,నాయకులు కోళ్ళ వెంకటేష్, వల్లంపల్లి లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు శుభోదయ రాములు, చిన్న కకష్ణయ్య ,బి.ఆంజనేయులు సూర్య,సి వి. ఆంజనేయులు ,బి శ్రీనివాసులు, పోలేపల్లి అనంతకుమార్,మేదరి శ్రీనివాసులు, నర్సింహారెడ్డి, జానమోళ్ళ పాపి రెడ్డి, సివి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నెత్తురోడిన రహదారి

మొదటిపేజీ తరువాయి..

పొందుతున్న మృతి చెందారు. క్షతగాత్రులు ఆలూరు గ్రామానికి చెందిన

శ్యామల (బాలమణి)భర్త నరసింహారెడ్డి వయసు(40), లారీ డ్రైవర్ ఎండి అమీర్ తండ్రి జానీమియా వయసు (27) ఆంధ్రప్రదేశ్ కు చెందిన వాచ్మెన్ చల్ల మొగులయ్య తండ్రి చెన్నయ్య వయసు (60) హైదరాబాదులో ఉస్మాని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విషయం తెలిసి చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య, సబితా ఇంద్రారెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్ బీం భరత్. కార్తీక్ రెడ్డి ఆసుపత్రిని మృతదేహాలను సందర్శించారు.

వాహనాల దారి మళ్లించిన పోలీసులు

ప్రమాద విషయం తెలిసి ఘటన స్థలానికి చుట్టుపక్కల గ్రామస్తులు వందలాదిగా చేరుకున్నారు. దీంతో హైవేపై ట్రాఫిక్ స్తంభించి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు 5 స్టేషన్ల పోలీసులు రంగంలోనికి దిగారు.చేవెళ్ల ఏసీబీ పరిధితో పాటు చేవెళ్ల మొయినాబాద్ షాబాద్ శంకర్పల్లి మోకిలా, చంగముల్ పోలీస్ స్టేషన్ తదితర పోలీస్ స్టేషన్లకు సంబంధించి పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. హైదరాబాద్ చేవెళ్ల వెళ్లే వాహనాలను పోలీసులు దారి మలించ్చారు. చిట్టెంపల్లి అంతారం మీదుగా హైదరాబాద్ వెళ్లే వాహనాల రాకపోకలను కొనసాగించారు. వికారాబాద్ నుంచి వచ్చే వాహనాలను సిద్దలూరు మీదుగా హైదరాబాద్ దారి మళ్లించారు. హైదరాబాద్ నుంచి శివహానాలను ముడిమ్యాల చేవెళ్ల నుంచి డైవర్షన్ చేశారు. ఆలూర్ వద్ద జరిగిన ప్రమాదం వల్ల భారీవానాలను ఇతర వాహనాలను పూర్తిస్థాయిలో ట్రాఫిక్ సివిల్ పోలీసులు దారి మళ్ళించారు.

ఘటన స్థలానికి చేవెళ్ళ ఆర్డిఓ డిసిపి, ఎసిపి ప్రమాద విషయం తెలిసి సంఘటన స్థలాన్ని హుటాహుటిన చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, రాజేందర్ నగర్ డిసిపి శ్రీనివాస్, చేవెళ్ల ఏసిపి కిషన్, సీఐ భూపాల్ శ్రీధర్, మరో పదిమంది ఎస్సైలు భారీ బందోబస్తు నిర్వహించారు. అనంతరం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించి ఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

ఆసుపత్రి ఆవరణలో మిన్నంటిన రోదనలు

ఆసుపత్రి ఆవరణలో మృత్తుల కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. బ్రతుకుదామని కుటుంబం కోసం బతుకు పోరాటం సాగిస్తుంటే కానరాని

లోకాలకు వెళ్లిరా...నాయనా... అంటూ చేసిన అర్థనాదాలు అందరిని కలిసివేసింది. సచ్చినోళ్లను సూచిపోతుంద్రే తప్ప మీరు చేస్తుంది ఏంటని రోధిస్తూనే వచ్చి వెళ్లిన నాయకులను భాధితుల బంధువులు కుటుంబం సభ్యులు ప్రశ్నించారు.

ఇండియా కూటమి ఎంపీల కీలక సమావేశం

మొదటిపేజీ తరువాయి..

పార్లమెంట్ సమావేశాలు వాయిదా పడిన అనంతరం.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఛాంబర్‌లో ఎంపీలంతా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఉభయసభల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఎదుర్కొనే వ్యూహంపై తీవ్రంగా చర్చలు జరిపినట్లు తెలిసింది. అయితే, ఈ కీ మీటింగ్‌కు తృణమూల్ హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ధరల పెరుగుదల, నిరుద్యోగం, నిధుల కొరత, మణిపూర్ అంశం సహా ఆరు కీలక అంశాలను మాత్రమే పార్లమెంట్‌లో లేవనెత్తాలనుకుంటున్నట్లు ఆ పార్టీ (తృణమూల్) వర్గాలు తెలిపాయి. కానీ కాంగ్రెస్ మాత్రం అదానీ వ్యవహారంపై మాత్రమే ఒత్తిడి చేయాలనుకుంటోందని.. దీంతో నేడు ఇండియా కూటమి ఫ్లోర్ లీడర్ల సమావేశానికి హాజరుకావడం లేదని ఆ పార్టీ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. తమ ప్రధాన అంశాలు ఎజెండాలో లేనప్పుడు సమావేశానికి హాజరు కాబోమని తృణమూల్ నేతలు స్పష్టంగా తెలి పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి.

మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకుల నియామకం

మొదటిపేజీ తరువాయి..

హైకమాండ్ దృష్టి సారించడంతో... మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వచ్చిన తొమ్మిది రోజుల తర్వాత ప్రభుత్వ ఏర్పాటు ఓ కొలిక్కి రానుంది. ఈ క్రమంలో బీజేపీ అధిష్టానం ఇద్దరు పరిశీలకులను నియమించింది. మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకులుగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీలను ప్రకటించారు. వీరిద్దరూ ముంబయి వెళ్లి మహారాష్ట్ర నూతన ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షించనున్నారు. మహా సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ దాదాపుగా ఖరారైనట్లే. నూతన సీఎం బీజేపీ నుంచే వస్తారని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్ ఇప్పటికే తమ వైఖరి వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఫడ్నవీస్ పేరును ప్రకటించడం లాంఛనమే. గురువారం నాడు ప్రమాణస్వీకారోత్సం ఉంటుందని సమాచారం. ముంబయిలోని ఆజాద్ మైదాన్ లో ఆ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ భవాంకులే, బీజేపీ ఎమ్మెల్సీ ప్రవీణ్ దరేకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లను నేడు పరిశీలించారు.

'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

సుమారు 205 బిలియన్ల డాలర్లు. 'ఇది కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రూపకల్పన విషయంలో రెడ్ టేప్ బ్యూరోక్రసీని తగ్గించడానికి వీలు కల్పించింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 44 ప్రగతి సమావేశాలు నిర్వహించి మొత్తం రూ.18.12 లక్షల కోట్లతో 355 ప్రాజెక్టులపై సమీక్షించారు 'అని డిసెంబర్ 2 న విడుదల చేసిన అధ్యయనంలో వెల్లడించాయి. కాగా తాజా సమావేశంలో రోడ్డు కనెక్టివిటీకి సంబంధించి రెండు, రెండు రైలు, బొగ్గు, విద్యుత్, జలవనరుల రంగాల్లో ఒక్కో ప్రాజెక్టుతో సహా ఏడు ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ ప్రాజెక్టుల వ్యయం మొత్తం రూ.76,500 కోట్లకు పైగానే. ఈ ప్రాజెక్టులు 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించినవి. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జార ండ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, ఒడిశా, గోవా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీలో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. 340 ప్రాజెక్టులలో చాలా వరకు మూడు నుండి 20 సంవత్సరాల వరకు గడువు ముగిసినట్లు కేస్ స్టడీ పేర్కొంది. ప్రగతి ప్లాట్ ఫామ్ లో ప్రాజెక్ట్ పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ఉంది. ఇది దశాబ్దాల నుండి నెలల వరకు ఆలస్యాన్ని తగ్గించడంలో సహాయపడింది. 2015లో ప్రారంభించబడిన ప్రగతి ప్లాట్‌ఫారమ్ ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తుంది, అలాగే ముఖ్యమైన కేంద్ర కార్యక్రమాలను అలాగే రాష్ట్రాలు ఫ్లాగ్ చేసిన ప్రాజెక్టులను పర్యవేక్షిస్తుంది. వాటిని సమీక్షిస్తుంది. అలాగే కేస్ స్టడీ కొన్ని ప్రాజెక్ట్‌లను హైలైట్ చేస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లోని చీనాబ్ వంతెన, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు వంతెన, అస్సాంలోని బ్రహ్మపుత్రపై బోగీబీల్ వంతెన, 2018లో పూర్తయింది. జల్ జీవన్ మిషన్,

భారతదేశంలోని ప్రతి గ్రామీణ గృహానికి ఇండోర్ ట్యాప్ వాటర్ కనెక్షన్‌లను అందించే కార్యక్రమం. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర స్థాయి అమలు చేసే ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయాన్ని సులభతరం చేయడం ద్వారా ప్రగతి సమీక్షలు ఈ చొరవపై పురోగతిని వేగవంతం చేయడంలో సహాయపడ్డాయి. "ఉదాహరణకు 2021లో జరిగిన ఒక సమీక్ష, ఆరు నెలల వ్యవధిలో నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో కొత్త కుళాయి కనెక్షన్‌ల రేటులో 20 శాతం పెరుగుదలకు దారితీసింది' అని అధ్యయనం తెలిపింది. '2019లో, మొత్తం భారతీయ కుటుంబాలలో కేవలం 17 శాతం మాత్రమే నీటి సరఫరాను కలిగి ఉన్నాయిబీ నవంబర్ 2024 నాటికి, 79 శాతం మంది ఉన్నారు' అని ఈ అధ్యయనాల్లో తేలింది.

రాజ్యాంగంపై చర్చకు పార్లమెంట్ రెడీ

మొదటిపేజీ తరువాయి..

చర్చించేందుకు తేదీలు ఖరారు చేసినట్లు పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. మంగళవారం నుంచి ఉభయసభలు సజావుగా సాగేలా విపక్షాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.పార్లమెంట్‌లో అదానీ వ్యవహారం, మణిపుర్ పరిస్థితి, సంభాల్ ఘటన వంటి అంశాలపై చర్చ జరపాలని విపక్షాల డిమాండ్ చేశాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో విపక్షాలు లేవనెత్తిన పలు అంశాలను చర్చించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం వల్ల కేంద్రం, విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు తెరపడింది. ముఖ్యంగా లోక్‌సభలో సంభాల్ అంశం, బంగ్లాదేశ్ పరిస్థితులపై చర్చించేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. . ఈ సమావేశంపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. పార్లమెంటు ప్రతిష్టంభనపై కేంద్రం, విపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయని... రేపటి నుంచి ఉభయ సభలు సజావుగా నడుస్తాయని ఆశిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా... పార్లమెంటు ఉభయ సభల్లో రాజ్యాంగంపై చర్చ జరగనుందని వెల్లడించారు. లోక్ సభలో డిసెంబరు 13, 14 తేదీల్లో... రాజ్యసభలో డిసెంబరు 16, 17 తేదీల్లో భారత రాజ్యాంగంపై చర్చ చేపడుతున్నట్టు కిరణ్ రిజిజు వివరించారు. రాజ్యాంగంపై మొదట లోక్ సభలో చర్చించాలన్న నిర్ణయానికి అందరూ ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. ఏదైనా అంశాన్ని లేవనెత్తాలనుకుంటే నోటీసు ఇవ్వడం ద్వారా మాట్లాడొచ్చని, అంతే తప్ప సభలో గందరగోళం సృష్టించే ప్రయత్నం మంచిది కాదని స్పీకర్ చెప్పారని వెల్లడించారు. స్పీకర్ ప్రతిపాదనకు అందరూ సమ్మతించారని తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967